


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




గుంటూరు

fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-1-2025 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 356 పేజీలు: 12 వెల: 6.50

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు ! ఎన్టీఆర్ అభిమతం

దూరదృష్టి... సంపద సృష్టి ... ! చంద్రబాబు లక్ష్యం

ప్రజా సమస్యల పరిష్కారం... 2024 స్వర్ణాంధ్ర లక్ష్యం ! లోకేష్ సంకల్పం







తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతికాలంలోనే అశేష జనవాహిని మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి దేశంలోనే చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ ఆదర్శలను కొనసాగిస్తూ... ఒక విజనరీ ముఖ్యమంత్రిగా ... రాష్ట్రానికి సంపద సృష్టి, సమాజాభివృద్ధి కోసం పాటు పడుతున్న నిత్య కృషివలుడు చంద్రబాబు నాయుడు అడుగులో అడుగు వేస్తూ... ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్నాడు నారా లోకేష్



తాత... తండ్రి ఆశయాలను, ఆలోచనలను సమర్ధవంతంగా ముందుకు తీసుకువెళ్ళేందుకు కృషిచేస్తున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి ప్రశంసనీయం. గత ప్రభుత్వం చంద్రబాబును వేధించి కారాగారానికి పంపిన సమయంలో, ఆయన తనయుడిగా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కార్యకర్తలకు మనోధైర్యం కల్పిస్తూ... మరోపక్క కుటుంబసభ్యులకు తానున్నాను అంటూ భరోసా ఇస్తూ... జాతీయస్థాయి నేతలను ఏకంచేసి... న్యాయ పోరాటంతో తండ్రిని చెర నుంచి విడిపించిన ధీరోదాత్తుడు లోకేష్... ఇదే సమయంలో జనసేన, బిజెపి, టిడిపిని ఒకే వేదిక మీదికి తీసుకువచ్చి కూటమిగా ఏర్పడడానికి లోకేష్ చూపిన చొరవ ప్రశంసనీయం.





ప్రతిపక్షంలో ఉన్న పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేశారు. ఈ యాత్రలో ఆయన ప్రజాసమస్యలను, ప్రజల కష్టాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. లోకేష్ రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి వెళ్ళిన అక్కడ ప్రజల నుంచి అర్జీలను తీసుకుని వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు చంద్రబాబునాయుడు విస్తృతంగా ప్రయత్నిస్తున్న సమయంలో... దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో చంద్రబాబునాయుడుతో సమానంగా దిగ్గజ కంపెనీల యాజమాన్యాలతో లోకేష్ స్వయంగా మాట్లాడి ఆయా కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సముఖత చూపే విధంగా చర్చలు జరపటం లోకేష్ వయసుకు మించిన విజయమే అవుతుంది. దావోస్‌లో కీలక సమావేశానికి హాజరు అయ్యేందుకు వెళ్ళే నేపథ్యంలో ట్రాఫికర్ జామ్ అయితే ఎముకలు కొరికే చలిని సైతం లెక్కపెట్టకుండా, కాలినడకన వెళ్ళి నిర్ణీత సమయంలోనే సమావేశంలో పాల్గొన్నారు లోకేష్. దీన్ని బట్టి సమయపాలన, రాష్ట్రానికి పెట్టుబడితో తీసుకు రావాలన్న నిబద్ధత లోకేష్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. అంతేకాకుండా ప్రపంచంలోనే పదుల సంఖ్యలోని దిగ్గజ కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సముఖత వ్యక్తం చేసే విధంగా యువనాయకుడు లోకేష్ చేసిన ప్రయత్నాలు ఫలప్రదం అవుతున్నాయి. దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వస్తున్న





నారా లోకేష్‌కు
రాష్ట్ర ప్రజల తరపున అభినందనలు...
జన్మదిన శుభాకాంక్షలు.





అట్లూరి నారాయణరావు
కన్వీనర్, ఎన్‌టిఆర్ లిటరేచర్ కమిటీ
గౌ॥ అధ్యక్షులు, ఎ.పి.సాధు పరిషత్



గురువారం దావోస్‌లో స్విస్ పారిశ్రామికవేత్త శాండ్రీహెమెన్‌తో సీఎం చంద్రబాబు భేటీ దృశ్యం

# ప్రపంచ వేదికపై 'ఎపి బ్రాండ్'

>> తీసుకొచ్చేందుకు ఆయా సంస్థలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి.వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో ముందుగా జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృదుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యూటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మృదుల్ కుమార్‌కు చెప్పారు.

**స్విట్జర్లాండ్ కంపెనీల సిఇఒ లతో భేటీ**

సిగ్నమెన్, ఒర్లికాన్, ఆంగ్స్ట్ ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు, ఇన్నోవేషన్ హబ్‌లు ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటు, శిక్షణ కార్యక్రమాలకు 'స్విస్‌మెన్ కంపెనీ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. స్విస్ టెక్స్‌టైల్స్.. ఏపీ టెక్స్‌టైల్ రంగంలో కాంట్రాక్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కోసం స్విస్ టెక్స్‌టైల్స్ ఆహ్వానం పలికారు.

**ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి చూపిన మార్స్క్**

ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మార్స్క్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపింది. మార్స్క్ కంపెనీ సిఇఒ విన్సెంట్ క్లర్క్‌తో చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. వెయ్యి కిలోమీటర్ల పైనే తీరప్రాంతం కలిగి వుండటం, విస్తారంగా పోర్టులు ఉండటం... ఆంధ్రప్రదేశ్ బలమని, మానవ వనరులకు లోటు లేదని.విన్సెంట్ క్లర్క్‌కు తెలిపారు. సిస్కోడేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌తో పేరున్న మల్టీనేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో ఛైర్మన్, సీఈవో చక్ రాబిన్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. విశాఖ లేదా తిరుపతిలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి) ఏర్పాటుతో పాటు, నెట్‌వర్క్ భాగాల తయారీకి ఆహ్వానించారు.

**ఎల్జీ కెమ్:** దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ అయిన ఎల్జీ కెమ్ లిమిటెడ్ సిఇఒ షిన్ హక్ చియోల్‌తో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి ఎల్జీ కెమ్ అనుబంధ సంస్థ ఎనర్జీని రాష్ట్రంలో నెలకొల్పాలని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్, దక్షిణ కొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సీఈవోను అంబాసిడర్‌గా ఉండాలని ఆహ్వానించారు.

**కార్ల్స్‌బెర్గ్ గ్రూప్:** శీతల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సిఇఒ జాకబ్ ఆరుప్ అండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని ఆహ్వానించారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీ సిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించవచ్చని చెప్పారు.

**ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు:** అనకాపల్లిలో రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్రాజెక్టుపై ఆర్సెలార్ మిట్టల్/నిప్పన్ స్టీల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ ఎన్. మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వెల్స్‌పన్ వెల్స్‌పన్ ఛైర్మన్ బీకే గోయింకాతో పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న పెట్రోనాస్ కాకినాడ ప్లాంట్‌లో రూ. 13,000 కోట్ల నుంచి రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ భాగస్వామి కావాలని మహమ్మద్ తౌఫిక్‌ను కోరారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్‌గా ఉన్న పెప్సికో ఇంటర్నేషనల్ బెవరేజెస్ సిఇఒ యూజీన్ విల్లెంసెన్, పెప్సికో ఫౌండేషన్ ఛైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాటిలింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సికో బెవరేజెస్... విశాఖపట్నంలో గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సికో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయం ప్రతినిధి హమద్ అల్ మహ్మూద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించారు.

**హిందుస్థాన్ యూనిలీవర్ :** ఫుడ్, హోమ్‌కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఏపీలో రూ.330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌కు బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా వుంటుందని సీఎం అన్నారు.

**సెస్టల్ :.** వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెస్టల్) హెడ్ రాబర్టో బోకాతో సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెస్టల్ సహకారం అందించాలనికోరారు.

**సంస్కరణలు, స్థిరమైన వృద్ధి, సాంకేతికత మన బలం :.**

బ్లూమ్‌బెర్గ్ అంచనాల ప్రకారం 2028 నాటికి పెరుగుతున్న వృద్ధితో భారత్ అగ్రగామి దేశంగా ఎదుగుతుందని, ఆ తీరుగు ఉండదని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు, స్థిరమైన వృద్ధి రేట్లు, అధునాతన సాంకేతిక వినియోగంలో భారత్ ఇప్పుడు ఉన్నత స్థానంలో ఉందన్నారు. ఆరోగ్యం, సామాజిక సంక్షేమం, ఇతర కీలకమైన రంగాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. భారతదేశం గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీకి కేంద్రంగా ఆవిర్భవిస్తుందని చెప్పారు. పలు గ్లోబల్ టెక్ కంపెనీల సీఈఓలు భారతీయ మూలాలకి చెందినవారని, ఆవిష్కరణలనాయకత్వంలో తమ ప్రతిభను భారతీయులు చూపిస్తారని... అందుకే ప్రపంచ దేశాలన్నీ భారతీయుల్ని ఆమోదిస్తున్నాయని చెప్పారు.

**2047 నాటికి అగ్రదేశంగా భారత్ :.**

భారతదేశ వృద్ధిలో ఈ కీలక సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు ప్రపంచ పెట్టుబడిదారులకు దావోస్ వేదికగా పిలుపునిచ్చారు. భారతదేశ భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తం చేసిన చంద్రబాబు.. భారత్ నేడు ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, బలమైన నాయకత్వం, టీమ్‌వర్క్‌తో... 2047 నాటికి ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**1997 నుంచి నేటికి పోటీ పెరిగింది**

తాను 1997 నుంచి దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులకు హాజరవుతున్నానని సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు అప్పటికన్నా ఇప్పుడు పోటీ పెరిగిందని, అలాగే ఈసారి అపూర్వ ఆహ్వానం లభించిందని చెప్పారు. మహారాష్ట్ర, తెలంగాణ వంటి రాష్ట్రాలతో పోటీపడి ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకువెళ్తున్నామని... అందుకుతగ్గట్టుగా స్పష్టమైన విజన్‌తో కష్టపడుతున్నామని తెలిపారు. వచ్చేవన్నీ గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రోజులని.. అందుకే వాటికి అధికప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. పర్యావరణ సుస్థిరత కోసం 165 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మీడియా మీట్‌లో చంద్రబాబుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్.. టెక్నాలజీ మ్యాన్‌గా కొనియాడారు. పెట్టుబడులను ఆకర్షించడంలోనూ, సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ఒక విజన్‌గా అభివర్ణించారు.

**పర్యటన నాలుగవ రోజు..తిరుగు ప్రయాణం వేళ భేటీలు**

దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చే ముందురోజు వరకు ముఖ్యమంత్రి వివిధ సంస్థల అధిపతులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై రాష్ట్రాభివృద్ధి కోసం వారితో చర్చలు జరుపుతూనే ఉన్నారు. ప్రఖ్యాత స్విస్ వ్యవస్థాపకుడు, పర్యావరణవేత్త, ది హోప్సిన్స్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ బెర్ట్రాండ్ పికార్డ్‌తో భేటీ అయ్యారు. అలాగే యూఎన్‌డీపీ అధినేత అచిమ్ స్టైనర్, సీఎన్ఎన్ జెకె ఆండర్సన్‌తోనూ చర్చించారు.అనంతరం సిఎం బృందం దావోస్ నుంచి జ్యూరిచ్‌కు రోడ్డు మార్గంలో చేరుకున్నారు. అక్కడి నుంచి ఈ రోజు అర్ధరాత్రి తరువాత సిఎం ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రి లోకేష్ మరో రోజు అదనంగా దావోస్‌లో ఉండనున్నారు. ఈ రోజు మరికొంత మంది పారిశ్రామిక వేత్తలతో భేటీ అనంతరం లోకేష్ తిరుగుప్రయాణం కానున్నారు. నాలుగవసారి సిఎం అయిన తరువాత చేపట్టిన తొలి విదేశీ పర్యటన సంతృప్తినిచ్చిందని.రానున్న రోజుల్లో ఈ చర్చలు మంచి ఫలితాలను ఇస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు



డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన సింగపూర్ కాన్సల్ జనరల్ ఎడ్గార్ పాంగ్

# డిప్యూటీ సిఎం పవన్‌తో సింగపూర్ కాన్సల్ జనరల్ భేటీ

**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్ కాన్సుల్ జనరల్‌తో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ గురువారం భేటీ అయ్యారు. సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్, కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్ మంగళగిరి క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, ప్రజల సహకార, సంయుక్త అభివద్ధి, అవకాశాలను అన్వేషించే మార్గాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగాభివృద్ధి,నూతన సాంకేతిక విధానాలు, గ్రామీణాభివృద్ధి చర్యలు ఇతర అంశాలపై పవన్ కల్యాణ్ సింగపూర్ కాన్సుల్ జనరల్‌తో ప్రస్తావించారు.శరవేగంగా రాష్ట్టాబివృద్ధి తీసుకుంటున్న చర్యలు.రాజధాని నగర నిర్మాణంతో సహా పలు అంశాలు ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయంటున్నారు. రాష్టాభివృద్ధి సహకరించాలన్నారు. పెట్టుబడులకు ముందుకు వచ్చేవారి మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు.ఈ భేటీ అనంతరం.. సింగపూర్ దౌత్య కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. తమకు ఘనమైన ఆతిథ్యం ఇచ్చినందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కతజ్ఞతలు తెలుపుకుంటున్నామని పేర్కొంది. సింగపూర్ ఆంధ్రప్రదేశ్ మధ్య సుదీర్ఘ మైత్రి ఉందని పేర్కొంది. ఎపి, సింగపూర్ సంబంధాల బలోపేతం దిశగా ఈ భేటీ జరగడం అభినందనీయమని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ తెలిపారు.

# ప్రతి పంచాయతీకి కార్యదర్శి

>> యతీ నిధుల వ్యయంలో దుబారానూ నిరోధించేలా ప్రత్యేక మార్గదర్శకాలూ జారీ కానున్నాయి. వివిధ పద్దుల కింద పంచాయతీలకు వచ్చే ఆదాయంలో 1/3 వంతు మాత్రమే సిబ్బంది జీతాలు, ఇతర నిర్వహణకు ఖర్చుచేయాలి. మిగతా నిధులను ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు, అభివృద్ధి పనులకు వెచ్చించాలి. గత ప్రభుత్వం ప్రవేశపెట్టి, అమలు చేసిన పంచాయతీ క్లస్టర్ వ్యవస్థతో నెలకొన్న గందరగోళ పరిస్థితికి కూటమి ప్రభుత్వం తెర దించాలని నిర్ణయించింది. క్లస్టర్ విధానంలో కొందరు కార్యదర్శులపై పనిభారం ఎక్కువ ఉంటే. ఇంకొందరికి తగినంత పని ఉండటం లేదు. కొత్త విధానంలో జనాభా ఆధారంగా పంచాయతీలకు గ్రేడ్లు నిర్ణయించి ఉన్న కార్యదర్శులనే నియమిస్తారు. పెద్ద పంచాయతీలకు గ్రేడ్-1, గ్రేడ్-2, అంతకంటే తక్కువ జనాభా గల పంచాయతీల్లో గ్రేడ్-3 కార్యదర్శులు ఉంటారు. మరీ తక్కువ జనాభా ఉన్న పంచాయతీల్లో గ్రేడ్-4 , గ్రేడ్-5 కార్యదర్శులను నియమించే అవకాశాలున్నాయి. అత్యంత తక్కువ జనాభా కలిగిన గిరిజన ప్రాంతాల్లో ఒకట్రెండు పంచాయతీలకో కార్యదర్శిని పెట్టే వీలుంది. జనాభాకు తగ్గట్లుగా సిబ్బంది నియామకం ద్వారా గ్రామాల్లో తాగునీటి సరఫరా పారిశుద్ధ్యం, వీధిదీపాల నిర్వహణలో ఇబ్బందులను అధిగమించొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ వ్యవస్థ వర్గీకరణకు నలుగురు అధికారులతో ప్రభుత్వం బుధవారం ప్రత్యేక కమిటీని నియమించింది. కమిటీ ఛైర్మన్‌గా పంచాయతీరాజ్ శాఖ అదనపు కమిషనర్ డి.సత్యనారాయణ కన్వీనర్‌గా ఉప కమిషనర్ వి.నాగార్జునసాగర్ వ్యవహరిస్తారు. పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ ఓఎస్‌డీ కె. ఆనంద్ పంచాయతీరాజ్ శాఖ సహాయ కమిషనర్ కె.శ్రీదేవి సభ్యులుగా ఉంటారు. పంచాయతీల వర్గీకరణపై కలెక్టర్లు ఇచ్చే సమాచారన్ని మదించి వచ్చే నెల 28 లోగా సమగ్ర నివేదక సమర్పించాలని కమిటీని ప్రభుత్వం ఆదేశించింది.

# ప్రపంచం చూపు భారత్ వైపు

>> బలమైన పునాది వేశారు. వారసత్వంపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తన దృష్టిలో వారసత్వం ఓ మిథ్య అన్నఆయన అవకాశాలు అందిపుచ్చుకున్నవారే ఏ రంగంలోనైనా రాణిస్తారని స్పష్టం చేశారు. దావోస్ పర్యటనలో భాగంగా కొన్ని జాతీయ,అంతర్జాతీయ మీడియాలకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పలుఅంశాలపై మాట్లాడారు. విలేకర్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. వ్యాపారం, సినిమాలు, రాజకీయం, కుటుంబం ఏరంగమైనా వారసత్వం అనేది మిథ్యని వ్యాఖ్యానించారు. సీఎం, పార్టీ అధినేతగా లోకేశ్ వారసత్వంపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ చుట్టూ ఉన్న పరిస్థితుల వల్ల అవకాశాలు వస్తుంటాయని చెప్పారు. ఎవరైనా వాటిని అందిపుచ్చుకుంటేనే రాణించగలరని అన్నారు.తానెప్పుడూ జీవనోపాధి కోసం రాజకీయాలపై ఆధారపడలేదని చంద్రబాబు పేర్కొన్నారు. తాము 15శాతం వృద్ధిసాధనే లక్ష్యంగా 2047 స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ రూపొందించుకున్నామని సీఎం తెలిపారు. అప్పటికల్లా 45,000ల డాలర్ల తలసరి ఆదాయం సాధించాలనేది లక్ష్యమని ఉద్ఘాటించారు. వనరులను పెద్దఎత్తునలూటీచేసి డబ్బుసంపాదించడం దేశాభివృద్ధికే విఘాతమని పేర్కొన్నారు. రాజకీయాల్లైనా, వ్యక్తిగత జీవితంలోనైనా విలువలు ఉండాలన్నారు. భారత ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా అందరి ఆమోదం పొందుతున్నారంటే మనకున్న విలువలే కారణమని చంద్రబాబు చెప్పారు.

వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేసి చట్టపరంగానే చర్యలు తీసుకుంటామని చంద్రబాబు వివరించారు. గత సర్కార్‌లో జరిగిన అదానీ విద్యుత్ కాంట్రాక్టులపై చర్యలు తీసుకుంటారా? అని విలేకర్లు ప్రశ్నించగా అది యూఎస్‌లో కోర్టులో పెండింగ్‌లో ఉందని కచ్చితమైన సమాచారం ఉంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు. దావోస్ వేదికగా భారత్ తరఫున నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, రామ్మోహన్‌నాయుడు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు, తమిళనాడు, కేరళ మంత్రులతో కలిసి ఆయన మాట్లాడారు.

నాయకత్వ వికాసాన్ని పెంపొందించడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన ఐఎండీ బిజినెస్ స్కూల్, జీఎల్‌సీ మధ్య అవగాహన కలిగిందన్నారు. సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి, దైనందిన జీవితాన్ని మెరుగు పరచడానికి ఏఐ, రియల్ టైమ్ డేటావంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాల్సిన అవసరాన్ని చంద్రబాబు వివరించారు.

**దావోస్ నుంచి నేటి నేరుగా ఢిల్లీకి సీఎం చంద్రబాబు**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ కేంద్రంగా కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ఏపీకి పెట్టబడుల కోసం పలువురు ప్రముఖులతో చంద్రబాబు వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తిరుగు ప్రయాణంలో ఢిల్లీలో సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో సమావేశం కావాలని నిర్ణయించారు. ఆయన 24 నాటికి ఢిల్లీ చేరుకునే అవకాశం ఉంది.అక్కడ కేంద్రమంత్రులనను ఆయన కలుసుకుంటారు.ఈ నెల 25న మీడియా సమావేశం ఏర్పాటు చేస్తారు.ఫిబ్రవరి 1న కేంద్రం 2024-25 బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుంది. ఇదే సమయంలో ఏపీకి కేటాయింపుల పైన చంద్రబాబు చర్చలు చేయనున్నారు.

# డ్రోన్ల తయారీ కేంద్రంగా ఎపి

>> కారం అవసరమని చెప్పారు. ఓర్వకల్లులో డ్రోన్ పరిశ్రమలు నెలకొల్పడానికి వచ్చే వారికి వారి ప్లాంటుకు అనుగుణంగా స్థలాలు కేటాయిస్తామన్నారు. అనుమతులు కూడా ఎలాంటి అడ్డంకులు లేకుండా వెంటనే లభించేలా సరళీకృత విధానం అమలు చేస్తున్నామనితెలిపారు. మిగిలిన రంగాల్లో పెట్టుబడులు పెట్టేవారికి ఎలాంటి ప్రోత్సహకాలైతే ఇస్తున్నామో డ్రోన్ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కూడా అదేతరహా ప్రోత్సహకాలు ఇస్తామన్నారు. నైపుణ్యాభివృద్ధి ఇంత పెద్ద డ్రోన్ సిటీని ఏర్పాటు చేస్తున్నప్పుడు దానికి అనుగుణంగా అవసరమైన మానవ వనరులను కూడా ప్రభుత్వం సిద్ధం చేస్తోందని వెల్లడించారు.

డ్రోన్ రంగంలో ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లోని విద్యా ర్థులు, ఔత్సాహిక యువతకు ప్రత్యేకంగా నైపుణ్యా భివృద్ధి శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఇప్పటికే కర్నూలులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ అండ్ మాన్యు ఫ్యాక్చరింగ్ సంస్థ భాగస్వామ్యంతో శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వ శాఖల్లో డ్రోన్‌వినియోగం రాష్ట్ర ప్రభుత్వం లోని అన్ని శాఖలు కూడా అక్కడి అవసరాలను బట్టి డ్రోన్ సేవలు వినియో గించుకోనున్నాయని డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ కె. దినేష్ కుమార్ తెలిపారు. డ్రోన్‌ల ద్వారా ప్రభుత్వ సేవలను మరింత మెరుగ్గా, ప్రజలకు మరింత చేరువయ్యేలా చేసే దిశగా పనిచేస్తున్నామన్నారు.

## కాలేజీ పైనుంచి దూకాడు..

>> విద్యార్థులు ఆందోళనకు దిగారు. రక్తపు మరకలు తుడిచివేసి ఈసంఘటన ఎందుకు బయటకు రానికుండా చేశారని ప్రశ్నించారు. ఫీజుల వేధింపులతోనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని... దీనిపై సమగ్ర విద్య దర్యాప్తు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పరమేష్ డిమాండ్ చేశారు. ఇందుకు బాధ్యులైనవారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. మరోవైపు ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి చరణ్ తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని అనంతపురం డిఎస్పి వెల్లడించారు.

# 'కృష్ణా'పై మళ్లీ సుప్రీంకు

>> చేస్తూ సుప్రీంకోర్టులో ఎపి ప్రభుత్వం పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ ముందు ఉన్న రెండు రిఫరెన్సలలో... 2023లో కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ రిఫరెన్స్ పైనే ముందుగా విచారణ చేపడుతామని ఈనెల 16న కృష్ణా ట్రిబ్యునల్ తేల్చి చెప్పింది. ట్రిబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ఎపి ప్రభుత్వం ప్రస్తావించింది. ఫిబ్రవరి 19న ట్రిబ్యునల్ రెండు రిఫరెన్సలనే విచారణకు తీసుకుంటామని చెప్పిన విషయాన్ని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. తమ పిటిషన్‌పై త్వరగా విచారణ చేపట్టాలని ఎపి న్యాయవాదులు కోరారు. ఎపి ప్రభుత్వం ప్రస్తావనను పరిగణనలోకి జస్టిస్ సూర్యకాంత్ , జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం తీసుకుంది. ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2గంటలకు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది.

# పోయాడు! మళ్లీ లేచాడు..

## శ్రీకాకుళం జిల్లాలో అందరినీ ఆశ్చర్యంలో ముంచిన ఘటన



**శ్రీకాకుళం, జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రచితమో... విరచితమో.. యాధృచ్ఛికమో గానీ సినిమాల్లో ఉండే సన్నివేశం లాంటి సంఘటన నిజంగా జరిగింది.విగతజీవుడయ్యాడనుకున్న మనిషి అందర్నీ విస్తుబోయేలా చేస్తూ ఒక్కసారిగా లేచి కూరు చ్నాడు..అనూహ్యమైన ఈ సంఘ టన బుధవారం శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే...ఆయనకు వయసు పైబడింది...పైగా అనారోగ్యం వెంటాడుతోంది..ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించినా ఇక బతకడం కష్టమేనని డాక్టర్లు తేల్చి చెప్పేశారు. చివరికి ఆ 85ఏళ్ల వృద్ధుడు చనిపోయాడని అందరూ అనుకున్నారు. అంత్య క్రియలకు కూడా ఏర్పాట్లు చేసేశారు.చివరిగా శ్మశానానికి తరలిద్దామనే లోగా ఆ వృద్ధుడు ఠక్కున లేచి కూర్చున్నాడు!

**దహన సంస్కారాలకు ఏర్పాట్లు**

జి.సిగడాం మండలం సీతంపేటకు చెందిన ధర్మవరపు అప్పారావు (85) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు ఆయన్ని జిల్లా కేంద్రంలో ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. పరీక్షల అనంతరం చికిత్సకు ఆయన శరీరం స్పందించడం లేదని గుర్తించారు. మరి కొద్ది సేపట్లో చనిపోతాడని కూడా ధృవీకరించారు. దీంతో కుటుంబ సభ్యులు అప్పారావును అంబులెన్స్‌లో ఎక్కించి గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యంలో ఆయన ప్రాణం పోయిందని భావించిన కుటుంబ సభ్యులు దహన సంస్కారాలకు ఏర్పాట్లు చెయ్యాలని బంధువులకు పురమాయించారు.

**ఒక్కసారిగా లేచి కూర్చున్నాడు**

అంబులెన్స్ గ్రామంలోని ఇంటి వద్దకు చేరుకోగానే అప్పారావును చూసిన వారంతా భోరుమన్నారు. చనిపోయాడని భావిస్తూ వచ్చిన కుటుంబ సభ్యులు అప్పారావును శ్మశానానికి తీసుకెళ్లడానికి అన్ని ఏర్పాట్లు చేశారు..సరిగ్గా ఈ సమయంలోనే విచిత్రం జరిగింది. అప్పారావు ఒక్కసారిగా కళ్ల తెరవడంతో పాటు కాళ్లకూడా కదిలించాడు. ఇదంతా కళ్లారా చూసిన వాళ్లంతా నిర్ఘాంతపోయారు. ఆశ్చర్యం నుంచి తేరుకునేలోపు అప్పారావు పదిహేను నిముషాల్లో లేచి కూర్చున్నాడు.. దీంతో.. కుటుంబ సభ్యులతోపాటు బంధువులు ఆశ్చర్యంతోపాటు ఆనందం వ్యక్తంచేస్తూ ఔరా.. అనుకున్నారు.!

## వారం - వర్జ్యం

తేది : 24-01-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
దశమి రా.7.26,
అనూరాధ పూర్తి
వర్జ్యం : ఉ.9.27-11.11
దు.ఉ.9.04-9.49, 2) మ.12.50-1.35
శుభసమయం: ఉ.8.00-9.00
సా.4.50-5.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన అంశాలలో కొంత సందిగ్ధత, స్తబ్దత చోటు చేసుకుంటాయి.

**వృషభం :** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి.

**మిథునం:** బంధువులను, సన్నిహితులను కలిసి ముఖ్యమైన విషయాలు చర్చిస్తారు. వస్తు సేకరణ.

**కర్కాటకం:** అస్తవ్యస్తంగానున్న చాలా వ్యవహారాలను మీ వ్యక్తిగత ప్రతిభతో చక్కదిద్దుతారు.

**సింహం:** నష్టాలను ఆదిలోనే వారించగలుగుతారు. ఆత్యాశకు పోరు. కలిగిన దానితోనే తృప్తిపడుతారు.

**కన్య :** కుటుంబ వ్యవహారాలు సైతం సానుకూలంగా ఉంటాయి. నూతన ఉద్యోగ ప్రయత్నాలను ముమ్మరం చేస్తారు.

**తుల :** వాయిదా పడుతూ వస్తున్న విషయాలలో తెగించి నిర్ణయాలను తీసుకుంటారు.

**వృశ్చికం:** సాంప్రదాయాలకు విలువనిచ్చి ఆధునిక పోకడలకు దూరంగా ఉంటారు. వాహన యోగం.

**ధనుస్సు:** మంచి వ్యక్తిగా సమాజంలో గుర్తింపు పొందడానికి కావలసిన విధంగా నడుచుకుంటారు.

**మకరం:** పరపతి కలిగిన సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులతో సంప్రదింపులు జరిపి లాభపడతారు..

**కుంభం :** సంతాన అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగు వసతులు కల్పించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తారు.

**మీనం :** వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల పరంగా సానుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్

# తొక్కిసలాటకు అసలు కారణం?

>> అయితే ఎక్కడికక్కడ పోలీసులు, విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా లేకున్నా ఒక్కసారిగా నిరీక్షణ ప్రాంతం నుండి క్యూలైన్లలోనికి చేరుకునేందుకు తోపులాట జరిగింది. అప్పటికే కొందరు భక్తులు పలు రకాలుగా క్రిందపడటంతో వారిపైనే వెనుకదూసుకువచ్చిన భక్తులు తొక్కిసలాట చేసుకుంటూ వెళ్లారనేది గాయపడిన భక్తుల వాదన. అదే సమయంలో బైరాగిపట్టెడ పద్మావతిపార్కులో కూడా తొక్కిసలాట జరిగి ముగ్గురు వరకు అక్కడికక్కడే స్పృహ కోల్పోవడం, ఆస్పత్రికి తరలించేలోపు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఇలా వరుసగా శ్రీనివాసంలో కూడా ఇదేరీతిలో తొక్కిసలాటలో కొందరు తీవ్రంగా గాయపడి స్పృహలేకపోవడంతో రుయా,స్విమ్స్ ఆస్పత్రులకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. మొత్తంమీద ఆ రోజు కొన్నిగంటల్లోనే ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారనేది సంచలనంగా మారింది.

**తొక్కిసలాటకు ప్రధాన కారణమెవ్వరు!?:**

మోక్షమార్గం వైకుంఠద్వారంలో దేవుని దర్శనం కోసం వచ్చిన భక్తుల భద్రతలో, రద్దీని నియంత్రించడంలో టిటిడి అధికారులు, బందోబస్తుకు వచ్చిన పోలీసులు, రెవెన్యూ విభాగం కూడా పూర్తిగా విఫలమైందనేది ప్రధాన ఆరోపణ, ఈ కారణంతోనే 50మందివరకు భక్తులు తీవ్రంగా గాయపడటం, ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం జరిగిందనేది సిఎం చంద్రబాబుకు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు బాధితుల వాదన వినిపించారు. అక్కడ పోలీసులు,సెక్యూరిటీ సిబ్బంది క్యూలైన్లను నియంత్రించలేకపోవడం, దూసుకువచ్చిన వారిని క్రమబద్ధీకరించలేదని ఆరోపించారు. ఏకంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, టిటిడి ఇఒ శ్యామలరావుపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో 8వతేదీ ఘటనలో విశాఖపట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి, కంచర్ల పాలెంకుచెందిన శాంతి, మద్దెలపాలెంకుచెందిన రజని, నరసరావుపేట రామచంద్రా పురంకు చెందిన బాబునాయుడు, తమిళనాడు సేలంజిల్లా మేదారి గ్రామంకు చెందిన మల్లిగ, పొల్లాచ్చికి చెందిన నిర్మల కుటుంబసభ్యులకు ఒక్కొక్కరికి టిటిడి 25లక్షల రూపాయలు పరిహారం కూడా అందజేసింది. ఆ కుటుంబాల్లో ఒక్కొక్కరికి టిటిడిలో కాంట్రాక్టు ఉద్యోగం కల్పిస్తారు. తీవ్రంగా క్షతగాత్రులైన 31మందికి 5లక్షలు రూపాయలు, క్షతగాత్రులైన 20మందికి 2లక్షల రూపాయలు పరిహారం చెల్లించిన విషయం విదితమే. ఇప్పటికే ఈ విషాద ఘటనలో టిటిడి జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి టౌన్ డిఎస్పీ వెంకటనారాయణపై బదిలీ వేటు పడింది. బైరాగిపట్టెడలో బందోబస్తు పర్యవేక్షణలో ఉన్న తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, టిటిడి గోశాల డైరెక్టర్ హరనాథరెడ్డి సస్పెన్షన్‌కు గురయ్యారు.

**న్యాయవిచారణతో పోలీసులు,రెవెన్యూ ఉద్యోగుల్లో ఆందోళన:**

ఆఫ్‌లైన్‌లో 90కౌంటర్లలో దర్శన టోకెన్లు జారీచేసేలా చర్యలు తీసుకున్నా, ఆయా ప్రాంతాల్లో పటిష్టంగా భద్రతను కట్టుదిట్టం చేయడంలో టిటిడి విజిలెన్స్, జిల్లా పోలీసులు విఫలమయ్యారనేది ప్రధాన ఆరోపణ. ఇంకా భారీగా తరలివచ్చిన సామాన్యభక్తులకు ఎక్కడ నుండి ఎటు వెళ్లాలి, ఉన్నచోట నుండి బయటకు పంపడంలో జాగ్రత్తలు, సూచనలు చేయడంలో కూడా తప్పిదాలు జరిగాయనేది తెలుస్తోంది. తిరుపతిలో మూడురోజులు భద్రతకు, బందోబస్తు విధులకు బయటనుండికూడా పోలీసుఅధికారులు, పోలీసులను విధుల్లోకి తీసుకున్నారు. వీరికి టిటిడి సెక్యూరిటీసిబ్బంది, హోంగార్డులు సహాయకులుగా నియమించారు. అయితే అందరూకలసి ఎవరికివారేఅన్నట్లు చేతులెత్తే యడంతో ఆఖరునిమిషంలో భక్తులు తోపులాట,తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ మొత్తం విషాద ఘటనపై మరింత లోతుగా పూర్తిస్థాయిలో విచారణకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి నేతృత్వం వహిస్తుండటంతో ఎంతమందికి నోటీసులు ఇవ్వనున్నారు.ఎవరెవరిని విచారణకు పిలవనున్నారనేది ఇప్పుడు పోలీసు వర్గాల్లోనేగాక టిటిడిలోకూడా గుబులురేకెత్తిస్తోంది. న్యాయవిచారణ తదుపరి మరికొందరు అధికారులపై చర్యలకు అవకాశం ఉందనేది చర్చమొదలైంది.

# 6న కేబినెట్ భేటీ

>> ఇటీవల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటనకు వెళ్లారు. ఇప్పటికే ఈ పర్యటనలో ఎన్నో కోట్ల పెట్టుబడులను సాధించడమే కాక, ప్రపంచ స్థాయి కంపెనీలు ఎపి వైపు అడుగులు వేసేలా చర్చలు జరుపుతున్నారు.విదేశీ పర్యటన ముగించుకున్న అనంతరం మహిళలకు ఫ్రీ బస్ స్కీమ్, రైతులకు అందించే ప్రోత్సాహం, ఇలా ఒక్కొక్క హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నారు. ప్రధానంగా వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రభుత్వం దృష్టి సారించింది. వాట్సాప్ ద్వార ఏకంగా 150 సేవలను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. ఈమేరకు ఇప్పటికే వాట్సప్ సంస్థతో సంప్రదింపులు జరిపిన ప్రభుత్వం, ప్రజలకు అన్ని రకాల సేవలు మరింత చేరువ చేయనుంది. కాళ్లరిగేలా ఆఫీసుల చుట్టూ తిరగకుండ, రెవిన్యూ, సచివాలయం ద్వారా అందే సేవలను మొబైల్ ద్వారానే ప్రజలు పొందే అవకాశం దీని ద్వార కలుగుతుంది. ఈ కేబినెట్ భేటీలో మరిన్ని అభివృద్ధి అంశాలతో పాటు సూపర్ స్కీమ్ పథకాల అమలుపై చర్చించి కీలక ప్రకటనను ప్రభుత్వం చేసే అవకాశం ఉందని సమాచారం.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

కోర్బా గ్యాంగ్ రేప్ కేసులో ఐదుగురికి మరణ శిక్ష
10 కోట్లు దాటిన మహాకుంభ్ సందర్శకులు 9

గుంటూరు fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
24-1-2025 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 356 పేజీలు: 12 వెల: 6.50

## ఫిబ్రవరి 6న కేబినెట్ భేటీ

**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి కేబినెట్ సమావేశం వచ్చే నెల 6న జరగనుంది. ఈ సమావేశంలో కీలక పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సిఎం చంద్రబాబు విదేశీ పర్యటనలో బిజీగా ఉండగా, రావడం రావడమే ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చంద్రబాబు కేబినెట్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలను ఇచ్చిన సిఎంచంద్రబాబు వాటిలో దీపం 2.0 పథకాన్ని అమలు చేశారు. అలాగే రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న రహదారుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అంతేకాకుండ ఉన్నత పాఠశాలల వరకు పరిమితమైన మధ్యాహ్న భోజనం స్కీమ్‌ను ఇంటర్‌కు పొడిగించారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లో నగదు జమ చేశారు. అంతేకాదు రూ. 6600 కోట్ల రూపాయల వివిధ బకాయిలను కూడ క్లియర్ చేసినట్లు ప్రభుత్వం తెలుపుతోంది.

ఈ దశలో సూపర్ సిక్స్ హామీల అమలుపై వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు విమర్శలకు పదును పెట్టాయి. దీనితో సాక్షాత్తు సిఎం చంద్రబాబు విమర్శలకు స్ట్రాంగ్ రిప్లై ఇచ్చారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, అందులో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఓ వైపు రాజధాని నిర్మాణం, మరోవైపు అభివృద్ధి, ప్రజాసంక్షేమం కొన సాగిస్తామంటూ చంద్రబాబు అన్నారు. >>2

# ప్రపంచ వేదికపై 'ఎపి బ్రాండ్'



గురువారం దావోస్‌లో యూనిలీవర్ చీఫ్ సప్లైచైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో సిఎం చంద్రబాబు భేటీ దృశ్యం

- డబ్ల్యుఇఎఫ్‌లో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు
- పెట్టుబడుల ఆకర్షణలో మరింత ముందుకు
- నం.1 కంపెనీల చీఫ్‌లు, సిఇఒలతో సిఎం చంద్రబాబు భేటీ
- దావోస్ నుంచి ఢిల్లీకి తిరుగు ప్రయాణం
- మార్క్స్‌నుంచి మైక్రోసాఫ్ట్ దాకా ప్రపంచ శ్రేణి సంస్థల పెట్టుబడులు

**విజయవాడ, జనవరి 23, ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఏపీ బ్రాండ్‌కు విశ్వవ్యాప్త ఇమేజ్.ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకు రావడం కోసం నెట్వర్క్ ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగురోజుల దావోస్‌పర్యటన విజయ వంతంగా ముగిసింది. ఈ నాలుగురోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సిఇఒలుఅధిపతులతో, పలుదేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే... మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్రప్రదేశ్‌ను, ఎపి బ్రాండ్‌ను ముఖ్యమంత్రి ప్రమోట్ చేశారు. ప్రపంచవ్యాప్యంగా వినియోగ వస్తువులు విక్రయించే యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో సిఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్. భారత్‌లో హిందుస్థాన్ యూనిలీవర్ పేరుతో విక్రయాలు జరుపుతోంది. భారత్‌లో డిమాండ్‌కు అనుగుణంగా మరింతగా విస్తరించాలని చూస్తోంది. ఇందులో భాగంగా ఏపీలో రూ. 330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అలాగే బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖ పట్నం అనుకూలంగా వుంటుందని విల్లెం ఉజ్జెన్‌కు ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వచ్చే వ్యవసాయ దిగుబడులను హిందుస్థాన్ యూనిలీవర్ వినియోగించుకోవచ్చని... ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హోమ్ కేర్ ఉత్పత్తుల తయారీకి రాష్ట్రం అనుకూలంగా ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు.

దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో బిల్ గేట్స్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి పలుఅంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని ఈ కేంద్రం ప్రజలకు అధునాతన ఆరోగ్య సదుపాయాలు అందిస్తుందని చెప్పారు. పపంచం దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవడంలో చంద్రబాబు సంపూర్ణంగా సఫలమయ్యారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్రం కొత్తగా తీసుకువచ్చిన పాలసీలు, స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికలు, పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాల గురించి వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని వారిని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి. స్వయంగా రాష్ట్రంలో పర్యటించి పెట్టుబడుల అంశాలన్ని ముందుకు >>2

## డ్రోన్ల తయారీ కేంద్రంగా ఎపి
### 300 ఎకరాల్లో ఏర్పాటు

**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** డ్రోన్‌ల తయారీ రంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ కేంద్రంగా రూపొందించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని ఎపి డ్రోన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్ అన్నారు. ఇందుకోసం కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల సువిశాల ప్రాంగణంలో దేశంలోనే మొట్టమొదటి, అతి పెద్ద డ్రోన్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే అక్కడ స్థలసేకరణ పూర్తిచేశామని, అభివృద్ధి పనులు చేపట్ట బోతున్నామని తెలిపారు. ఎపిలో డ్రోన్ పరిశ్రమకున్న అనుకూల వాతావరణంపై ఆ రంగంలోని పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలతో గురువారం విజయవాడలో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు నిర్వహించారు. దేశవ్యాప్తంగాడ్రోన్ తయారీ, సేవలు, యాక్సిల్లరీ యూనిట్ల తయారీ తదితర రంగాల్లో పరిశ్రమలు నెలకొల్పి రాణిస్తున్న దాదాపు వంద మందికిపైగా పారిశ్రామికవేత్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో డ్రోన్స్ రంగాన్ని అభివృద్ధి చేసి ఎపిని దేశానికే డ్రోన్స్ క్యాపిటల్‌గా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని వివరించారు. ఇప్పటికే ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీని ఏర్పాటు చేసే దిశగా పనులు మొదలెట్టామన్నారు. డ్రోన్లకు సంబంధించి తయారీనుంచి విడిపరికరాలు, మరమ్మత్తులు, పరీక్షించడం, పరిశోధన, అభివృద్ధి తదితర అన్ని సదుపాయాలు ఒకే చోట ఉండేలా ఈ సిటీని ప్రత్యేకంగా రూపొందిస్తున్నామని చెప్పారు. దేశంలోనే ఇలాంటి డ్రోన్ సిటీ మరెక్కడా లేదని తెలిపారు. ఈ డ్రోన్ సిటీ ద్వారా రాష్ట్రంలో 40 వేల ఉద్యోగావకాశాలు కల్పించాలనేది లక్ష్యమని చెప్పారు. ఏపీలో డ్రోన్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి, పరిశ్రమలు నెలకొల్పడానికి వచ్చే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ప్రోత్సహకాలు కల్పిస్తోందన్నారు. ఓర్వకల్లుతో పాటు రాష్ట్రంలో పెట్టుబడిదారులు తమకునచ్చిన జిల్లాల్లోకూడా డ్రోన్ పరిశ్రమలు నెలకొల్పవచ్చని, వారికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తుందన్నారు. డ్రోన్ రంగంలో ప్రపంచ దేశాలైనా చైనా, బెల్జియం, అమెరికా లాంటి వాటికి ధీటుగా ఇక్కడ పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దీనికి పారిశ్రామికవేత్తలు, ఈరంగంలో అనుభవజ్ఞులైన వారి సలహాలు, సూచనలు, సహ >>2



## కొత్త డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా?

**విజయవాడ జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తా నియమితులయ్యే అవకాశముంది. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈనెల31న ప్రస్తుత డిజిపి సిహెచ్ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హరీష్ కుమార్ గుప్తాను డిజిపిగా నియమించనున్నట్లు సమాచారం. తిరుమలరావు ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. పదవీవిరమణ తర్వాత ఆయన్ను ఆ పోస్టులో కొనసాగించే అవకాశముంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ గుపా కొన్ని రోజుల పాటు ఆ పోస్టులోకొనసాగారు. కూటమి అధికారంలోకి వచ్చాక తిరుమలరావును డిజిపిగా నియమించింది. సీనియారిటీ జాబితాలో 1991 బ్యాచ్‌కు చెందిన అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలో ఉంటారు. హరీష్‌గుప్తా రెండోస్థానంలో ఉన్నారు.

## ప్రపంచం చూపు భారత్ వైపు

- గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాక ఇంధన రంగాల్లో విశేష కృషి
- ఏ రంగమైనా వారసత్వం మిథ్య
- ఆర్థిక ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి రాలేదు
- సేవ చేయడానికే లోకేష్ రాజకీయాల్లోకి వచ్చారు: దావోస్‌లో మీడియాతో సిఎం చంద్రబాబు



గురువారం దావోస్‌లో మీడియాతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయంగా ఇండియా బ్రాండ్ అత్యంత పటిష్టంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. పనిచేసే యువత ఉన్న దేశంగా భారత్‌కు స్వర్ణయుగం మొదలైందని అన్నారు. దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని ఇక నుంచి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని స్పష్టంచేశారు. దావోస్ వేదికగా భారత్ తరఫున నిర్వహించిన మీడియా సమావేశంలో తానెప్పుడూ జీవనోపాధి కోసం రాజకీయాలపై ఆధారపడలేదని చంద్రబాబు పేర్కొన్నారు. 33 ఏళ్ల క్రితం కుటుంబ వ్యాపారం ప్రారంభించినట్లు గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని దానికి కేంద్రం ఎంతో సాయం చేస్తోందని వివరించారు. గుజరాత్‌లో ఐదుసార్లు వరుసగా బిజెపి గెలిచిందన్న సిఎం దీంతో అభివృద్ధి, సంక్షేమం పెద్దఎత్తున జరిగిందన్నారు. ఎన్డీయే ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని మనసులోని మాట బయటపెట్టారు ముఖ్యమంత్రి. మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే అన్న ప్రశ్నకు వివరణ ఇచ్చారు. ప్రజలను ఒక్కసారి మాత్రమే మోసం చేయగలరని అన్నారు. తమ ప్రభుత్వంలో ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు ఉండదన్నారు. ఎవరు తప్పు చేసినా, చట్ట ప్రకారం వ్యవహరిస్తామన్నారు.పనిలోపనిగా అదానీ విద్యుత్తు ఒప్పందాలపై చర్యలు తీసుకుంటారా? అన్న ప్రశ్నకు బదులిచ్చారు. ఆ వ్యవహారం యూఎస్ కోర్టులో ఉందని, కచ్చితమైన సమాచారం ఉంటే చర్యలు తప్పవన్నారు సీఎం చంద్రబాబు. గతంలో దావోస్‌కు ఒకరిద్దరు సీఎంలు, కేంద్రమంత్రులు వచ్చేవారని చరిత్రలో మొదటిసారి భారత్ తరఫున అందరం కలిసి మాట్లాడుతున్నామని చంద్రబాబు చెప్పారు. దేశంలో వివిధ పార్టీల నుంచి వేర్వేరు రాష్ట్రాల నుంచి వచ్చినా ఇక్కడ అందరం ఒక్కటేనన్నారు. దావోస్ నుంచి పెట్టుబడులు రాబట్టేందుకు దేశంలో అన్ని రాష్ట్రాలు పోటీపడుతున్నా టీమ్ ఇండియాగా అందరిది ఒకే లక్ష్యమని తెలిపారు. ప్రపంచంలో ఇప్పుడు ఇండియా అన్ స్టాపబుల్ అని చంద్రబాబు వెల్లడించారు. గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ విశేష కృషి చేస్తోంది. దాదాపు అన్ని టెక్ కంపెనీల సిఇఒలు భారత సంతతికి చెందినవారే. సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ ప్రయోజనాలు పొందుతోంది. ప్రపంచం మొత్తానికి ఇండియా సేవలందిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో భారతదేశానికి స్వర్ణయుగం ప్రారంభమైంది. ఈ సమావేశమే దానికి ప్రత్యక్ష నిదర్శనం.మేం ఇక్కడినుంచి టెక్నాలజీని తీసుకెళ్లడం లేదు. ప్రపంచానికే మన దేశం టెక్నాలజీని అందజేస్తోంది. ప్రధాని మోదీ టెక్నాలజీకి >>2

# తొక్కిసలాటకు అసలు కారణం?

### ఆరుగురి మృతికి దారితీసిన పరిస్థితులేమిటి!
### భద్రతలో పోలీసు, విజిలెన్స్, సెక్యూరిటీ వైఫల్యం
### న్యాయ విచారణకు జస్టిస్ సత్యనారాయణమూర్తి రాక



**తిరుపతి,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** హిందూధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు రమ్మనిపిలిచి సరైన సౌకర్యాలు,భద్రత కల్పించలేకపోవడమే తొక్కిసలాటకు కారణంగా మారిందనేది విశ్లేషకుల అంచనా. అంతా సవ్యంగానే ఉందని, భక్తుల రద్దీ నియంత్రణలో ఏమాత్రం నిర్లక్ష్యంవుండదనే టిటిడి అధికారులు, పోలీసు అధికారుల అతి విశ్వాసమే ఆరుగురు భక్తుల ప్రాణాలుతీయడం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో సమగ్రవిచారణకు తాజాగా రాష్ట్రప్రభుత్వం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తిని నియమించడంతో మళ్లీ తొక్కిసలాట ఘటన దర్యాప్తు మొదటికొచ్చింది. జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజులు తెరచివుంచిన వైకుంఠద్వార దర్శనాలకు ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో ఎనిమిదిప్రాంతాల్లో 90కౌంటర్లలో మొదటి మూడురోజులకు 1.20లక్షల దర్శన టోకెన్లు జనవరి 9వతేదీ ఉదయం 5గంటల నుండి జారీచేస్తారని టిటిడి విస్తృత ప్రచారం చేసింది. అందుకనుగుణంగానే ఈనెల 8వతేదీనే తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు,కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, ఒరిస్సా నుండి పెద్దసంఖ్యలో భక్తులు తిరుపతికి చేరుకోవడం జరిగింది. తిరుపతిలో బైరాగిపట్టెడ పద్మావతి ఉద్యానవనంలో, ఇందిరా మైదానంకు సమీపంలో రోడ్డుపైనే, శ్రీనివాసం వసతి సముదాయం ప్రాంగణంలోపల, విష్ణునివాసంలోపల, సత్యనారాయణపురం ప్రాంతాల్లో ఇలా భక్తులను నిరీక్షింపజేశారు. 8వతేదీ మధ్యాహ్నం 12గంటలకే దాదాపు తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల నుండి భక్తులు చేరుకోవడం జరిగింది. భక్తులందరికీ తగిన ఆహారం, తాగునీరు,టీ,కాఫీ వంటి సదుపాయాలుగానీ, విశాలమైన చోట్ల వసతి లేకపోయింది. మధ్యాహ్నం నుండి రాత్రివరకు టోకెన్లు జారీచేసే దాదాపు అన్ని కేంద్రాల్లో కనీసం సౌకర్యాలు లేకపోయాయి. దీంతో భక్తులు బైరాగిపట్టెడ, ఇందిరామైదానం, విష్ణునివాసం, శ్రీనివాసంలలోని క్యూలైన్ల నుండి చాలావరకు ఉన్నచోటు నుండి కదలలేకపోయారు. భారీగా భక్తులు తిరుపతిలో వేచిఉన్నారనే సమాచారం తెలుసుకున్న టిటిడి అధికారులు ఉన్నపళంగా 8వ తేదీ రాత్రి 9 గంటల ప్రాంతంలో టోకెన్లు జారీకి ఆదేశాలిచ్చారు. >>2

## మరో వైరస్ ముప్పు!
### జంతువులనుంచి మనుషులకు సోకుతున్న బర్డ్‌ఫ్లూ

**న్యూఢిల్లీ, జనవరి 23:** ప్రపంచాన్ని ఏటికేడాది భిన్నరకాల వైరస్‌లు వెంటాడుతున్నాయి. కరోనా మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొన్నామనుకుంటే అంతర్జాతీయంగా ఇప్పటికీ హెచ్‌ఎంపివి వైరస్ వెంటాడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు పెరిగినవేళ జనవరినుంచి ఈ వైరస్ కొంతమేర తగ్గిందనే అందరూ భావించారు. వైరస్‌నుంచి బయటపడేలోపే మరోవైరస్ వస్తోంది అనేక దేశాల్లో హెచ్5ఎన్1 కేసులు పెరుగుతున్నాయని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. హెచ్‌ంపివితోప్రపంచం భయపడుతుంటే మరోవైరస్ హెచ్‌ఒఎన్1 వైరస్‌జాతుల్లో తొమ్మిదికంటే ఎక్కువ ఉత్పరివర్తనాలున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కొత్తవేరియంట్లు వైరస్ వ్యాప్తిచేయడంతోపాటు కొత్తసమస్యలను ఎపెంచే అవకాశంఉందని నిపుణులఅంచనా. బర్డ్‌ఫ్లూ కారణంగా అమెరికాలో ఈనెలలో తొలిమరణం నమోదయింది. బర్డ్ ఫ్లూ, ఏవియేషన్ ఇన్‌ఫ్లుయేంజాపేరుతో హెచ్‌ఒఎన్1 వైరస్‌ను పిలుస్తారు. అయితే పక్షులు, జంతువుల్లో ఎక్కువ ఉంటే ఈ వైరస్ మనుషులకు కూడా సోకుతోంది. వైరస్ ఎక్కువగా కోళ్లపక్షలులు ఆవులు ఇతర జంతువులకుసైతం సోకడం ఆందోళన తెస్తోంది. కొన్నేళ్లుగా ఈవైరస్ మనుషులుకూడా సోకుతోంది. కానీ మరణాల రేటు తక్కువగానే ఉందని వైద్యనిపుణులు చెపుతున్నారు.

# 'కృష్ణా'పై మళ్లీ సుప్రీంకు
### ఫిబ్రవరి 13న విచారణ

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణానది జలవివాదంపపై మరోసారి సుప్రీంకోర్టును ఎపి ప్రభుత్వం ఆశ్రయించింది. కృష్ణా ట్రిబ్యునల్‌పై సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 13న విచారణ జరగనుంది. కృష్ణా ట్రిబ్యునల్ నీటి పంపకాల వ్యవహారంపై సుప్రీంకోర్టులో ఎపి ప్రభుత్వం మెన్షన్ చేసింది. ట్రిబ్యునల్ ముందు దాఖలైన రెండు రిఫరెన్స్‌ల విచారణ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఎపి ప్రభుత్వం ఆశ్రయించింది. 2023 అక్టోబర్ 23వ తేదీన విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. విభజన చట్టంప్రకారం నీటి వాటాల పంపకంపై రెండు రిఫరెన్స్‌లను ట్రిబ్యునల్‌లో రెండు తెలుగు రాష్ట్రాలు దాఖలు చేశాయి. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాలు చేస్తూ... ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వెలువరించింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత తలెత్తిన కృష్ణా నదీ నీటి పంపకాలపై ట్రిబ్యునల్‌ను తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. కృష్ణానది తమ భూభాగంలోనే ఎక్కువ ప్రవహిస్తుంది కాబట్టి... రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తమకు 70 శాతం నీటి వాటా ఉండాలని... లేనిపక్షంలో రెండు రాష్ట్రాలకు 50 శాతం చొప్పున నీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ వ్యవహారంపై ట్రిబ్యునల్ తేల్చక ముందే... 2023 అక్టోబర్ 10న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఎపి, తెలంగాణ మధ్యనే నీటి పంపకాలను తేల్చాలని, దానిపైనే విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ >>2

## ప్రతి పంచాయతీకి కార్యదర్శి
### క్లస్టర్ విధానం రద్దు

**విజయవాడ జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి రాష్ట్రంలో పంచాయతీకో కార్యదర్శిని నియమించే విధానాన్ని పభుత్వం తీసుకురానుంది. మార్చి నుంచి ఈ నిర్ణయాన్ని అమలు చేయనున్నది. ప్రస్తుతం అమలులో ఉన్న రెండు మూడు పంచాయతీలకో కార్యదర్శి ఉండే క్లస్టర్ విధానం రద్దుకానుంది. ఈ అంశంపై ఇటీవల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలను నిర్వహిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పష్టీకరించారు. పంచా >>2

## క్లాస్ జరుగుతుండగా వచ్చి కాలేజీ పైనుంచి దూకాడు..

- ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య
- అనంతపురంలో విషాదం

**అనంతపురం, జనవరి 23, ప్రభాతవార్త బ్యూరో:** జిల్లా కేంద్రమైన అనంత పురం శివారులో ఉన్న ఒక కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ విద్యార్థి గురువారం ఆత్మహత్య చేసుకోవడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో చర్చనీ యాంశంగా మారింది.. తరగతి గదిలో నుంచి బయటికి వచ్చి ఆ విద్యార్థి మూడవ అంతస్తునుంచి దూకి ఆత్మహత్య చేసుకోవడం విషాదంగా మారింది. విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అనంతపురం నగర శివారులోని సోమలదొడ్డి వద్ద ఉన్న ఒక కార్పొరేట్ కళాశాలలో బత్తలపల్లి మండలం రామాపురంకి చెందిన చరణ్ ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులు అనంతరం గురువారం ఉదయం కళాశా లకు వచ్చాడు. క్లాస్ రూమ్ నుంచి ఉదయం 10:30 సమయంలో బయటకు వచ్చి కళాశాల మూడవ అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు.. విద్యార్థిని ఆసుపత్రికి తీసుకెళ్లలోపే మరణించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఎస్‌ఎఫ్ఐ నాయకులు పరమేష్ ఆధ్వర్యంలో కళాశాల వద్ద >>2

పొరపాట్లు చేయకుండా ఉండటానికి ఏకైక మార్గం అనుభవం సంపాదించడం, కానీ పొరపాట్లు చేయకుండా అనుభవం సంపాదించడం సాధ్యంకాదు.

న-ఎమ్. షాగిన్యాన్

# ఆదరణ తగ్గుతున్న ప్రభుత్వ విద్య

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. ప్రస్తుతం విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ విద్య రానురాను ప్రజాదరణ కోల్పోతున్నదేమోననిపిస్తున్నది. అందుకు ప్రభుత్వరంగంలో ఉన్న విద్యాసంస్థల నుంచి ప్రైవేట్ రంగంలోకి చేరుతున్న విద్యార్థుల సంఖ్యనే ఉదహరించవచ్చు. మరొకపక్క ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈవ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లు, అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యంగల అధికారగణం ఉన్నా పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగాచూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్‌బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో విద్యాసంస్థలు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాటి ప్రైవేట్ పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం అప్పట్లో తలెత్తలేదు. ఇక ప్రభుత్వరంగంలో కూడా ఆనాడు అంతో ఇంతో ప్రతిష్టంగా నడిచేవి. రాజకీయ జోక్యం ఉండేది కాదు. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో విద్యాప్రమాణాలు అడుగంటిపోతున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపే మొగ్గు చూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతులు లేనివారు, మరోదారి లేక విధిలేని పరిస్థితుల్లోనే ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. ఇటీవల కాలంలో గ్రామాలకు కూడా ఈ ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరించింది. ఇక ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవల కాలంలో యేడాది యేడాదికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నారు. ఇటీవల సాక్ష్యాత్తు తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల విద్యకు సంబంధించిన వివరాలు అసెంబ్లీలో వెల్లడించింది. 2021-22 విద్యాసంవత్సరంలో ప్రభుత్వబడులలో విద్యార్థులు ముప్పైలక్షల డెబ్బైఎనిమిదివేల నూట ఎనభైతొమ్మిది మంది ఉండగా ప్రైవేట్ బడుల్లో ఇరవై ఎనిమిది లక్షల అరవైయేడు వేల ఐదువందల తొంభైయేడు మంది ఉన్నారు. అయితే 2022-23 విద్యాసంవత్సరం నాటికి ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థుల సంఖ్య తగ్గి ప్రైవేట్ రంగంలో పెరిగిపోయింది. సర్కారు బడుల కంటే ప్రైవేట్‌స్కూళ్లల్లో దాదాపు రెండు లక్షల మందికి పైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్లు తీసుకున్నారు. 2023-24 సంవత్సరంలో ప్రభుత్వ స్కూళ్లలో చేరేవారి సంఖ్య మరింత తగ్గిపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇరవైఆరు లక్షల ముప్పైఆరువేల ఆరువందల ముప్పైకి పరిమితం కాగా, ప్రైవేట్ బడుల్లో ముప్పైనాలుగు లక్షలకుపైగా ప్రవేశాలు పెరిగిపోయాయి. అంటే దాదాపు ప్రభుత్వ స్కూళ్ల కంటే ఏడు లక్షలకుపైగా ఎక్కువ మంది చేరారు. ఈయేడాది విద్యాసంవత్సరం కూడా అదే పరిస్థితి. ఇలాగే ప్రభుత్వరంగంలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ఆ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారిస్తుందో? ఎందుకు ఈ పరిస్థితి? కారకులు ఎవరు? కారణాలు ఏమిటి? అనేది అటు అధికార వర్గాలకు కానీ, పాలకుల కానీ తెలియందికాదు. మధ్యాహ్నభోజనం అందిస్తాం, పుస్తకాలు ఉచితంగా ఇస్తాం, బోధన ఫ్రీగా చేస్తామంటూ సకల విధాల ప్రాధేయపడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేందుకు ప్రయత్నం చేస్తున్నా భరించలేని ఫీజులు ప్రైవేట్ రంగంలో కట్టాల్సి వస్తున్నా అటువైపే మొగ్గు ఎందుకు చూపుతున్నారో పాలకులు ఆలోచించాలి. అంతే కాదు ప్రైవేట్ రంగంలో కంటే శిక్షణ పొందిన ఉన్నత చదువులు చదివిన ఎందరో ఉపాధ్యాయులు ప్రభుత్వ రంగంలో ఉన్నారు. ప్రభుత్వ పథకాలు ఆశయాలు కాగితాల వరకే బాగానే ఉంటున్నాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలే గుదిబండలా మారుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం వరకు పరిశీలించినా వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడం ప్రత్యేకంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా అందరికి విద్య అందించాలనే లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవజాతి అభ్యున్నతికివిద్య పునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పధ్నాలుగు యేళ్ల బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలనే కార్యక్రమాన్ని పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కనుమూసింది. ఇక డిపెప్, ఎపెప్ సర్వశిక్ష అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వరంగంలోని విద్యావ్యవస్థను ఇంతటి దారుణపరిస్థితుల్లోకి నెట్టడం ఏమాత్రం సమంజసం కాదు.

దుష్టులకు బలం హింస, రాజులకు రక్షించడమే బలం, గుణవంతులకు సహనమే బలం.



హెచ్ లాంగ్‌ఫెలో

నీ తోటి మనుషులతో నీవే ఎక్కువ తెలివైనవాడిగా, ఎక్కువ చదువుకున్న వాడిగా ఎప్పుడూ వ్యవహరించకు.



బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### కానరాని క్లోరినేషన్!

గత సంవత్సరం అక్టోబర్ నెలలో విజయనగరం జిల్లా, గుర్ల గ్రామంలో కలుషితనీరుతో అతిసార వ్యాధి విజృంభించి పలువురు గ్రామస్థులు ఆసుపత్రి పాలవడంతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాన్ని సందర్శించి రాష్ట్రంలో చెరువులు, నీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉంచుతామని, క్లోరినేషన్ నిర్దేశిత ప్రమాణాలతో క్రమం తప్పకుండా చేయిస్తామని చెప్పారు. అయినా, మూడు నెలలు గడిచినా పరిస్థితిలో మార్పు రాలేదు! ఇప్పటికీ గ్రామాల్లో చెరువుల్లో పసరు నీళ్లే ప్రజలకు దిక్కయ్యాయి! ఉపముఖ్యమంత్రి చెప్పినట్లు క్లోరినేషన్ జరగటం లేదు! ట్యాంకులు శుభ్రం చేయడం లేదు! ఆపైన ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు నదులు, కాలువలు, చెరువుల్లో చేరుతున్నాయి. ఉపముఖ్యమంత్రి పరిస్థితి తీవ్రత గుర్తించి తక్షణం తాగు నీటి సరఫరా వ్యవస్థపై దృష్టి సారించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### యువతలో నశిస్తున్న ఓపిక

జనవరి 26, 2025 తేదీన భారతదేశం 76వ రిపబ్లిక్ దినోత్సవం జరుపుకుంటున్నది. అంటే అనేక మేధావుల కృషి, శ్రమ,వివిధ దేశాలరాజ్యాంగాల పరిశీలనల ఫలితంగా భారత రాజ్యాంగం రాయబడింది. స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్‌డేలను లోపలున్నజాతీయ జెండాను, గాంధీగారి ఫోటోను బయటకుతీసి దుమ్ము దులిపి పొడవాటి స్తంభానికి కట్టి, ఎగురవేసి స్వీట్లు, హాట్లు తినేసి వచ్చేస్తున్నాం. పెద్దలు ఎవరయినా ఆ రోజు ప్రాముఖ్యతను వివరించి చెప్తారా అంటే అదీలేదు. పోనీ చెప్పాలని ఈ తరం వారికి తెలియాలని ఒకరిద్దరు ముందు కొస్తే వినేవారు కనుమరుగవుతున్నారు. ఈనాటి యువతలో ఓపిక నశిస్తోంది. క్రమశిక్షణ కరువవుతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఉచిత పథకాలకు అర్హత ఉండాలి

గ్రామసభలో గందరగోళంలో అయోమయంగా దామెరకుంట ప్రజలున్నారు. అప్లికేషన్ లిస్టు తయారీకే భారీగా ప్రజలు హాజరయ్యారు. సెలక్షన్ లిస్ట్ మాత్రం కాదు. ఉన్నత విద్యావంతులు ఆస్తిపారులు భూమికలిగి వారు కూడా మేము మాకు అర్హత ఉన్నది అంటే మేము సైతం అన్నట్లుగా పరేషాన్ అవుతున్నారు.

-సింగు. లక్ష్మీనారాయణ, భూపాలపల్లి

### ట్రంప్ స్పీడు ఇదేగా!

రెండోసారి అమెరికా అధ్యక్షునిగా ప్రమాణం చేసిన దోనాల్డ్ ట్రంప్ స్పీడుని ఏస్పీడో మీటర్లూ కొలవలేవు. పదవీ బాధ్యతలు తీసుకున్న క్షణమే టన్నులకొద్దీ నిర్ణయాలు చకచకా తీసుకున్నారు. కొన్ని ఎన్నికల్లో చెప్పినవీ, మరి కొన్ని అప్పటికప్పుడే చెప్పినవి. ఆయన సంతకాలతో దేశం లోపలా, బయటా షాకులే. అమెరికాను మళ్లీ ఘనతపొందిన దేశంగా చేస్తానంటూ ఆయన వస్తూనే డజన్ల కొద్దీ ఆదేశాలపై సంతకాలు చేశారు. అందులో గత ప్రభుత్వం ఇచ్చిన 78ఆదేశాల రద్దుతో మొదటిపద్దు మొదలెట్టారు. తర్వాత ముఖ్యమైన నిర్ణయం అమెరికాలో పుట్టిన వారికి ఆటోమేటిక్‌గా వర్తించే పౌరసత్వపు హక్కు రద్దు. తర్వాత ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి వైదొలగడం. పర్యావరణ రక్షణ బాధ్యత పూచీపడాల్సిన పారిస్‌ఒప్పందం నుండి తప్పుకోవడం.

-డా.డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపీ

### స్వయం ఉపాధికి రుణాలు

పేదరిక నిర్మూలనలో భాగంగా ఏపిప్రభుత్వం బిసిఈ బిసి కులాల్లో అర్హులకుస్వయం ఉపాధినిమిత్తం కొత్తరుణాన్ని లబ్ధిదారుల వాటాలేకుండా ఇవ్వనుంది. హెచ్చుశాతం ఉన్నబిసి కులాల్లో పిల్లలు ప్రతిభతోపాటు నిరుద్యోగులుగా ఉన్నారు. వీరికి కేంద్ర స్థాయిలో ఉద్యోగాల్లో రిజర్వేషన్ పెంచితే మంచిది. దీనికి ఎన్నో సుదీర్ఘ పోరాటాలు చేస్తున్నారు. ఉన్నత స్థాయి పోటీ పరీక్షలకు ఈ మధ్య ఏర్పాటు చేసిన కోచింగ్ సెంటర్లో బాగా శ్రమిస్తే ఫలితందక్కుతుంది. ఇంటిపోషణలో యజమానికి కొండంత మేలు, తద్వారా ఆర్థిక,సామాజిక అభివృద్ధి సాధ్యం. ఈ దిశలో రాష్ట్రప్రభుత్వాలు కేంద్రానికి నివేదికలతో వారి అవసరాలను, అభిప్రాయాలను ఇవ్వడం,పేదరిక నిర్మూలని చాలా వరకు సాధ్యం చేసే మహోన్నత కార్యక్రమ ఫలాలు ప్రజలకు త్వరగా అందించగలరు.

-బొల్లోజుమెఘనాథం విశాఖపట్నం

### సమన్వయంతో సమస్యకు పరిష్కారం

ఇటీవల ఇందిరమ్మ పేరుతో తీసుకొచ్చిన పథకాల ఉద్దేశం బాగానే ఉన్నప్పటికీ గ్రామసభలలో జరుగుతున్న పరిణామాలు విచారం కలిగిస్తున్నాయి. గ్రామసభలు ఆధిపత్యానికి వేదికలుగా మారుతున్నాయి. అయితే ప్రభుత్వ పథకాల కేటాయింపులో పారదర్శకత ఉండేలాచూడాలి. అంతమాత్రమేకాదు ఉద్యోగులు చేసిన సర్వేలో తప్పొప్పులు చెప్పి సంయమనంతో ఐక్యతగా ముందుకు సాగాలి. సంయమనం ఐక్యతతో ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బాలికా విద్యతోనే దేశ పురోగతి

**సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాటపడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి. కౌమారదశలో ఆడపిల్లలు,యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు, జీవిత వాస్తవాలను గురించి తెలుసుకోవాలి. వారు మంచి విద్య,పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం, వరకట్న నిషేధ చట్టం 2006వంటి చట్టాల గురించి తెలియచేయాలి.**



రామ కిష్టయ్య సంగన భట్ల

జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించబడుతుంది. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారు. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగికవేధింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది. సమాజంలో బాలికలుఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది. వాటిలో భాగమే జాతీయ బాలికా దినోత్సవం. 2008 నుంచీ దీన్ని ఏటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ,వాళ్ల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజున అవగాహన కల్పిస్తోంది. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక 'బేటీ బచావో బేటీ పడావో' స్కీం తెచ్చారు. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు. సమాజంలో మహిళల హోదాను ప్రోత్సహించటానికి జరుపుకుంటారు. బాలికలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొనే వివిధరకాల సాంఘిక వివక్ష, లైంగిక దోపిడీని నివారించడం అత్యవసరం. సమాజంలో మహిళల ప్రాధాన్యత, భాగస్వామ్యం గురించి అవగాహన పెంచడానికి, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు,వివిధ రాజకీయ, సామాజిక, స్వచ్ఛందసంస్థలు బాధ్యులు. సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ కోసం వివిధ కార్యక్రమాల ద్వారా వివరించడం జరుగుతుంది. బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవుతున్నది. ఇటీవల కాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది. చైనామొదలు అమెరికాతో సహా ఆధునికత వైపు అడుగులువేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిలపట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడల్సెంట్ స్టడీపేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాఫ్‌కిన్స్ బ్లూమ్ బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం చిన్న వయసులోనే ముద్ర పడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు



కీలకపాత్ర పోషిస్తున్నట్టు తేలింది. నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నోచర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడంలేదు. సమాజంలో అమ్మాయిలు, మహిళలకు రక్షణ కరవవుతున్నది. ఎంతో మంది ఆడపిల్లలు ఈలోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవుతున్నారు. ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణహత్యలు. గర్భస్త శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణ హత్యలు నివారణ కోసం 1994లోనే చట్టం తెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలు లేవు. దేశంలో నానాటికీ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతూ, ఇది ఇలాగే కొనసాగితే చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందనేది కాదనలేని వాస్తవం. ఇదేకాక ప్రపంచంలో జరుగుతున్న బాల్య వివాహాల్లో 40శాతంపైగా భారతదేశంలోనే జరుగుతున్నాయని ఇటీవలే యూనిసెఫ్ గణాంకాలను వెల్లడించింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది, ఇప్పటికీ అధిక రాష్ట్రాల్లో 40శాతానికి పైగా పదో తరగతి కంటే ముందే బడిమానివేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడంలేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారత దేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం వున్నారు. పంతొమ్మిది ఏళ్లు నిండకముందే దాంపత్య జీవితంలో అడుగుపెడుతున్నారు. బాలికల సంఖ్య41 శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ, అందుబాటులో పూర్తిస్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక విచక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణమించింది. పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికల సంఖ్య దేశంలో దాదాపు డెబ్బై శాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. మహిళా కార్మిక శక్తి, వారి ఆదాయం, అక్షరాస్యత స్థాయి, జననాల విషయం, తదితర అంశాల్లో అధమస్థాయిలోవున్న 20 దేశాల్లో మన దేశం ఒకటికావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషులకన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతిరంగంలో, చదువులో మొదలుకుని ఆటల దాకా రాణిస్తున్నారు. పురుషులతో పోటీ పడుతున్నారు. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియ చేయడమే కాకుండా, ఆ సమస్యలు పరిష్కరించబడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగపడుతున్నది. ఆడపిల్లలకి తప్పనిసరి అవసరమైన భద్రత, సాంకేతిక విజ్ఞానాన్ని సేవల్ని అందుబాటులో వుంచాలి. బాలికలను విద్యావంతులను చేసి, బాల్య వివాహాలు తగ్గించడంలో, విద్యను అభ్యసించిన బాలికలు అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందడంలో మార్గదర్శకంగా నిలవడం ద్వారా మహిళల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభై శాతంకి పైగా భారత్‌లోనే జరుగుతున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది. సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాటపడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి. కౌమారదశలో ఆడపిల్లలు,యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు, జీవిత వాస్తవాలను గురించి తెలుసుకోవాలి. వారు మంచి విద్య,పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం, వరకట్న నిషేధ చట్టం 2006వంటి చట్టాల గురించి తెలియచేయాలి. వారు సరైనహక్కులుపొంది జీవితంలో అన్నిసవాళ్లను ఎదురుకొని ముందుకు వెళ్లాలి. ●

# జీవన సరళిని మార్చిన శాస్త్రసాంకేతిక విప్లవం

బి. మధుపాళి

వ్యక్తులు, పౌర సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి నమోదు చేసుకోవడానికి విద్య అనే పదునైన సాధనం దోహదపడుతున్నది. విద్య మనందరి ప్రాథమిక హక్కు. "విద్య లేని వాడు వింత పశువు" అన్నారు పెద్దలు. నేడు అత్యాధునిక శాస్త్రసాంకేతికత అద్భుతాలను సృష్టిస్తూ భూగోళాన్ని కుగ్రామంగా మార్చి వేసింది. ప్రపంచంలోని 820 కోట్ల మానవాళి క్షణాల్లో స్మార్ట్‌ఫోన్ లేదా అంతర్జాల వేదికల్లో కలుసుకోగలుగుతున్నారు. కృత్రిమ మేధ లేదా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)"తో పాటు ఆటోమేషన్ వలయంలో చిక్కి నేటి ఆధునిక మానవుడు తనను తాను మైమరిచిపోతున్నాడు. ఆధునిక విద్య కొరవడిన వ్యక్తి మూగ, చెవిటి వాడిగా మిగిలిపోయే దుస్థితులు వచ్చాయి. ప్రజా సంక్షేమ వారధి విద్య మాత్రమే అని తేలిపోయింది. డబ్బుతో సాధించలేనివి విద్యతో సుసాధ్యం అవుతున్నాయి. విద్యావంతుల జనాభా కలిగిన దేశం అభివృద్ధి పథంలో వడివడిగా పయనిస్తున్నది. నాణ్యమైన విద్య కల్పించాల్సిన బాధ్యత ప్రధానంగా ప్రభుత్వాల పైన, తర్వాత ప్రైవేట్ సంస్థల పైన ఆధారపడుతున్నది. విద్య ద్వారా విషయపరిజ్ఞానం, వివేకం, నైపుణ్యాలు, జీవన విలువలు, సాధారణ జ్ఞానం అందుతాయి. ప్రజా సమస్యలకు చక్కటి పరిష్కారాలు, సరళ జీవన విధాన రీతులకు విద్య దోహదపడుతుంది. పేదరిక నిర్మూలన, లింగ సమానత్వం, అసమానతల తొలగింపు, సామాజిక సమ్మిళిత అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక ప్రగతి పరుగులు, కుటుంబ సంక్షేమం లాంటిప్రధాన ప్రయోజనాలు విద్య వల్ల ఒనగూడుతాయి. విద్య ప్రాముఖ్యతను సాధారణ ప్రజలకు వివరించడానికి, సమాజ చైతన్యానికి ప్రతియేటా 24 జనవరి రోజున ఐరాస నేతృత్వంలో 2019 నుంచి ప్రపంచ దేశాలు అంతర్జాతీయవిద్యా దినోత్సవం జరుపుకుంటున్నాయి. ఆటోమేషన్ ప్రపంచంలో మానవ గుర్తింపును సంరక్షించడం అనే అంశాన్ని తీసుకున్నారు. అత్యాధునిక ఏఐతో పాటు ఆటోమేషన్ రంగం



కలిసి మానవుడి జీవన సరళిని సమూలంగా మార్చి వేసే స్థాయి వచ్చింది. మనిషి కనుగొన్న ఏఐఆటోమేషన్ పరిజ్ఞానాలు మానవ గుర్తింపు లేదా హ్యుమన్ ఐడెంటిటీని ప్రశ్నార్థకం చేస్తున్నట్లు తోస్తున్నది. మానవ హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారాలతో ఐరాస సూచించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన సుసాధ్యం అవుతున్నది. ఇలా అత్యాధునిక విద్యతో మానవ ప్రగతి వాయు వేగంతో పరుగులు పెడుతున్నది. విద్య ప్రాధాన్యాలను అవగాహన పరచడం, యువత/బాలలకు నాణ్యమైన విద్యను అందించడం, సృజనకు పదును పెట్టడం, వినూత్న ఆవిష్కరణలకు పట్టం కట్టడం, సమాజ స్థితిగతులు/సవాళ్లను అధ్యయనం చేయడం, జీవనశైలిని మార్చడం, సామాజిక సంబంధాలను ప్రభావితం చేయడం, మన వ్యక్తిగత వివరాలను బహిర్గతం చేయడం, మనిషి ఆలోచనలను కట్టడి చేయడం, జ్ఞాపకశక్తిని పలుచబరచడం, సంక్లిష్ట సమస్యలకు సత్వర పరిష్కారాలు చూపడం లాంటిచర్చలను అంతర్జాతీయ విద్యా దినోత్సవ వేదికగా నిర్వహించాలి. మానవుడు అందించిన ఏఐ, కల్పన (అల్గారిథమ్స్) గణిత సాంకేతిక సూచనలతో పని చేస్తున్న టెక్నాలజీ, మానవ ఆలోచనలు, భావోద్వేగాలు, సృజన, వినూత్న ఆవిష్కరణలు, అవగాహనలను ఏ నాడు అధిగమించలేదని, మానవ గుర్తింపును లేదా మానవ చాతుర్యాలను మసకబార్చడం అసాధ్యమని తెలుసుకోవాలి. శాస్త్ర సాంకేతిక సృష్టి మనిషి ఇచ్చే ఆదేశాలమీద మాత్రమే ఆధారపడి ఉంటుందని తెలుసుకోవాలి. విద్యా వృక్షపు వేర్లుచేదుగా ఉన్నప్పటికీ అది అందించే పండ్లు మాత్రం తియ్యగాఉంటాయి. ప్రపంచ సానుకూల మార్పులకు సరైన విద్య అనే పదునైన ఉపకరణం మాత్రమే. విద్యలో పెట్టుబడికి అత్యధిక వడ్డీ చెల్లించబడుతుంది. అజ్ఞాన చీకట్లను చిదిమే ప్రకాశవంతమైన దివ్వె విద్య మాత్రమే. ఒక వ్యక్తి విద్యావంతుడు అయితే అనేక అపూర్వ అవకాశాలు ఆయన వెంట పడతాయి. ఇలాంటి అత్యంత శక్తివంతమైన విద్యను అందరూ సొంతం చేసుకొని, కుటుంబాలు, పౌర సమాజం, ప్రపంచ అభివృద్ధికి కృషి చేయాలని సవినయంగా కోరుకుందాం. విద్యను అందరికీ అందుబాటులో ఉంచుదాం. ●

# వ్యవసాయ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించలేరా?

తరిగోపుల నారాయణ స్వామి

భారతదేశంలో 60 శాతం పైబడి ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. కానీ భారతదేశాన్ని పాలిస్తున్న పాలకులు మాత్రం ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. అదే పారిశ్రామిక రంగాన్ని మాత్రం, అనేక ప్రోత్సాహకాలు ఇస్తూ ఆహ్వానిస్తున్నారు. పాలకులు పారిశ్రామికవేత్తలకు భారతదేశంలో వేలాది ఎకరాలు భూమిని కేటాయిస్తూ, విద్యుత్తు, నీరు వంటి మౌలిక వసతులు కల్పించినప్పటికీ, వారు ఏమాత్రం ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ఆ భూమిని పెట్టుబడిగా పెట్టి, వేలాది కోట్లు పారిశ్రామికవేత్తలు అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా సంపాదిస్తున్నారు. కానీ 60శాతం పైబడి ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగానికి మాత్రం పరిశ్రమ హోదా ఇవ్వడం లేదు. కోట్లాది ప్రజలకు ఆహార భద్రతను కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని పాలకులు ప్రోత్సహించకపోతే, భారతదేశంలో ఉపాధి అవకాశాలు కల్పించడం చాలా కష్టమవుతుంది. వ్యవసాయ రంగంలో ప్రధానమైన సమస్య, గిట్టుబాటు ధర కల్పించడం. రైతులకు పెట్టుబడి పోను అదనపు ఆదాయంకల్పించుట ప్రభుత్వ బాధ్యతగా భావించాలి. దీనికి ఒకటే మార్గం రైతులు పండించిన ఆహార ఉత్పత్తులు కచ్చితంగా ప్రభుత్వమే కొనాలి. అప్పుడే రైతుకు పెట్టుబడి పోను అదనపు ఆదాయం కల్పించి ప్రోత్సహించినట్లు అవుతుంది. ప్రభుత్వం ఆహార ధాన్యాలను తిరిగి వినియోదారునికి ఇవ్వడంలో ఒక స్థిరమైన ధరతో ఇవ్వాలి. రైతుకు చెల్లించినటువంటి అదనపు వ్యయం, ప్రభుత్వం సబ్సిడీగా భావించాలి. ఉచిత పథకాల రూపంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వాలు, రైతుకుసబ్సిడీ రూపంలో ఇవ్వడం తప్పేమీ కాదు. పైగా భారతదేశంలాంటి విశాలమైనటువంటి దేశంలో ఉపాధి అవకాశాలు మెరుగుగా ఉండాలంటే, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడమే ప్రధానమైన అంశం. ఈ రంగం ప్రధానంగా తుపానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తులతో పాటు అతివృష్టి,అనావృష్టి వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నది. వీటి నుంచి రక్షణ పొందడానికి ప్రభుత్వం కేవలం బీమారంగాన్ని మాత్రమే ప్రోత్సహిస్తున్నది. ఈరంగం వలన ఇలాంటి ప్రకృతి విపత్తు నుండి రైతాంగం పూర్తిగా కోలుకోలేదు. రైతుకు ఎలాంటి నష్టం జరగకుండా ఉండాలి అంటే పంట ద్వారా రైతుకు ఆదాయం రాని, రాకపోని అంతే ఆదాయం ప్రభుత్వం కల్పించాలి. అప్పుడు భారతదేశం సస్యశ్యామలంగా ఉంటుంది. అప్పుడే అనేకమంది ఈరంగంమీద ఆసక్తి చూపుతారు. ఈ రంగంలో పగలు రాత్రి, ఎండనక వాననక కష్టపడిన రైతు కన్నా దళారీలే అతి సులభంగా అధిక ఆదాయాన్ని పొందుతున్నారు. ఇది తీవ్రంగా పరిగణించవలసిన అంశం. రైతుల వద్ద వ్యాపారులు అనేకమైన, అక్రమార్గాలలో మోసం చేస్తున్నారు. వీరిమోసాల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇటీవలకాలంలోఅనంతపురం జిల్లాలో ఉరవకొండ ప్రాంతంలో కొంతమంది వ్యాపారస్తులు సాంకేతికతను ఉపయోగించి, రైతుల వద్ద బరువులలో భారీ మోసం చేసినట్టు బయటపడినది. అలాగే తేమశాతం ఆధారం చేసుకుని కూడా వ్యాపారస్తులు రైతుల ను మోసం చేస్తున్నారు. రైతుల బలహీనతలను ఆసరాగా చేసుకుని, కష్టపడిన రైతుకు తక్కువ ఆదాయాన్నిఇస్తూ, వారుమాత్రం బహిరంగ మార్కెట్లలో అధిక ఆదాయం పొందుతున్నారు. ఇలాంటి వాటి నుండి రైతాంగాన్ని రక్షించాలి అంటే రైతు పండించిన మొత్తంధాన్యాలను ప్రభుత్వం కొనడమే మార్గం. అప్పటివరకు రైతాంగాన్ని వ్యాపారస్తులు మోసం చేస్తూనే ఉంటారు. రైతన్నకి మరో ప్రధాన సమస్య, పంట చేతికి వచ్చినప్పుడు ధర లేకపోవడం, పంట వ్యాపారస్తుని చేతికి వెళ్లగానే, అధిక ధర పలకడం విచిత్రం. దీనికి పరిష్కారం ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ వీలైతే మండల కేంద్రాలలో కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో శీతల గిడ్డంగులను నిర్మించి, రైతాంగం పంటను అందులో భద్రపరచుకొనుటకు అవకాశం కల్పించాలి. ఆసక్తి ఉన్న రైతాంగం శీతల గిడ్డంగులను నిర్మించుకొనుటకు వీలుగా ప్రభుత్వం సబ్సిడీతో లోన్స్ సౌకర్యం కూడా కల్పించాలి. అప్పుడే రైతు పండించిన ధాన్యాన్ని అందులో నిల్వ ఉంచుకొని, తనకు గిట్టుబాటు అయ్యే సమయంలో పంటను అమ్ముకుంటాడు. ఈ రంగంలోఉన్నటువంటి కష్టాలను ఒకసారి మనం పరిశీలిస్తే, వ్యవసాయం చేస్తున్న యువతకు వివాహాలు కూడా కాలేదు. దీనికి కారణం ఆడపిల్లల తల్లిదండ్రులు ఈ రంగంలో ఉన్న యువతకు పిల్లను ఇచ్చివివాహం చేయకపోవడమే కారణం. ఈరంగం మీద ఎలాంటి భావన ఉన్నదో సమాజానికిమనం అర్థం చేసుకోవచ్చు. ఒక చిన్నపాటి దుకాణం నిర్వహిస్తున్న యువకుడికి ఆడపిల్లను ఇచ్చి వివాహం చేస్తున్నారే కానీ, అనేకమంది ఆకలి తీరుస్తున్న రైతన్న యువతకు ఆడపిల్లల ఇచ్చి వివాహం చేయడానికి వెనుకాడుతున్నారు అంటే,లోకం తీరు ఎంత విచిత్రంగా ఉన్నదో మనం అర్థం చేసుకోవచ్చు. అందుకే ప్రభుత్వం కచ్చితంగా వ్యవసాయ రంగానికి, పారిశ్రామిక హోదా ఇవ్వవలసిన ఆవశ్యకత ఉన్నది. అప్పుడే ఈ వ్యవస్థకు శోభిత చేకూరుతుంది. ఈ రంగం ద్వారా కూడా ప్రభుత్వం కొంతమందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. వేలాది ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలో భూమి ఉన్నది. ఆ భూమిని కొంతమంది వ్యక్తులకు లబ్ధి జరిగే పారిశ్రామిక రంగానికి కేటాయించకుండా, ప్రభుత్వమే ప్రజల ద్వారా ఆ భూమిలో వ్యవసాయం చేస్తే, అందులో కొంతమందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. అంతేకాకుండా, పండించిన ఆహారధాన్యాల వలన ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. శ్రమ వలన ప్రభుత్వం కొంతమందికి ఆదాయం ఇచ్చినట్లు అవుతుంది. ఇది ఉచితంగా ఇవ్వడం కన్నా అనేక రెట్లు శ్రమను గౌరవించి ఇచ్చినట్లుగా భావించవచ్చు. పాలకులు ఈవిధంగా విభిన్నంగా ఆలోచించి ఏదోఒక రూపంలో ప్రజలకు పని కల్పించి తత్‌ఫలితంగా ఆదాయాన్ని ఇవ్వవలెను. యూరోపియన్ దేశాలలో శ్రమద్వారా మాత్రమే ఆదాయం కల్పిస్తున్నారు .అందుచేత యూరోపియన్ దేశాలలో ఉచితం అనే మాటే వినిపించదు. ●

# గుంటూరు వార్త

## కార్మికుల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

-నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 23,ప్రభాతవార్త:** నగరపాలక సంస్థలో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థలో గురువారం జరిగిన నగరపాలక సంస్థ వివిధ విభాగాల విభాగాధిపతులతో జరిగిన సమావేశంలో ఆయన పలు అంశాలపై సూచనలు, సలహాలు చేశారు. నగరపాలక సంస్థ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యే గ్రీవెన్స్‌ను నిర్వహించారు. విభాగాల వారీగా కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రీవెన్స్ లో అందే అర్జీల, ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విభాగాధిపతులను ఆదేశించారు. కార్మికులు కూడా వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు.జీతాలు, ఇతర అలవెన్స్‌లు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలపై గ్రీవెన్స్ లో నేరుగా తమ దృష్టికి తేవాలన్నారు. అనంతరం గాంధీపార్క్ లో వర్క్‌బౌట్ స్పోర్టింగ్ పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ ని వర్క్‌బౌట్ స్పోర్టింగ్ కాకుండా ఔట్ సోర్సింగ్ లో టెండర్ పిలిచి, కనీస వేతనాలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అర్బన్ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న అవుట్‌సోర్సింగ్ మహిళా మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు నగరపాలక సంస్థ డిస్పెన్సరీలో విధులు కేటాయించాలని,పారిశుధ్య విభాగంలో ఔట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు ఇంచార్జి ఇన్‌స్పెక్టర్లుగా విధులు కేటాయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సీఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, విభాగ సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## పైపులైన్ల మరమ్మత్తులను యుద్ధప్రాతిపదిక పూర్తి చేయాలి

-నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు తూర్పు,కార్పోరేషన్ జనవరి 23,ప్రభాతవార్త:** తాగునీటి పైప్ లైన్లకు త్వరితగతిన మరమ్మత్తులు పూర్తి చేసి తాగునీటిని అందజేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసరావు ఇంజనీరింగ్ సిబ్బంది ఆదేశించారు. నగరంలోని మూడు వంతెనల వద్ద 700ఎంఎం డయా సిఐపైప్‌లైన్ మరమ్మత్తులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నిర్దేశించిన గడువు కన్నా ముందే పూర్తి చేసే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. పైప్‌లైన్ మరమ్మత్తు పనుల వల్ల నాజ్‌సెంటం "(ఎల్ఎల్ఆర్) రిజర్వాయర్ పరిధిలో పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి నీటిన అందిస్తామన్నారు. ఇక్కడ జరుగుతున్న పనులకు రైల్వే అధికారులను సమన్వయం చేసుకోవాని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట ఈఈ సుందరరామిరెడ్డి, డిఈఈ కళ్యాణరావు, ఏఈ మధు తదితరులున్నారు.



## శ్రీమద్రామాయణ నవాహజ్ఞానయజ్ఞం ప్రవచన ప్రవాహం ప్రారంభం

**గుంటూరు కల్చరల్,జనవరి 23,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై ముప్పవరపు వెంకట సింహాచలశాస్త్రి ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులైన కీశే ముప్పవరపు కేశవరావు శతజయంతిని పురస్కరించుకని 9రోజులపాటు శ్రీమద్రామాయణ ప్రవచన సప్తాహ యజ్ఞాన్ని గురువారం పండితుల వేదస్వస్తితో ప్రారంభమైంది.పలువురు పండితుల ప్రవచనములతో జరుగుతున్నాయి.

## జవాబుదారీతనం లేని అధికారులపై చర్యలు తీసుకుంటాం : ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,జనవరి23,ప్రభాతవార్త:** పంచాయతీ శాఖ అధికారులతో ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు గురువారం సమీక్ష, సమావేశం నిర్వహించారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఐదు మండలాలకు చెందిన ఎంపిడివోలు, ఈవోపీఆర్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా ప్రజాభివృద్ధికి సక్రమంగా వినియోగించాలని చెప్పారు. జవాబుదారీతనం లేకుండా విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో పని చేసి అభివృద్ధికి దోహదపడాలని చెప్పారు.



## ముగిసిన ఎడ్ల బండలాగు పోటీలు

**దుర్గి, జనవరి 23, ప్రభాతవార్త :** దుర్గిలో నిర్వహిసు _న్న తెలుగురాష్ట్రాల స్థాయి ఒంగోలుజాతి ఎడ్ల బండలాగు పోటీలు ముగిశాయి. గురువారం జరిగిన న్యాకేటగిరి ఎడ్ల బండలాగు పోటీలను మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి ప్రారంభించారు. బాపట్ల మండలం సంతమాగులూరుకు చెందిన వజ్రాల తేజశ్రీరెడ్డి ఎడ్లజత 5524.8 అడుగుల దూరం లాగి ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నాయి. గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం కొప్పురావురుకు చెందిన తోట శ్రీనివాసరావు ఎడ్లజత 5361 అడుగుల దూరం లాగి ద్వితీయస్థానాన్ని దక్కించుకోగా, పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఉయ్యందన గ్రామానికి సంపటం వీరబ్రహ్మానాయుడు ఎడ్లజత 5082.3 అడుగుల దూరం లాగి మూడవ స్థానాన్ని దక్కించుకున్నాయి. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం పెద్దగొట్టిపాడు గ్రామానికి చెందిన గరికపాటి లక్ష్మయ్యచౌదరి ఎడ్లజత 5000 అడుగుల దూరం లాగి నాల్గవ బహుమతిని, పల్నాడు జిల్లా శ్యావల్యాపురం శానంపూడి గ్రామానికి చెందిన అమృతపూడి కోటయ్యఎడ్లజత 4500అడుగుల దూరం లాగి ఐదవ స్థానాన్ని దక్కించుకోగా, ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం మర్రివేములకు చెందిన సిద్ధి మల్లీశ్వరి ఎడ్లజత 4282 అడుగుల దూరం లాగి 6వ స్థానాన్ని, తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా హనుమలకు చెందిన పిల్లి ప్రవీణ్‌కుమార్ యాదవ్ ఎడ్ల జత 3750 అడుగుల దూరం లాగి 7వ బహుమతిని దక్కించుకున్నాయి. విజేత ఎడ్లజత యజమానులకు నగదు బహుమతులను అందచేశారు. కటకం రామ్మోహన్‌రావు, గందె గోపాల్‌రావు పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలకు రిఫరీలుగా గూడ శ్రీనివాసరరావు, బండ్ల ప్రసాదలు వ్యవహరించారు.



## కోటి 76లక్షల విలువైన స్మగ్లింగ్ సిగరెట్లు స్వాధీనం

-కస్టమ్స్,సెంట్రల్‌ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి

**గుంటూరు విద్య,జనవరి 23,ప్రభాతవార్త :** విజయవాడ కస్టమ్స్ ప్రివెంటివ్ కమీషనరేట్ అధికారులు,గుంటూరు సెంట్రల్ జీఎస్టీ అధికారులు సంయుక్తంగా నిర్వహించి ఆపరేషన్‌లో విజయవాడలో భారీగా విదేశీ గుర్తులు కలిగిన స్మగ్లింగ్ సిగరెట్లు స్వాధీనం చేసుకున్నట్లు కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు.గురువారం ఆటోనగర్‌లోని కస్టమ్స ఏపి కార్యాలయంలో స్మగ్లింగ్ సిగరెట్ వివరాలను కమిషనర్ వెల్లడించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ విజయవాడ రామవరప్పాడు లోని ఓ గోడౌన్‌లో విదేశీ గుర్తులు కలిగిన ప్యారిస్ బ్రాండ్ సిగరెట్లు దాచి ఉన్నట్లు గుర్తించామన్నారు.ఇవి 88హెచ్‌డిపిఈ సంచుల్లో భద్రపరిచిఉన్నాయన్నారు. సిగరెట్ ప్యాకింగ్‌లపై ఎలాంటి హెచ్చరికలు లేవన్నారు.వీటిని పన్ను కట్టని నకిలీ బ్రాండెడ్ సిగరెట్లుగా గుర్తించి,మొత్తం 17లక్షల 60వేల సిగరెట్ స్టిక్‌లను స్వాదీనం పరచుకున్నామన్నారు.వీటి విలువ మార్కెట్‌లో కోటి 76లక్షలు ఉంటుందని కమీషనర్ తెలిపారు.

**సిగరెట్లు రవాణా చేస్తే అరెస్టు :** కస్టమ్స్ చట్టం 1962 ప్రకారం,110వ సెక్షన్ కింద సిగరెట్లు పట్టుకొనగా,ఈ సిగరెట్లు స్మగ్లింగ్ చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కమిషనర్ నరసింహారెడ్డి వివరించారు.ఇద్దరు వ్యక్తులను బుధవారం విశాఖపట్నంలోని ఆర్థిక నేరాల కోర్టులో హాజరు పరచగా అక్కడ ప్రత్యేక న్యాయమూర్తి ఇరువురికి రెండు వారాలు పాటు రిమాండ్ విధించినట్లు తెలిపారు.విదేశీ సిగరెట్లు అక్రమంగా దిగుమతి చేసుకున్నా,పన్ను చెలి ంచని స్వదేశీ సిగరెట్లు రవాణా చేసిన అరెస్టు తప్పదని కమీషనర్ హెచ్చరించారు.ఇలాంటి సిగరెట్లు కిళ్ళీ కొట్లలో అమ్మినా కూడా నేరమే అవుతుందని భారీ జరిమానాలు కూడా ఉంటాయని ఆయన స్పష్టంచేశారు.ఈ ఆర్థిక సంవత్సరంలో విజయవాడ కస్టమ్స్ కార్యాలయం 8కోట్ల 26లక్షల విలువైన 82లక్షల సిగరెట్ స్టిక్‌లను స్వాధీన పరచుకున్నట్లు కమీషనర్ తెలిపారు.



## నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాటం స్ఫూర్తిదాయకం

**గుంటూరు విద్య,జనవరి 23,ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య పోరాట వీరుడిగా,నాయకుడిగా, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడిగా,భారత జాతీయ సైన్యాధిపతిగా భారత స్వాతంత్ర్యం కోసం సుభాష్ చంద్రబోస్ పోరాటం చేసినతీరు స్ఫూర్తిదాయకమని ఎస్టీయు గుంటూరు జిల్లా పూర్వ అధ్యక్షులు గేరా మోహనరావు పేర్కొన్నారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగాశాఖ గ్రంధాలయంలో గ్రంధాలయ నిర్వాహకురాలు సుభాషిణి ఆధ్వర్యంలో నిర్వహించిన సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రయంలో గ్రంధాలయ నిర్వాహకురాలు పి.సుభాషిని,విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్, బోరుగడ్డ శాంసన్,గుగ్గిలం సాయిబాబు ,సురేష్,ఆనందరావు,మంజుల తదదితరులు పాల్గొన్నారు.



## అమృత యూనివర్సిటీ హాస్టల్లో ఉరివేసుకొని విద్యార్థి ఆత్మహత్య

**మంగళగిరి,జనవరి 23,ప్రభాతవార్త :** మంగళగిరి మండలం కురగల్లు అమృత యూనివర్సిటీ హాస్టల్ గదిలో ఓ విద్యార్థి ఉరి వేసుకొని ఆత్మహత్యకుపాల్పడ్డాడు.మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ళ వెంకట్ తెలిపిన వివరాలు మేరకు...తమిళనాడుకు చెందిన కెకె నవదేవ్ (22)కురగల్లు అమృత యూనివర్సిటీలో ఎంబిఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున నవదేవ్ హాస్టల్‌గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.సంఘటన ప్రాంతంలో విద్యార్థి నవదేవ్ ఆత్మహత్యకు పాల్పడే ముందు రాపిన సూసైడ్ లెటర్‌ను స్వాధీనం చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై వెంకట్ తెలిపారు.



## ఎస్ఆర్ఎం లోసిస్టమ్స్ ఇంజనీరింగ్ సమ్మిట్

**మంగళగిరి,జనవరి 23,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రెండు రోజులపాటు జరిగే సిస్టమ్స్ ఇంజనీరింగ్ సమ్మిట్ గురువారం ఉదయం ప్రారంభమైంది.వర్సిటీలోని అబ్దుల్ కలామ్ ఆడిటోరియం వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసిన వర్సిటీ విసి ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా సమ్మిట్‌ను ప్రారంభించారు.ఎఫ్తానిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రామకృష్ణ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఏపిఎస్ఆర్ఎం ఎస్టానిక్స్‌ల మధ్య ఎంవోయు జరిగింది.ఎస్ఆర్ఎం రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్,ఎప్రానిక్స రామకృష్ణలు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.బోయింగ్ కంపెనీ ఫెలో డాక్టర్ యోగానంద్ ఎంఒయు పత్రాలపై సంతకాలుచేశారు.కార్యక్రమంలో ఎస్ఆర్ఎం వర్సిటీ అసోసియేట్ డీన్ డాక్టర్ మహేశ్వర్ ద్వివేది,ఈసిఈ హెడ్ డాక్టర్ సునీత లు పాల్గొన్నారు.



## ఉత్కంఠ భరితంగా ప్రీమియర్ లీగ్-3 ఫైనల్ మ్యాచ్

**మంగళగిరి,జనవరి 23,ప్రభాతవార్త :** విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలోజరగుతున్న ప్రీమీమిర్ లీగ్ సిజన్3 పోటీల్లో గురువారం జిల్లా జట్టు విజేతగా నిలిచింది.గుంటూరు వర్సెస్ నెల్లూరు మధ్య ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గుంటూరు జట్టు 6వికెట్ల తేడాతో గెలుపొందింది.మొదట టిడిపి నాయకులు ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని జాతీయ గీతాలాపనతో ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు.గెలుపొందిన విజేతలకు భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు,ఏసిఏ కోశాధికారి దండమూడి శ్రీనివాస్,ఏసీఏ అపెక్స్ కమిటీ కౌన్సిల్ మెంబర్ దంతు గౌరు విష్ణుతేజ, సెల్ కంపెనీ యాజమాని రాఖీ గిల్,సక్కు గ్రూప్ అధినేత ధర్మతేజ,ఉషోదయ సంస్థ అధినేత యుగంధర్ ల చేతుల మీదుగా నగదు బహుమతులు,ట్రోఫీలు అందజేశారు.ఫైనల్ మ్యాచ్‌తో క్రికెట్ స్టేడియం సందడిగా మారింది.పోటలను తిలకించేందకు యువత,క్రీడాకారులు ,ప్రజలు,మహిళలు,కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యాయరు.కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కారొ ్పరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య,టిటిడి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి,రాష్ట్ర సివిల్ సప్లయస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారధి ఆరుద్ర భూలక్ష్మీ,మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్,కూటమి నాయకలు,కార్యకర్తలు,అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే మాధవి కార్యాలయలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**గుంటూరు క్రైమ్,జనవరి 23,ప్రభాతవార్త :** పశ్చిమ నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన మ్దిన వేడుకలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి తమిళనాడులోని అరుణాచల క్షేత్రంలో లోకేష్ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకలకు ఏపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్ ముఖ్యఅతిధిగా హాజరై,కేక్ కట్‌చేసి అభిమానులకు తినిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ....కార్యకర్తల సంక్షేమ నిధిని స్థాపించి,ఎంతోమంది కార్యకర్తల కుటుంబాల్ని ఆర్థికంగా ఆదుకొని,యువగళం పేరుతో వేలాది కి.మీ నడిచి,లక్షలాది మంది ప్రజల సమస్యలను విని,మంత్రి హోదాలో నేడు సమస్య పరిష్కారానికి నారా లోకేష్ ఎంతోకృషి చేశారని,నేడు ఆయన జన్మదినం అయినా కూడా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొని రావాలని,దావోస్ లో అనేక సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ,అనుక్షణం శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. డేగల ప్రభాకర్ మాట్లాడుతూ ....తెలుగువారి అభివృద్ధికి పురోభివృద్ధికి బాటలువేసే చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్న లోకేష్ కి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మద్దిరాల మ్యాని,కనపర్తి శ్రీనివాస్,కసుకుర్తి హనుమంతరావు,అబ్దుల్ రహీం,కొమ్మినేని కోటేశ్వరరావు,వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్,తెలుకుట్ల హనుమాయమ్మ,దాసరి జ్యోతి,యాకోబు,చంద్రగిరి బాబు,పోపూరి నరేంద్ర,లాల్ వజీర్,కొల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరి

**తాడేపల్లి,జనవరి 23,ప్రభాతవార్త :** స్థానిక పారిశుద్య సమస్యల పరిష్కార చర్యల్లో భాగంగా నగరపాలకసంస్థ కమీషనర్ అలీంభాషా గురువారం ఉదయం 5గంటల నుండి తాడేపల్లి నందలి ఉండవల్లి 1,2సచివాలయాల పరిధిలో నగర పాలకసంస్థ అధికారులతో కలసి పర్యటించారు.ఉండవల్లి గ్రామంలోని నగర పాలక సంస్థ తాగునీటి సరఫరా పంప్ హౌస్‌ను పరిశీలించి నీటి సరఫరా వేళలు,ఫిల్టరింగ్,మోటార్ల పనితీరు తదితర అంశాలను గురించి అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఇంజనీరింగ్ సిబ్బంది,టౌన్ ప్లానింగ్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## చిగురు ఆశ్రమంలో అన్నదానం


**తాడేపల్లి,జనవరి 23,ప్రభాతవార్త :** చిగురు ఆశ్రమంలో మంగళగిరి ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఐటి,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ సందర్భంగా టిడిపి తెలుగు యువత నాయకులు కొల్లి సురేష్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.తొలుత కేక్ కటింగ్ చేసి అనంతరం పిల్లలకు పండ్లు,పుస్తకాలు పంపిణీ చేశారు.అనాథ పిల్లలతోపాటు పార్టీనేతలు కార్యకర్తలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర అగ్రిమిషన్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి,జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కళ్ళం రాజశేఖర్ రెడ్డి,తాడేపలి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు,మాజీ మండల అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్‌లతోపాటు పలువురు పార్టీ జిల్లా నియోజకవర్గ మండల నేతలు పాల్గన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకేష్ చేసిన గుర్తు చేస్తూ రాబోయే తరాల్లో మంగళగిరి నియోజకవర్గం తో పాటు రాష్ట్ర దశ దిశ మారుస్తారన్నారు.



## తెదేపాను అధికారంలోకి తెచ్చిన ఘనత నారా లోకేష్‌దే

-జడ్పీ ఛైర్‌పర్సన్ డాక్టర్ కత్తెర హెన్రీ క్రిస్టినీ

**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 23,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు విశేషంగా కృషి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ కత్తెర హెన్రీ క్రిస్టీనా అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఐటి విద్యాశాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ వేలాది కిలోమీటర్లు పాదయాత్ర చేసిన నా రా లోకేష్‌బాబు ప్రజల సమస్యలను దగ్గర నుంచి చూశారన్నారు. యువగళం పాద యాత్రలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. యువగళం ద్వారా కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారన్నారు. టిడిపి సభ్యత్వాలను కోటికిపైగా చేయించడంలో నారా లోకేష్ పాత్ర ఎంతో ఉందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శికత్తెర సురేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు విదేశాల్లో పర్యటించి పెట్టుబడులను తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి పనిచేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఏసి కళాశాల్లో ముగిసిన నాక్ బృందం సందర్శన

**గుంటూరు విద్య,జనవరి 23,ప్రభాతవార్త :** జనవరి 22,23తేదీల్లో నాక్ బృందం డాక్టర్ అమిత్ మిట్టల్ చైర్‌పర్సన్,డాక్టర్ ద్విజన్ శర్మ, మెంబర్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రమోద్ పబ్రేకర్ మెంబర్‌ఆధ్వర్యంలో ఆంధ్రక్రైస్తవ కళాశాలను సందర్శించి వివిధ అంశాలను పరిశీలించారు.22వ తారీఖున ప్రిన్సిపాల్ డాక్టర్ కొమ్మాలపాటి మోజస్ మరియు ఐక్యూ ఏసి సమన్వయకర్త డాక్టర్ పిఎం వినయతేజ వివిధ అంశాలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేయడం జరిగింది.తర్వాత అన్ని డిపార్ట్‌మెంట్ లను సందర్శించి వివిధ అంశాలను పరిశీలించడం జరిగింది విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు మరియుపూర్వ విద్యార్థులతో సమావేశం నిర్వహించి వారి నుండి కళాశాల పురోగతిని తెలుసుకున్నారు.రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డాక్టర్ కళావతి తో సమావేశమై కళాశాల గురించి చర్చించడం జరిగింది.కళాశాల యాజమాన్యం కరస్పాండెంట్ డాక్టర్ కె.ఎఫ్.పరదేశీ బాబు ట్రెజరర్ కె.మోజస్ ఆర్నాల్డ్ తో కళాశాల యొక్క తదుపరి కార్యక్రమాలపై ఏ విధంగా ముందుకు వెళవలెనని మరియు రాబోయే ఐదు సంవత్సరాల్లో కళాశాల అభివృద్ధికి అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించడం జరిగింది.సాయంత్రం విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించినారు.23వ తారీఖున ఎన్‌సిసి ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కేరియర్ గైడెన్స్ సెల్ మరియు వివిధ విభాగాలను సందర్శించారు.సాయంత్రం కళాశాల్లోని టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందతో ఎగ్జిట్ మీటింగ్ నిర్వహించి వారి రిపోర్టును నాక్ వారికి సబ్మిట్ చేయడం జరిగింది.సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొమ్మాలపాటి మోజెస్ ఐక్యూ ఏసి సమన్వయకర్త డాక్టర్ పి.ఎం.వినయ్ తేజ,నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎజ్రా విజయ్ శేఖర్,వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ప్రీతం ప్రకాష్ డాక్టర్ విజయ్‌కుమార్,డాక్టర్ ఎంఎస్ శ్రీధర్ పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా నాక్ ప్రిపరేషన్‌లో భాగంగా సహకరించిన అందరూ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందికి మరియు మేనేజ్‌మెంట్ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## ఆర్‌విఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లో సెమినార్

**గుంటూరు విద్య,జనవరి 23,ప్రభాతవార్త :** కాలుష్య నివారణలో విద్యార్థులు సాంకేతికతతో కూడిన వినూత్న ఆలోచనలు చేసి ప్రభుత్వ కార్యక్రమాలకు తోడ్పాటు అందించాలని ఆంధ్రప్రదేశ్‌పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు గుంటూరు,పలా ్నడు జిల్లాల రీజనల్ ఆఫీసర్ ఎండి. నజీనా బేగం పేర్కొన్నారు.స్థానిక చౌడవరంలోని ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో ఐఐసిహెచ్ఈ స్టూడెంట్స్ చాప్టర్ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ యాస్పెక్ట్స్ అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా వచ్చి,అనేక రకాల కాలుష్యాల నివారణలో భాగంగా వివిధ దేశాలు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అవలంబిస్తున్న పద్ధతులను వివరించి,ఎలక్ట్రానిక్స్ మరియు ప్లాస్టిక్స్ వ్యర్థ పదార్థాలను శుద్ధిచేసి కాలుష్య హాని కలగకుండా ఉండే విధంవగా రిసైక్లింగ్ పద్ధతిలో వసు ్తవులను పునరి ్మంచడంలో విద్యార్థులు ప్రయోగాత్మకంగా విజయాలు సాధించే దిశగా వినూత్న ఆలోచనలు చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్,కళాశాల అకడమిక్ అండ్ అర్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర,కళాశాల ఇంజనీరింగ్ విభాగ ఇన్‌చార్జ్,విభాగాధిపతి డాక్టర్ కె.రమేష్ చంద్ర,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా హిందూ హృదయ సామ్రాట్ బాలఠాక్రే 99వ జయంతి వేడుకలు

**గుంటూరు క్రైమ్,జనవరి 23,ప్రభాతవార్త :** శివసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలఠాక్రే 99వ జన్మదిన కార్యక్రమాలు శివసేన రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు ఆధ్వర్యంలోపట్టణంలో బాలఠాక్రే అభిమానులు,హిందూ ధార్మిక పరిషత్ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.బాలఠాక్రే జయంతి వేడుకల్లో భాగంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజనం,ప్రభుత్వ ఆస్పత్రిల్లో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వినోదుల నరసింహారావు మాట్లాడుతూ హిందువుగా జీవించు-హిందువునని గర్వించు అనే నినాదంతో దేశంలో యువకులందరూ హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని,హిందూ వ్యతిరేక రాజకీయ శక్తులను ఓటు బ్యాంక్‌తో ఓడించాలని పిలుపునిచ్చారు.బాలఠాక్రే జయంతి జనవరి 23న జాతీయ ఐచ్చిక సెలవుదినంగా ప్రకటించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్‌చేశారు.కార్యక్రమంలో అభిమానులు బాలఠాక్రే అయినటువంటి కోటేశ్వరరావు బాదం వెంకటేశ్వర్‌రెడ్డి,రాజశేఖర్ తదితరులు,హిందూ ధార్మిక పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## గుంటూరులో ఘరానా మోసగాడు అరెస్టు

**గుంటూరు క్రైమ్,జనవరి 23,ప్రభాతవార్త :** గుంటూరులో ఘరానా మోసగాడిని అరెస్టు సంఘటన గురువారం జరిగింది.స్థానిక అరండల్‌పేట పోలీస్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ వీరాస్వామి నిందితుడ్ని హాజరు పరచి వివరాలను వెల్లడించారు.పెదకూరపాడు గ్రామానికి చెందిన పమిడిపల్లి అనిల్‌కుమార్ అనే అతను గుంటూరులో ఒక కళాశాల్లో చదువుకొని,హైదరాబాద్‌కు చెందిన అమ్మాయిని వివాహం చేసుకున్నా డు. తర్వాత ఉద్యోగరీత్యా కెమికల్ ఫ్యాక్టరీలో ఉద్యోగం చేసూ _ జీవనాన్ని కొనసాగిస్తూ తద్వారా వచ్చేడబ్బులు సరిపోక చెడు వ్యసనాలకు బానిసై ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో తాను ఉద్యోగం చేసు _న్న ఎన్ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీలో కెమికల్ అండ్ రీసైక్లింగ్ వేస్టేజ్‌లో డబ్బు పెట్టుబడిగా పెడితే ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని మోసపూరిత మాటలు చెప్పి నమ్మబలికి సుమారు రూ.15కోట్లు వసూలు చేసి తప్పించుకు తిరుగుతుండగా ఫిర్యాదు మేరకు గుంటూరు అరండల్‌పేట పోలీసులు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు,డిఎస్పీ అరవింద్,సిఐ వీరాస్వామి తన సిబ్బందితో కలసి ముద్దాయిని అరెస్టు చేశారు.ముద్దాయిని పట్టుకొనుటకు తన ప్రతిభను కనబరిచిన అరండల్‌పేట పోలీసులకు ఎస్పీ సతీష్‌కుమార్ రివార్డులు అందజేశారు.



**ఒరిజినల్ దస్తావేజులు పోయినవి**

గుంటూరు జిల్లా పొన్నూరు మండలం, మాచవరం గ్రామ కాపురస్తులు లేటు కన్నెగంటి శ్రీనివాస్ గారి కుమారుడు కన్నెగంటి సాయి కిరణ్ తన తాలూకు, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, శిరిగిరిపురం గ్రామ పంచాయతీ, గంగారం గ్రామము తాలూకు సర్వే నెం.83 రు దాఖలా ప్లాటు నెం.5 తాలూకు 203 చ.గ.లు ఖాళీ నివేశన స్థలము ఆస్తి తాలూకు విక్రయ దస్తావేజు (రంగారెడ్డి జిల్లా నందలి, మహేశ్వరం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో 1వ పుస్తకం, ద.నెం. 3045/2009) ది. 24-12-2024 ఫోటోస్టాట్ కాపీలు కొరకు వెళ్ళగా మాచవరం గ్రామం నందలి పోయినది. ఎవరికైనా దొరికిన యెడల అందజేయగలరు. చిరునామా: కె.సాయికిరణ్, సెల్: 9703763370.

# ప్రజల సమస్యల స్వీకరణకు నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్ : పల్నాడు కలెక్టరు

**నరసరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త :** ప్రజల సమస్యలు స్వీకరించేందుకు జిల్లా, మండల స్థాయి అధికారులు నియోజకవర్గ స్థాయిలో గ్రీవెన్స్ ను నెలలో రెండు రోజులు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ పి ఆరుణ్‌బాబు అన్నారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో గడిచిన ఆరు నెలల కాలంలో జిల్లా అభివృద్ధికి తీసుకున్న చర్యల గురించి వివరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెలలో ఒక వారం జిల్లా కేంద్రంలో, మరో వారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించటం జరుగుతుందన్నారు. ఫిర్యాదులసమస్య పరిష్కారానికి సంబంధించి ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్‌ను, ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేసామన్నారు. ఆర్జీలు పూర్తి చేసేందుకు కలెక్టరేట్‌లో ఉచితంగా ప్రత్యేక సిబ్బంది సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పాఠశాలలోఉన్న తరగతుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల కేటాయింపు చేసే విధానానికి వచ్చే ఏడాది అమలు చేస్తామన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణతశాతం పెంచేందుకు లక్ష్యసాధన పేరుతో స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తామన్నారు. అర్హులకు మాత్రమే ఫించన్‌లు ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రతి నెల 99.4శాతం వరకు ఫించన్ అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో రీ సర్వే పూర్తి స్థాయిలో జరుగుతుందన్నారు. సాగర్‌లో విమా నాశ్రయం ఏర్పాటు పై స్టడీ కొనసాగుతుందన్నారు. రైతులకు



డ్రోన్లు ఏప్రిల్ ఒకటి నుండి జిల్లాలో 40వరకు అందిస్తామన్నారు. హాస్టల్లో కనీస వసతులు ఏర్పాటు లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి ఆరుణ్‌బాబు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, డిఆర్‌వో మురళి పాల్గొన్నారు.

# పెదవడ్లపూడి శివాలయం సెంటర్లో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

**మంగళగిరి, జనవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి మండలంపెద్దవడ్లపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శివాలయం సెంటర్లో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వమించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్, మాదల రమేష్‌బాబు, యేళ్ళ శివరామయ్య, కంచర్ల బద్రి, షేక్ బాజీ షాయిద్, వెంకటేష్, బొర్రా శ్రీకాంత్, అన్నే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా విద్యా,ఐటి శాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**వినుకొండ, జనవరి23, ప్రభాతవార్త:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి. రాష్ట్ర విద్యా, ఐటిశాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు వినుకొండ పట్టణంలోని తెదేపా కారా ్యలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొన్నారు. పార్టీ కారా ్యలయంలో కేక్ కట్ చేసి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండలంలోని విఠంరాజుపల్లి బదిరుల పాఠశాల



నందు విద్యార్థుల మధ్య లోకేష్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ చేశారు. విద్యార్థులకు ప్రత్యేక విందు బోజనం ఏర్పాటు చేసి పుస్తకాలు పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని ప్రధాన కూడళ్ళ వద్ద అన్నదానం అల్పాహారం పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.వీ, మక్కెనలు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న యువతనేత మంత్రి లోకేష్‌బాబుకు ప్రజల అండదండలు పుష్కలంగా ఉన్నాయన్నారు. పిన్న వయస్సులోనే రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. గత వైకాపా రాక్షస పాలన అంతంలో ప్రజలు, యువతను చైతన్యవంతులను చేయడంలో యువగళం రథసారధి లోకేష్ కీలకంగా వహించారన్నారు. లోకేష్‌బాబు ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయ ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగు యువత నాయకులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట, జనవరి23, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ పౌరుషం, పట్టుదల, చంద్రబాబు రాజకీయ చతురతతో రాష్ట్ర మంత్రి నారా లోకేస్ ముందుకు సాగుతున్నారని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి



పుల్లారావు అన్నారు. గురువారం రాష్ట్ర ఐటి, విద్యాశాఖా మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 42వ జన్మదినోత్సవ సందర్బంగా పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీమంత్రి వర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో లోకేష్ మాస్కులు ధరించి బారీ బైక్‌ర్యాలి నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి స్వయంగా బుల్లెట్ వాహనాన్ని నడుపుతూ కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ ర్యాలి నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను ప్రత్తిపాటి కట్‌చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆరాధ్యదైవం స్వర్గీయ ఎన్టీఆర్ రాజకీయ చతురత, చంద్రబాబు నాయుడు గుణగణాలు పుణికిపుచ్చుకున్న యువనేత నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని, సర్వమత ప్రార్ధనలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2024 ఎన్నికలలో కూటమి పార్టీలు ప్రభంజనం సృష్టించి 93శాతం సీట్లు సాధించడం వెనుక యువగళం పాదయాత్ర ప్రభావం ఎంతో ఉందని అన్నారు. టిడిపి సభ్యత్వాలు కోటి దాటటం వెనుక మంత్రి నారా లోకేష్ కృషి ఎంతో ఉందని కొనియాడారు. దావోస్ వేదికగా ప్రపంచంలోని పెట్టుబడిదారులను ఆకర్షిస్తూ, రాష్ట్రాభివృద్ధికోసం, యువత కోసం లోకేష్ పనిచేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, షేక్ కరిముల్లా, మురకొండ మల్లిబాబు, గట్టినేని రమేష్, తోట బ్రహ్మాస్వాములు షేక్ నజీరున్నీసా బేగం, జరపల మోతీబాయి, రాష్ట్ర మహిళా ప్రదాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, మిరియాల రత్నకుమారి, అమరా రమాదేవి, పోపూరి లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంఛార్జి మంత్రిని కలిసిన ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఇంఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడఅరవిందబాబు కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర పండుగా హోద ఉన్న కోటప్పకొండ వద్ద శివరాత్రికి నిర్వహించేతిరునాళ్ళ మహోత్సావానికి ప్రభుత్వం నుండి విడుదల కావాల్సిన నిధులు వేగంగా మంజూరు, విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఈ నెల 29,30 తేదిలలో కోటప్పకొండ పై నిర్వహించే



త్రికోటేశ్వరస్వామి తిరునాళ్ళ సమీక్ష సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానం పలికారు. స్వామి వారి లడ్డుప్రసాదం, శేషవస్త్రాలు అందించి మంత్రిని సత్కారించారు. తమ ప్రతిపాదనలపై సానుకూలంగాఇంఛార్జి మంత్రి స్పందించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. ఆలయ ఇవో చంద్రశేఖర్ తో పాటుటిడిపి నాయకులు వాసిరెడ్డి రవి, కనుమూరి లక్ష్మి, పులిమి రామిరెడ్డి, అత్తలూరి సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశానికి లోకేష్ ఒక శక్తి: డా॥ బసివిరెడ్డి

**విజయపురిసౌత్, జనవరి 23 ప్రభాతవార్త:** లోకేష్ ఒక శక్తిగా తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన యువతనేత అని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ నీలపు బసివిరెడ్డి అన్నారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి, యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు విజయపురిసౌత్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో తెలుగుదేశం జెండా వద్ద వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు బసివిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా నడిచే యువతరం నేత లోకేష్ అని



అన్నారు. యువగళం పాదయాత్ర చేసి యువతకు దిక్సూచీగా, కార్యకర్తలకు భరోసాగా నిలిచారన్నారు. రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కోటి మందితో పార్టీ సభ్యత్వ నమోదు చేసి రాజకీయ చరిత్రను తిరగరాశారన్నారు. రూ.5 లక్షల ప్రమాద బీమాతో పార్టీ సభ్యుల సంక్షేమానికి నూతన ఒరవడి తెచ్చారన్నారు. మంత్రిగా లోకేష్ చేస్తున్న కృషిని పలువురు నేతలు కొనియాడారు. అనంతరం కేకు కట్ చేసి శుభాకాక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనరు నేరేటి వీరాస్వామి, బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, సత్తిబాబు, కోటయ్య, బాలస్వామి, పవన్, మత్స్యకారుల ప్రెసిడెంట్ అప్పరాజు, వైస్ ప్రెసిడెంట్ నరసింహులు, రాంచంద్, రాహుల్, చరణ్, పండు, నూకరాజు, ఊరే మార్క్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి

**వినుకొండ, జనవరి23, ప్రభాతవార్త:** నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర స్వయంసేవక సంఘ్ నాయకులు స్థానిక బోసుబొమ్మ సెంటర్ నందు గల సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా ఆర్‌ఎస్‌ఎస్ గుంటూరు విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ కొత్తమాసు రవి పాల్గొని దేశానికి బోస్ చేసిన సేవ గొప్పతనం గూర్చి కొనియాడారు.



కార్యక్రమంలో ఇ. మల్లికార్జున, జి. కాశి, ఐ. రామారావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగలూరులో ఉచిత పశు వైద్య శిబిరం

**ఈపూరు, జనవరి23, ప్రభాతవార్త:** పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అంగలూరు గ్రామంలో ఉచిత పశు వైద్యశిబిరం గురువారం నిర్వహించారు. పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి పాల్గొని పాడి రైతులనుద్దేశించి మాట్లాడారు. ఈపూరు, బొల్లాపల్లి పశు వైద్యశాల పరిధిలోని గ్రామాల్లో ఈ నెల 30వ తేది వరకు పశు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని



తెలిపారు. ఈ శిబిరాల నందు చూడి పరీక్షలు ఎదరాని పవ్వులకు చికిత్స, గొర్రెలకు మేకలకు, దూడలకు ఎద్దులకు, గేదెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

# 17 మిలటరీ మద్యం బాటిళ్ళు స్వాధీనం

**నిజాంపట్నం, జనవరి 23, ప్రభాతవార్త:** నిబంధనలకు విరుద్దంగా, అక్రమంగా మిలటరీ మద్యం బాటిళ్ళను విక్రయిస్తున్న ఇరువురిని అదుపులోకి తీసుకున్నామని ఎపిఇఎస్ బి వెంకటేశ్వరావు, నగరం ప్రాంత సిఐ శ్రీరాంప్రసాద్, ఇఎస్‌టిఎఫ్ ఎస్ఐ శ్రీనివాసరావులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ అందిన సమాచారం మేరకు నిజాంపట్నం మండలంలో దాడులు నిర్వహించామని తెలిపారు. రెండు చోట్ల మిలటరీ మద్యం



బాటిళ్ళు విక్రయిస్తుండగా ఇరువుని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 17 మిలటరీ మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మిలటరీ మద్యం బాటిళ్ళు విక్రయింటం నేరమన్నారు. అక్రమంగా మద్యం విక్రయించినా నేరమన్నారు. ఈ దాడులలో కానిస్టేబుల్ పి శ్రీనివాసరెడ్డి, కె వెంకటరమణ, ఎస్ పెద్దయ్య, వాసుదేవరెడ్డి, గోపికృష్ణ, స్టేషన్ డ్రైవర్ పాల్గొన్నారని తెలిపారు.

# రికవరీ సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత

**నూజెండ్ల, జనవరి23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నూజెండ్ల గ్రామానికి చెందిన ఒగిబోయిన బ్రహ్మం, మారెళ్ళ శ్రీనివాసరెడ్డి, ముత్తినేని వెంకట నారాయణలు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను విచారణ అనంతరం రికవరీ చేసి ఐనవోలు ఎస్ఐ బి.వి కృష్ణారావు బాధితులకు అప్పగించారు. ఈ నెలలో సుమారు 7 ఫోన్లు



రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే

**నరసరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త :** అమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అభినందించారు. జిల్లాలో ఎన్నో సంవత్సరాల నుండి అట్లూరి విజయకుమార్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలలో తనను భాగస్వామిని చేసారని తెలిపారు. పేదలకు అవసరమైన సహాయం చేయటం నిజమైన మానవత్వంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. విజయకుమార్



మాట్లాడుతూ తమ ఫౌండేషన్‌కు సంబంధించి విడుదల చేసిన సేవా కార్యక్రమాల క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ గనొరేలతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అవిష్కరించటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చదలవాడ అదిత్య, నాయకులు డా.రాంప్రసాద్, జాహ్నవి, శ్రీనివాస్, పూనూరి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

**గురజాల, జనవరి 23 ప్రభాతవార్త:** పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారసుడిగా గడిచిన ఐదేళ్లలో పార్టీ కష్టకాలంలో యువగళం పేరుతో



రాష్ట్రమంతటా పాదయాత్ర చేసి కూటమి గెలుపులో లోకేష్ కీలకపాత్ర పోషించారన్నారు. లోకేష్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ కన్వీనర్ పోటు నాగేశ్వరరావు, కౌన్సిలర్ బొల్లయ్య, శరమాల హనుమంతురావు, కత్తి చలమరాజు, మక్కెన శ్రీను, ఆకుల పిచ్చయ్యగుప్త, తిరుమల ప్రభాకర్, షేక్ నజీమూన్, శివనాగేంద్రం, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు నూజెండ్ల సర్వసభ్య సమావేశం

**నూజెండ్ల, జనవరి23, ప్రభాతవార్త:** నేడు మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని గురువారం ఎంపిడివో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని తెలియజేశారు.

# గొట్టిముక్కలలో డ్రోన్ నిఘా

**గురజాల, జనవరి 23 ప్రభాతవార్త:** మండలంలోని గొట్టిముక్కలను గురువారం డీఎస్పీ జగదీష్ పరిశీలించారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు డ్రోన్ నిఘా నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను డ్రోన్ ద్వారా పరిశీలించారు. గ్రామంలో



నాటుసారా, పేకాటను నిరోధించేందుకు డ్రోన్ నిఘా నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆవుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో రూ.8.74కోట్లతో ఒహెచ్ఎస్ఆర్‌ల నిర్మాణం

**రేపల్లె(నిజాంపట్నం), జనవరి 23, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించాలనే లక్ష్యంతో జల్‌జీవన్ మిషన్



పథకంద్వారా నియోజకవర్గంలో రూ.8కోట్ల73 లక్షల50వేలతో ఒహెచ్ఎస్ఆర్‌లు నిర్మించనున్నామని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో ఒహెచ్ఎస్ఆర్‌ల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటుమెరక మాదిగపల్లి, తుమ్మల పంచాయితీ బొందలగరువు, మోళ్ళగుంట పంచాయితీ అంబేద్కర్ కాలనీ, కట్టవలలో నిర్మాణం చేపడుతున్నామని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపశ్చిమడెల్టా ప్రాజెక్ట్‌కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, అధికారులు, కూటమి ప్రతినిధులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్బంగా పట్టణంలో జంతువధ, మాంసవిక్రయం నిషేదించడమైనది

## -మునిసిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు



**చిలకలూరిపేట, జనవరి23, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గణతంత్ర దినోత్సవం సందర్బంగా ఈనెల26వ తేది ఆదివారం పట్టణంలో జంతువధ, మాంసవిక్రయాలను నిషేదించడమైనదని మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు గురువారం తెలిపారు. కావున మాంసం వ్యాపారస్థులు, చికెన్ స్టాల్స్ వారు, చేపల వ్యాపారస్థులు, హోటల్స్, రెస్టారెంట్లు వారు మంస విక్రయాలను నిలిపివేయవలసినదిగా ఆదేశించారు. ఇందుకు భిన్నంగా వ్యవహరించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడుతుందని ఆయన తెలియచేశారు. అనంతరం మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు గుడిసే ఏసురత్నం మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తాళ్లూరి బాబూరావు, చెరుకుపల్లి నిర్మల, సుభాని, మున్సిపల్ యూనియన్ నాయకులు చెంచయ్య, అంజయ్య, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# గాయత్రీ దీప మహాయజ్ఞానికి ఏర్పాట్లు పూర్తి

**పొన్నూరు, జనవరి 23, ప్రభాతవార్త:** పట్టణంలోని సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 25,26తేదీలలో



జరిగే గాయత్రీ దీప మహా యజ్ఞానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గాయత్రీ పరివార్ పొన్నూరుశాఖ నిర్వాహకులు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో పొన్నూరు, పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై గాయత్రీమాత అనుగ్రహం పొందాలని వారు కోరారు. 25వ తేదీన ఉదయం 8గంటలకు కలశ శోభాయాత్ర, సాయంత్రం ఆరు గంటలకు 2400ల దీపాలతో దీప మహాజ్ఞం జరుగుతాయన్నారు. 26వ తేదీన ఉదయం 7గంటలకు గోపూజా కార్యక్రమం, 8గంటలకు గాయత్రీ మహాయజ్ఞం, సంస్కారాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార ్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండు రోజులు జరిగే ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని నిర్వాహకులు కోరారు.

# ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**నిజాంపట్నం, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్ళేందుకు రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్, రియల్‌టైమ్ గవర్నెన్స్‌ల శాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అనితరసాధ్యమని జడ్‌పిటిసి సభ్యుడు నర్రా



సుబ్బయ్య అన్నారు. గురువారం స్థానిక జడ్‌పిటిసి కార్యాలయంలో ఆయన మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల శాఖ అధ్యక్షుడు మైలా నరేష్‌యాదవ్, గంగరాజు, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# నిడమానూరు ధనలక్ష్మీ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, జనవరి23, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన నిడమానూరి ధనలక్ష్మి గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ వారి నివాసానికి వెళ్లి ధనలక్ష్మీ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె భర్త చిట్టిబాబును, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని



తెలిపారు. రాజశేఖర్‌తో పాటు నిడమానూరి హనుమంతురావు, రవిచంద్ర, తిరుపతయ్య, గణేష్‌లు పాల్గొని నివాళులు అర్పించారు.

# దళితవాడలోని సమస్యలను పరిష్కరించాలి

## -కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు

**కొల్లిపర, జనవరి 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దళితవాడకు స్మశాన స్థలాన్ని కేటాయించాలని, డ్రైనేజి వ్యవస్థను నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన కొల్లిపర దళితవాడను ఆయన సందర్శించి



పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దళితులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నట్లు సర్వే బృందం గుర్తించారు. ఈ దళితవాడలో సుమారు రెండు వేల కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నారన్నారు. వీరికి స్మశానస్థలం చాలక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. స్మశానానికి స్థలం కొనుగోలుకు నిధులు మంజూరయ్యాయని చెప్తున్నారే కానీ ఆచరణలో అడుగు ముందుకు పడడం లేదన్నారు. గ్రామంలో ప్రధాన రహదారి తప్ప అంతర్గత రహదారుల్లో డ్రైనేజి వ్యవస్థ లేక దుర్గంధంతో బ్రతుకు జీవుడా అంటూ గడుపుతున్నారన్నారు. కొత్త కాలనీలో కూడా డ్రైనేజి వ్యవస్థ లేక అవస్థలు పడుతున్నారన్నారు. 400మంది భవన నిర్మాణ పనులకు వెళ్తున్నప్పటికీ వారికి ఇంత వరకు భవన నిర్మాణ కార్మికుల కార్డులను కూడా మంజూరు చేయకపోవడం చాలా బాధకరమన్నారు. ఉపాధి హామీ పథకం కూలి కూడా రోజుకు రూ.150నుండి రూ.200మాత్రమే పడుతుందన్నారు. దీంతో దళితులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు దళితుల కాలనీల్లో పర్యటించి వారి సమస్యలను పరిష్కరించాలని, ఆయా కాలనీల్లో మౌళిక వసతులు కల్పించాలని అప్పారావు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.భావనారాయణ, మలకా శివసాంబిరెడ్డి, కోట శేఖర్ , దొప్పలపూడి రమేష , జె.పవన్, పి.దిలీప్, పి.రవిచంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు


**పొన్నూరు, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంపిణీ చేశారు. రానున్న కాలంలో నారా లోకేష్ మంచి పదువులను అలంకరించాలని, కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉండే విధంగా ఆలోచన చేయాలని, కార్యకర్తల బాగు కోసం ప్రత్యేకమైన కార్యక్రమాలను రూపొందించాలని పలువురు కోరారు. ఈ



కార్యక్రమంలో మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, ఆకుల సాంబశివరావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, దాసరి విజయ్‌కుమార్, ఎద్దు సోంబాబు, కత్తుల రవికిరణ్ తదితరులున్నారు.

# మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

**నరసరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి భక్తులు లక్ష రూపాయల విరాళం అందించారు. గురువారం ఆలయ ఇవో నలబోతు మాధవిదేవి మాట్లాడుతూ నరసరావుపేటకు చెందిన నాగిరెడ్డి వీరనారాయణరెడ్డి-ఈశ్వరమ్మ దంపతులు అమ్మవారి ఆలయం కోసం విరాళం అందచేయటం జరిగిందన్నారు. వారి కుమారులు మధు వెట్ మెడికల్స్‌లో ఈ మొత్తం చెక్కు



రూపంలో ఆలయానికి అందించారని పేర్కొన్నారు. దాతలు, భక్తులు అందించే నగదుకుపన్ను మినహాయింపు ఉంటుందని ఆలయ ఇవో నలబోతు మాధవిదేవి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అభివృద్ధి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట రోటరిక్లబ్ అధికార పర్యటనలో పాల్గొన్న రోటరి జిల్లా గవర్నర్ కె శరత్‌చౌదరి



**చిలకలూరిపేట, జనవరి23, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరిక్లబ్‌ను రోటరి 3150 జిల్లా గవర్నర్ కాట్రగడ్డ శరత్‌చౌదరి అధికార పర్యటనలో బాగంగా క్లబ్ చేపట్టిన పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. తొలుత పట్టణంలోని రిజిష్టార్ కార్యాలయం సమీపంలో ఉన్న సుభాస్ చంద్రబోస్ విగ్రహానికి ఆయన జయంతిని పురస్కరించుకొని రోటరి గవర్నర్ కె శతర్‌చౌదరి, రోటరిక్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులను ఉద్దేశించి రోటరి గవర్నర్ చంద్రబోస్ గురించి వివరించారు. అనంతరం రోటరి కమ్యూనిటీ హాల్‌లో బాపూజి వృద్ధాశ్రమానికి నిత్యావసర వస్తువులను ఆయన పంపిణీ చేశారు. అదేవిధంగా రోటరి మాజీఅధ్యక్షుడు తియ్యగూర కోటిరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న రోటరి మినరల్ వాటర్‌ప్లాంట్‌ను కూడా రోటరి గవర్నర్ పరిశీలించారు.అనంతరం మండలంలోని మురికిపూడి జిల్లా పరిషత్ పాఠశాలలో పర్యావరణ సంరక్షణలో బాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఉప్పుమాగులూరి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చిలకలూరిపేట రోటరిక్లబ్,పండరీపురం రోటరిక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన టాయిలెట్‌బ్లాక్ మరియు హ్యాండ్‌వాష్ సముదాయాన్ని రోటరి గవర్నర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరి అసిస్టెంట్ గవర్నర్ కొల్లా శ్రీనివాసరావు, డిప్యూటి గవర్నర్ శివరంజని,చిలకలూరిపేట రోటరిక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆళ్ల వేమనరెడ్డి, ఉప్పుటూరి ప్రసాద్, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ హరిదాసుల శ్రీనివాసరావు, క్లబ్ డైరెక్టర్లు తోటకూర వెంకటనారాయణ, ముత్తినేని వెంకటేశ్వర్లు, కాపు వెంకట్రావు, చిలుకూరి శ్రీనివాస్, గల్లా సాంబశివరావు, దండా గోపి, డాక్టర్ కందుల రంగారావు, కొల్లా శివప్రసాద్, వడ్లమూడి మహేష్, తొట్టెంపూడి వెంకటేశ్వరరావు, టి అంజిరెడ్డి, కందిమళ్ల అంజిబాబు, ఆలేటి ప్రసాదరావు,మానం శ్రీనివాసరావు, పఠాన్ ముక్తార్ అహ్మద్,కటకం ప్రసాద్, రోటరిక్లబ్ పండరీపురం సభ్యులు పాల్గొన్నారు.

## బానిసత్వ విముక్తికి యుద్ధమే శరణ్యమని నమ్మిన నేతాజీ

### -కాంగ్రెస్ పార్టీ నాయకుడు బేతంచర్ల

**చిలకలూరిపేటటౌన్, జనవరి23, ప్రభాతవార్త:** బానిసత్వ విముక్తికి యుద్ధమే శరణ్యమని నమ్మిన వ్యక్తి నేతాజీ అని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్



బేతంచర్ల రామకోటేశ్వరరావు అన్నారు. విజ్ఞాపనలు, వినతిపత్రాలు, ప్రార్థనలు బ్రిటీష్ పాలకుల మనసుని కరిగించలేవు, కదిలించలేవని, ఆయుధం మాత్రమే ఈ దేశాన్నుంచి వారిని పారద్రోలగలదు అనే విశ్వాసంతో ఆయుధం చేపట్టి అజాద్ హిండ్‌ఫౌజ్‌ను స్థాపించి దేశస్వాతంత్ర్య పోరాటంలో నూతన దశ,దిశ చూపించిన ఆదర్శ నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ సమన్వయకర్త యం రాధాకృష్ణ, పార్టీ నాయకులు గోవిందు శంకర శ్రీనివాసన్, షేక్ నసిరుద్దీన్, షేక్ ఖాజాబుడే, యం శ్రీనివాసరావు, పి రాజు, అంజిరెడ్డి, స్వప్నకుమార్, ఆర్ వెంకట సుబ్బారావు, కె రాజ, పి అంతర్వేది, ముజీబ్, జె శ్రీనివాసరావు, షేక్ ఫారూక్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## నరసింహునికి దేశం తమ్ముళ్ళు ప్రత్యేకపూజలు

**మంగళగిరి,జనవరి 23,ప్రభాతవార్త :** స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టిడిపి జిల్లా పద్మశాలి సాధికార సమితి సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో మంత్రి లోకేష్,ఆయన కుటుంబ సభ్యుల పేరు మీద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య,టిటిడి పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి,సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారధి హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. దేశంలోనే ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు ఉంచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకురావాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు.కార్యక్రమంలో మంగళగిరి పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు,సంక బాలాజీ గుప్తా,గాజుల శ్రీనివాసరావు,ఆకురాతి లక్ష్మణ్,బాపనపల్లి శివరామ్,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోటు పుస్తకాలు,వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**మంగళగిరి,జనవరి 23,ప్రభాతవార్త :** పట్టణంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా టిడిపి



పద్మశాలి సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో గురువారం పూజలు,వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.తొలుత శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంత్రి లోకేష్,ఆయన కుటుంబ సభ్యుల పేరు మీద పూజల అనంతరం సేవా కార్యక్రమాలు ప్రారంభించారు.పాతమంగళగిరి జి.ఇ.ఓ. స్కూల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ కిట్లను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా టిడిపి పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి హాజరై నోటు పుస్తకాలు,స్టేషనరీ కిట్లను పంపిణీ చేశారు.అనంతరం స్థానిక శ్రీకృష్ణ చైతన్య వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు,పండ్లు పంపిణీ చేశారు.నాయకులు,దాత జొన్నాదుల బాలకృష్ణ చేతుల మీదుగా వృద్ధులకు దుప్పట్లు,పండ్లు పంపిణీ చేశారు.ఆయా కార్యక్రమాల్లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ,పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు,జంజనం వెంకట సుబ్బారావు,ఆకురాతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోలి సాంబశివరావు మృతికి నివాళి

**మంగళగిరి,జనవరి 23,ప్రభాతవార్త :** పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మరియు పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోలి సాంబశివరావు ఆకస్మిక గుండెపోటుతో బుధవారం రాత్రి మరణించడం తమని కలచివేసిందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ షేక్ సలీం విచారం వ్యక్తంచేశారు. సాంబశివరావు మరణ వార్త తెలిసి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిలక విజయ్‌కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి పార్టీ ఆఫీస్ ఇన్‌ఛార్జ్ బిళ్ళ సునీల్ కుమార్ రాష్ట్ర చేనేత కాంగ్రెస్ చైర్మన్ రామనాధం పూర్ణచంద్రరావు లు సలీంతో కలిసి సాంబశివరావు మృతదేహానికి పూలమాలలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ సాంబశివరావు మృతి పార్టీకి తీరని లోటని, ఊహ తెలిసిన నాటి నుండి కాంగ్రెస్ కార్యకర్తగా మంగళగిరిలో పనిచేసేవారని గుర్తుచేశారు.మృతికి సంతాపం తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని స్థానిక నాయకులతో కలిసి తెలియజేశారు.



## తెగుళ్ళను తట్టుకోగలిగే రకాలను వాడాలి

### -లాం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మోహన్‌రెడ్డి

**పొన్నూరు, జనవరి 23,ప్రభాతవార్త:** రైతులు తెగుళ్ళను తట్టుకోగలిగే రకాలైన విత్తనాలను వాడాలని లాం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి.మోహన్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని మినుకురుదు గ్రామంలో మినుము పైరులో పల్లాకు తెగులు తట్టుకునే రకాల గురించి శాస్త్రవేత్త రైతులకు వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్‌జి-904, ఎల్‌బిజి-932 మినుము రకాలు పల్లాకు తెగుళ్ళను సమర్థవంతంగా తట్టుకోగలుగుతాయన్నారు. ఈ రకాలను



సాగుచేసిన తర్వాత మంచి విత్తనం తీసుకొని మూడు సీజన్లు కూడా వీటిని వాడుకోవచ్చన్నారు. గుంటూరు పాలిష్ అనే రైతు తెలియజేసిన మినుము రకంలో పల్లాకు తెగులు ఉధృతిని గమనించడం జరిగిందన్నారు, రైతులకు పల్లాకు తెగులు సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.హరిసర్వోత్తమరావు, డాక్టర్ పి.కిషోర్‌వర్మ, మండల వ్యవసాయాధికారి దేగల వెంకటరావు, రైతు సేవా కేంద్రం సిబ్బంది సుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామ సీమల అభివృద్ధే కూటమి సర్కార్ ధ్యేయం

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, జనవరి 23,ప్రభాతవార్త:** గ్రామ సీమల అభివృద్ధే కూటమి సర్కార్ ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామంలో, కాలనీలోని పలు సీసీ రోడ్లుకు గురువారం ఎమ్మెల్యే నరే ంద్రకుమార్ ప్రారంభోత్స



వాలు నిర్వహించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.6.50లక్షల నిధులతో 132.4మీటర్ల సీసీ రోడ్లను నిర్మించారు. వీటిని ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిని కోరుకునే ప్రభుత్వం ఒక్క టిడిపి మాత్రమేనన్నారు. నియోజకవర్గంలో నాడు టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఆ తర్వాత వచ్చిన వైకాపా చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. గత వైకాపా పాలనలో పాలన అంతా కుంటుపడిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ డిఇ ఎంఎన్ఎస్ ప్రసాద్, ఎఈ డి.మదన్‌మోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనీల్, మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్,నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, దొప్పలపూడి వాసు, దొప్పలపూడి రాజా తదితరులున్నారు.

**పూర్వ విద్యార్థులు విద్యాభివృద్ధికి సహకరించాలి: ఎమ్మెల్యే ధూళిపాళ్ళ**

పూర్వవిద్యార్థులు ప్రభుత్వంతోపాటు విద్యాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కోరారు. మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు గదులు శిధిలావస్థకు చేరడంతో వాటిని ఆధునీకరించారు. పూర్వవిద్యార్థులు, గ్రామస్తులు చందాల రూపంలో వసూలు చేసిన రూ.18.18లక్షలతో ఆరు తరగతి గదులను ఆధునీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల పూర్వ విద్యార్థులు దొప్పలపూడి పాఠశాల పూర్వవిద్యార్థులను ఆదర్శంగా తీసుకొని పాఠశాలల బలోపేతానికి, విద్యారంగాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సమాజంలో అసమానతలు తొలగాలంటే తప్పని సరిగా చదువు అవసరమ్మన్నారు. కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలలు తీవ్రంగా నష్టపోవడంతోపాటు ఆదరణకు నోచుకోలేదన్నారు. నాడు-నేడు పథకం వైకాపా నాయకులు ఏటిఎంగా పనిచేసిందన్నారు. నాడు-నేడు పనులన్నీ బూటకమే నన్నారు. పూర్వవిద్యార్థులు స్పందించిన తీరుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేసినవారిని దుశ్శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి


### -ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు



**పొన్నూరు, జనవరి 23,ప్రభాతవార్త:** గత ప్రభుత్వం విస్మరించిన భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు అన్నారు. అనారోగ్య కారణాలతో మృతి చెందిన నిడుబ్రోలు నార్త్ క్యాబిన్ పేటకు చెందిన కొలవకొల్లు వెంకటేష్(30)మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గత ప్రభుత్వం చనిపోయిన వారికి కూడా ఆర్థిక సహాయం చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికులను ఆదుకొంటామని హామీ ఇచ్చినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. చనిపోయిన కలవకొల్లు వెంకటేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వెంకటేష్ కుటుంబానికి కార్మికులంతా కలిసి రూ.20వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మిక్కిలి జాన్, ఆంజనేయులు, దాస్, శరత్‌బాబు, ఖన్న, రామయ్య తదితరులున్నారు.

## షిర్డి సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జనవరి23,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలోగల షిర్డి సాయినాధుని మందిరంనందు గురువారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆలయ కమిటి చైర్మన్ చల్లా విజయ్‌కుమార్ ప్రత్తిపాటిని సత్కరించి దేవాలయంలో జరుతుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, నెల్లూరి సదాశివరావు,పావులూరి రాధాకృష్ణమూర్తి, ఆరె మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.




## రోటరి ఉచిత వైద్యశాలకు రూ1.20 లక్షల విలువచేసే మందులను గవర్నర్ చేతులమీదుగా అందచేసిన ముత్తినేని వెంకటేశ్వర్లు

**చిలకలూరిపేట,జనవరి23,ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో రోటరి కమ్యూనిటి హాల్‌లో నిర్వహిస్తున్న ఉచిత వైద్యశాలకు గురువారం రోటరిక్లబ్ మాజీ అధ్యక్షుడు ముత్తినేని వెంకటేశ్వర్లు రూ 1,20వేలు విలువచేసే మందులను అందచేశారు. వీటిని రోటరిక్లబ్ అధికారపర్యటనకు విచ్చేసిన రోటరి 3150 జిల్లా గవర్నర్ కె శరత్ చౌదరి చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా పేదలకు ఉపయోగపడే విధంగా వైద్యశాలను నిరంతరంగా నిర్వహిస్తున్న రోటరిక్లబ్ సభ్యులను గవర్నర్ అభినందించారు. అదేవిధంగా భారీ మొత్తంలో మందులను ఉచితంగా అందచేసిన రోటరి మాజీ అధ్యక్షుడు ముత్తినేని వెంకటేశ్వర్లును గవర్నర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరి వైద్యశాల వైద్యులు డాక్టర్ కందుల రంగారావు, రోటరిక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆళ్ల వేమనరెడ్డి, ఉప్పుటూరి ప్రసాద్, డైరక్టర్లు హరిదాసుల శ్రీనివాసరావు, చిలూకూరి శ్రీనివాస్, తోటకూర వెంకటనారాయణ, తొట్టెంపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పారి స్కూల్ ఆఫ్ బిజినెస్ కు సృజనాత్మక అవార్డు

**మంగళగిరి,జనవరి 23,ప్రభాతవార్త :** బిజినెస్ మేనేజ్‌మెంట్ ఎడు ్యకేషన్‌లో సృజనాత్మక పద్దతులు పాటిస్తున్న ఎస్ఆర్ఎం వర్సిటీలోని పారి స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు జాతీయస్థాయిలో ఉత్తమ బిజినెస్ స్కూల్ అవార్డు లభించింది.ఈనెల 18న బెంగళూరులో జరిగిన మేగజైన్ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం యూనివరి టీ కమ్యూనికేషన్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా,పారి స్కూల్ డైరెక్టర్ ధర్మతేజలే నిర్వాహకుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.ఏపి ఎస్ఆర్ఎం యూనివరి టీ ప్రాంగణంలో 3ఏళ్ళ క్రితం ప్రారంభమైన పారి బిజినెస్ స్కూల్ ఎంబిఏ,బిబిఏ కోర్సుల నిర్వహణలో నూతన ఒరవడిని అవలంభిస్తుంది.కేరీర్ 360వెబ్ సైట్ ఇండియాస్ బెస్ట్ బిజినెస్ స్కూల్‌గాను గుర్తించింది.ప్రపంచస్థాయి విద్యాభోధనతోపాటు ఉత్తమ ప్రమాణాలను కైవశం చేసుకోవడంలో పారి బిజినెస్ స్కూల్ ప్రతిభను కనబర్చింది.దీన్ని గుర్తించిన అకడమి క్ ఇన్‌సైట్స్ మేగజేన్ 2024ఏడాదికి గాను బెస్ట్ బిజినెస్ స్కూల్‌గా ఎంపిక చేసి అవార్డును ప్రకటించింది,యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్,వైస్ చాన్సలర్ డాక్టర్ మనోజ్‌కుమార్ ఆరోరాలు పారి స్కూల్ డీన్ డాక్టర్ భరద్వాజ్‌ను అభినందించారు.



## భారత దేశ కీర్తి కిరిటాల్లో నేతాజి ఒకరు

**కర్లపాలెం, జనవరి23, ప్రభాతవార్త:** భారతదేశం యొక్క కీర్తి కిరిటాల్లో నేతాజి సుభాష్ చంద్రబోస్ ఒకరు అని కర్లపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసురావు తెలిపారు.గురువారం నేతాజి సుభాష్ చంద్రబోస్ యొక్క జయంతి వేడుకలను ఆ పాఠశాలలో నిర్మించారు.ఈ సందర్భంగా ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి భారతదేశం యొక్క స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహానుబావుల్లో నేతాజి ఒకరు అన్నారు. ఈ సందర్భంగా పోలీస్‌రావు మాట్లాడుతూ బాల్యము నుంచి విద్యార్థులు దేశభక్తిని పెంపోందించడానికి నేతాజీ ఒక అదర్శం అన్నారు.ఈకార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాద్యాయులు ఎం.ఇందుమతి,డిఎల్ ప్రసన్నలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలోని 15వార్డు డ్రైన్‌ల్లో పేరుకుపోతున్న వ్యర్థాలు

**రొంపిచర్ల, జనవరి 23 ప్రభాతవార్త :** పట్టణంలోని 15వ వార్డు పరిధిలో ఉన్న వరవకట్టలో ఉన్న డ్రైన్లులో చెత్త చెదారం పేరుకుపోతుంది.గత మూడు నెలల నుండి డ్రైన్లులో సిల్ట్ తొలిగించటం లేదని ఎంహెచ్‌పిఎస్ నాయకులు మస్తాన్‌వలి గురువారం తెలిపారు. వ్యర్థలు ఉండటం వలన నివాసితులు ముక్కుమూసుకుని జీవనం సాగిస్తున్నారు. ఎన్ని మార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటంలేదన్నారు. పురపాలక సంఘం ప్రక్కనే ఉన్న అధికారులకు తమ ప్రాంతాన్ని పట్టించుకునే సమయం లేదని మస్తాన్‌వలి విమర్శించారు. ఒక వైపు ఎమ్మెల్యేస్వయంగా పారిశుధ్యం పై పోరాటం చేస్తున్నారని తెలిపారు. వారి ఆశయానికి అధికారులు తగిన సహాకారం ఇవ్వాలని మస్తాన్‌వలి కోరారు.

## రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడపటమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**దుర్గి, జనవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడపటమే ప్రభుత్వ ధ్యేయమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం దుర్గిలో



జరిగిన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని స్థానిక కూటమి నాయకులతో కలసి జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లోకేష్ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడన్నారు. విద్యావ్యవస్థలో లోకేష్ తెచ్చిన మార్పులు విద్యార్థుల భవితవ్యానికి దిక్సూచిగా మారాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు తేవటమే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకులు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌బాబు అని అన్నారు. ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్న యువ నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాసాయి శంకర్, టిడిపి నాయకులు లింగా రమేష్, మేకల దాసు, మాగులూరి నారయ య్య, ధారా రాఘవరావు, సూరె వెంకటేశ్వర్లు, ఆకుల చెన్నయ్య, సింగు నాగేశ్వరరావు, కటకం రామమోహన్‌రావు, జక్కా రమేష్, జనసేన నాయకులు పులిహరి, రుద్రాల రవి, తోటకూర శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, ఆకుల రామలక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ రక్షణ చట్టాన్ని అక్రమంగా బిసీలపై ప్రయోగించడం అన్యాయం : కేశన శంకరరావు

**మంగళగిరి,జనవరి 23,ప్రభాతవార్త :** అణగారిన వర్గాలకు చెందిన బిసి,ఎసీ ్స,ఎస్టీ మైనార్టీలు అన్నదమ్ములా ్ల కలసి మెలసి అన్యోన్యంగా ఉండి,తమ హక్కులపరిరక్షణకు, అంతిమంగా రాజ్యాధికార సాధనకోసం కృషిచేయాల్సిన తరుణంలో ఎసీ ్స,ఎస్టీ,రక్షణ చట్టాన్ని దుర్వినియోగ పరిచేలా అక్రమంగా వెనుకబడిన తరగతులకు చెందిన బిసి,మైనార్టీ కులలా వారిపై ప్రయోగించడం అన్యాయం అంటూ ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ఆవేదన వ్యక్తంచేశారు.అందుకు డిసెంబర్ 25న





క్రిస మ్‌స్ పండుగ రోజున గుంటూరు జిల్లా పొన్నూరుమండలం మాచవరం గ్రామానికి చెదిన ఎస్సీకులానికి చెందిన రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవలను గురించి ఉదాహరించారు."అదే రోజున బాధిత కుటుంబానికి చెందిన వారు పొన్నూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి కేసుపెట్టి వెళ్ళడమైంది.కానీ ముద్దాయిలైన కుటుంబం బారు,మరుసటి రోజు 26వ తేదిన అదేగ్రామానికి చెందినవారి సంబంధీకులైన న్యాయవాదితో కలసి పొన్నూరు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళి దెబ్బలు లేకపోయినా ఉన్నటు ్లగా సర్టిఫికేట్ ఇవ్వమని ప్రభుత్వ డాక్టర్ ఫిరోజ్‌పై ఒత్తిడి చేస్తు రోగులను భయాందోళనలకు గురయ్యేలా లాయర్ ప్రకాశరావు పెద్దపెద్దగా కేకలు వేయడంతో డాక్టర్ ఫిరోజ్ సిఐకి ఫోన్ చేశారు.బందోబసు ్త డ్యూటీలో ఉన్న సిఐ స్థానిక ఎస్సైని పంపడం జరిగింది.సా ్థనిక ఎస్సై కూడా సదరు లాయర్ తనను గురించి గొప్పగా చెప్పుకుంటూ పెద్దపెద్దగా కేకలేయడంతో పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్ళాడం అయింది.పిఎస్‌లో కూడా వాస్తవాలను న్యాయబద్దంగా మాట్లాడుతున్న ముగ్గుఉ కానిస్టేబుళ్ళను ఎస్సైని బెదరిస్తూ ,ఎస్సీ ఎస్టీ రక్షణ చట్టం మీ మీద పెడతామని బెదిరించగా ఎస్సై ఎస్టీ కులం వాడు కావడం మగ్గురు కానిస్టేబుల్స్ బిసి యాదవ కులానికి చెందినవారు కావడతో ఆ ఆస్త్రాన్ని ప్రయోగించలేదు.లాయర్ ఎస్సై,ముగు ్గరు కానిస్టేబుల్స్ పై మాములు కేసుపెట్టారు.

## ఇంటిగ్రేటేడ్ స్కూల్‌లో ఉచిత కంటి వైద్యశిబిరం

**నరసరావుపేట టౌన్, జనవరి 23 ప్రభాతవార్త :** ఎంవి రెడ్డి కంటి వైద్యశాల, మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం గురువారం నిర్వహించారు. నరసరావుపేట 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్ సత్యశ్రీ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి వైద్యశాల డైరెక్టర్ డాక్టర్ లఘింశెట్టి సృజన అధ్యక్షత వహించారు. స్థానిక ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. మొత్తం 165మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించటం జరిగిందన్నారు. చిన్నారుల సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. సమయానికి నిద్రపోవాలన్నారు. సెల్‌ఫోన్, టీవి స్క్రీన్‌లకు దూరంగా ఉండాలని డాక్టర సృజన కోరారు. కార్యక్రమానికి విజయవంతం చేసిన వారికి ఎంవిరెడ్డి వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ ఎంవి వివేకానందరెడ్డి అభినందనలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ ఏపివి ఇందిరా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**నరసరావుపేట టౌన్, జనవరి 23 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఆజాద్‌హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్



జయంతి వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వతంత్ర భారతావనిసాధన దిశగా సాహోసోపిత అడుగులు వారు వేసారని తెలిపారు. నేషనల్ ఐకాన్‌గా నిలిపాయన్నారు. బోస్ సమాన ధైర్యం, దేశ సేవనువిద్యార్దులు ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు సూచించారు. కార్యక్రమంలో ఆధ్యాపకులు, విద్యార్దులు పాల్గొన్నారు.

**శంకరభారతి పాఠశాలలో...**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి కార్యక్రమాన్ని స్దానిక శంకరభారతి జెడ్‌పి పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం ఎం పార్వతి పూలమాలవేసి నివాళి తెలిపారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎం శాంతి మాట్లాడుతూ జై హింద్ నినాదంతో భారతీయులలో పోరాట స్పూర్తిని నింపారని పేర్కొన్నారు. జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తరుపున పమ్మి వెంకటరెడ్డి మాట్లాడుతూ బోస్ క్రమశిక్షణ విద్యార్దులు అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.సుజాత, విద్యార్దులు పాల్గొన్నారు.

## పేరలి గ్రామంలో పొలం పిలుస్తుంది

**కర్లపాలెం,జనవరి23,ప్రభాతవార్త:** వ్యవసాయం లాభసాటిగా చేయాలంటే సమగ్ర యాజమాన్య పద్దతులు చేపట్టాలని సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మి తెలిపారు. .కర్లపాలెం మండలం పేరలి గ్రామం నందు పొలంబడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగాపాల్గొన్న ఎడిఎ లక్ష్మి మాట్లాడుతూ మినుము,పెసర పంటలలో అచరించాల్సిన యాజమాన్యపద్దతులను గురించి వివరించారు. అపరాలలో వచ్చే పల్లాకు తెగులు తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెందుతుందని దాని ఉనికిని తెలుసుకోవడానికి ,ఉధృతి తగ్గించడానికి పసుపు రంగు జిగురు అట్టలు పంట తొలి దశలోనే ఏకరాలకు 10 అట్టలు చొప్పున అమర్చుకోవాలని సూచించారు.అదే విధంగా తలమాడు తెలగులు వ్యాప్తి చేసే పెను కొరుకు నీలం రంగు జిగురు అట్టలు అమర్చాలని తెలిపారు. ఈ మధ్య కాలంలో బంగారు తీగ ఎక్కువగా వస్తుందని అయితే రైతులు దానిని సరైన సమయంలో నివారిరంచకపోవడం వలనదాని ఉధృతి ఎక్కువవుతుందన్నారు. పచ్చిరొట్ట ఎరువు వేసి కలియ దున్నడం వలన అవి చివికేటప్పుడు వచ్చే రసాయనాల వలన బంగారు తీగ ఉధృతి తగ్గుతుందన్నారు. విత్తిన వెంటనే స్టోమ్స్ కలుపు మందు పిచికారి చేసుకోవడం బంగారు తీగఎక్కువ సోకిన మొక్కలను దాని విత్తనాలు రాకముందే గుర్తించి కల్పివేయడం చేయడం ద్వారా బంగారు తీగని చాలా వరకు నివారించవచ్చన్నారు.కలుపు మందు ఉపయోగించేటప్పుడు నెలలో తెమ ఉండాలని కలుపు 2,3 ఆకుల దశలో ఉన్నప్పుడు మందు పిచికారి చేయాలని మందు కొట్టిన వారం రోజుల వరకు ఎటువంటి ఎరువులు వేయకూడదని అప్పుడే అది సమర్ధవంతంగా పనిచేస్తుందని సూచించారు. అపరాలలో నేటి యాజమాన్యం చాలా ముఖ్యమని పైరు పూత పూసే దశలో నీరు అధికంగా పెట్టరాదన్నారు. అలా చేస్తే పూత నిలవదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్,ఇస్తరణ అధికారి బాగ్యలక్ష్మి,గ్రామ వ్యవసాయ సహాయకులు,రైతులు తదితరులుపాల్గొన్నారు.



## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన అవసరం: ఎంవీఐ శేషురెడ్డి

**మాచర్ల, జనవరి 23 ప్రభాతవార్త:** రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఎస్‌కెబీఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, భద్రత గురించి గురువారం అవగాహన కల్పించారు. ఆర్టీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మోటారు వాహన ఇన్‌స్పెక్టర్ శేషురెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో యువత ఎక్కువగా చనిపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్టు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా॥ జె.లక్ష్మీకుమారి, ఎం.నాగేశ్వరరావు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## యువతకు ఆదర్శప్రాయుడు నారా లోకేష : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, జనవరి 23 ప్రభాతవార్త:** నేటి యువతకు నారా లోకేష్ ఆదర్శప్రాయుడని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు మాచర్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ సమకాలనీ రాజకీయాల్లో నేటి యువతకు నారా లోకేష్ ఆదర్శప్రాయుడన్నారు. ఒకవైపు ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతూ, మరోవైపు పార్టీలో కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరంర కృషి చేస్తూ జోడు గుర్రాల స్వారీ చేస్తున్నాడని పేర్కొన్నారు.



లోకేష్ జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. చిరువ్యాపారులకు తోపుడుబండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలూరు నరసింహారావు, తెదేపా నేతలు ఎనుముల కేశవరెడ్డి, మద్దిగపు వెంకట్రామిరెడ్డి, నర్రా గురవారెడ్డి, కంభంపాటి అనిల్, కజ్జం సైదయ్య, పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాగంటి ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**మాచర్ల, జనవరి 23 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని కోదండ రామాలయంలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు తెదేపా సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా లోకేష్ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ప్రజా సేవకుడిగా, నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా లోకేష్ రాజకీయ ఆరంగ్రేటం చేసి దినదినాభివృద్ధి చెందుతూ పలువురు సీనియర్ నాయకుల మన్ననలను పొందుతూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ శ్రీనివాసరావు, తిక్కా కొండలు, దుర్భాకుల ప్రసాద్, గాజుల ఆంజనేయులు, ఎస్టీ నాయకులు బ్రహ్మం, తెలుగు యువత నాయకులు వీరు, బొట్టు కోటేశ్వరరావు, మల్లెల శివ, మంగళ శ్రీను, రామాలయం కమిటీ ఛైర్మన్ బచ్చు రామారావు, గోవిందు, ముస్లిం మైనార్టీ నాయకులు మస్తాన్‌వలి, పలువురు ఎన్‌డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదార్‌సాహెను పరామర్శించిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, జనవరి 23 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్ షేక్ మదార్‌సాహెబ్‌ను గురువారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరామర్శించారు. గురువారం 28వ వార్డులోని ఆయన నివాసానికి మైనార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మదార్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. విశ్రాంతి తీసుకుని



త్వరగా కోలుకోవాలని సూచించారు. ఆందోళన అవసరం లేదని, తాను అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, సీనియర్ నాయకులు ఎనుముల కేశవరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, మాజీ కౌన్సిలర్ సుభాని, జానీబాబు, మైనా, నాగూర్‌బాషా, ఖాజా, మోసిన్, రఫీ, యూత్ మస్తాన్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

**రెంటచింతల, జనవరి 23 ప్రభాతవార్త:** మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కార్యకర్తలకు ఉత్సాహం, మరింత ధైర్యం వచ్చిందని తెదేపా మండల అధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన లోకేష్ జన్మదిన వేడుకల్లో పలువురు తెదేపా నేతలు, కార్యకర్తలు,



అభిమానులు పాల్గొని కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొంటు సుమంత్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందడం ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో నారా లోకేష్ కీలకపాత్ర పోషించారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న యువ నాయకుడు లోకేష్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసేవిధంగా లోకేష్‌కు దేవుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తుమ్మా జోజిరెడ్డి, రాజ్‌కుమార్, మారాసు శ్రీనివాసరావు, అప్పయ్య, షేక్ బుజ్జి, దుగ్గెంపూడి ఇన్నారెడ్డి, రవికిరణ్‌రెడ్డి, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరణంలేని అమరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

**రెంటచింతల, జనవరి 23 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య పోరాటం అహింసా మార్గంలోనే కాదు, సాంతంత్ర్య సాధనకు వీర మార్గంలోనూ ఆంగ్లేయులపై పోరాడదామని పిలుపునిచ్చి స్వాతంత్ర్య సమరంలో ఉత్సాహాన్ని నింపి సాయుధబాటలో బ్రిటిష్ వారిని ధీటుగా ఎదుర్కొని భావితరాల హృదయాల్లో దేశభక్తిని పెంపొందించిన మహోన్నత యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరణం లేని అమరుడని పలువురు వక్తలు కొనియాడారు. నేతాజీ 128వ జయంతి వేడుకలను మండల కేంద్రమైన రెంటచింతల సుబ్బన్నతోటలోని



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మెయిన్ రోడ్డు పక్కన నేతాజీ విగ్రహం వద్ద గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువు మాట్లాడుతూ నిరంకుశ బ్రిటీష్ పాలకులను ఎదురించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ అన్నారు. స్వతంత్ర భారతావని కోసం ఆయన చేసిన పోరాటం అసామాన్యమని కీర్తించారు. నేతాజీ జన్మదినాన్ని పరాక్రమ దివస్‌గా జరుపుకుంటున్న తరుణంలో నేతాజీని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రచార సేవకులు ఒరుగంటి మారుతీశర్మ, ఉపాధ్యాయులు చిన్నమ్మ, నాగేశ్వరరావు నాయక్, ప్రతాపరాజు, కన్నెగంటి హనుమంతు సేవాసంఘం నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు, నాళం బాబు, కాంగ్రెస్ నాయకులు కర్నాటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి సాంస్కృతిక మహోత్సవ గోడప్రతులు ఆవిష్కరణ


వినుకొండ, జనవరి23, ప్రభాతవార్త: ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాజమండ్రి నందు ఫిబ్రవరి నెలలో జరగనున్న జాతీయ స్థాయి గిరిజన ఆదివాసి సాంస్కృతిక మహోత్సవ గోడప్రతులను ఏపీ ప్రభుత్వ



చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు గురువారం ఆవిష్కరించారు. విభిన్నమైన గిరిజన సాంప్రదాయాలు భారతదేశానికే గర్వకారణమని జీ.వీ కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు మూఢావత్ విష్ణునాయక్, డి. వెంకటేశ్వర్లునాయక్, కొడవత్ మస్తాన్‌నాయక్, మేరాజ్యోత్ హనుమానాయక్, సర్పంచ్ భూక్యా మంత్రునాయక్, ఏడుకొండలు, అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వేపై త్రిపురాపురం గ్రామస్తులకు అవగాహన

**నూజెండ్ల, జనవరి23, ప్రభాతవార్త:** మండలంలోని త్రిపురాపురం గ్రామంలో భూముల రీసర్వే కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండల తహశీల్దార్ రమేష్‌కుమార్ పాల్గొని వివరాలను గ్రామస్తులు తెలియజేశారు. ప్రజలు అధికారులకు సహకరించాలని సర్వే ప్రారంభించి త్వరగా సర్వే పూర్తి చేస్తామని



చెప్పారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ చండీరాణి, డిటి బాల వెంకటేశ్వర్లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వెబ్ ల్యాండ్‌లో తొలగించిన రైతుల పేర్లు చేర్చాలి

### -వందలాది రైతుల ఆవేదన

**తెనాలి, జనవరి 23 (ప్రభాతవార్త) :** గ్రామ రికార్డులలో వ్యక్తిగత సేవ ఈనాం భూములుగా



రైతులను పట్టాదారులుగా చేర్చి 1860లో తమ పూర్వీకులకు పూర్తి హక్కులతో వచ్చిన భూములను జగన్‌రెడ్డి ప్రభుత్వంలో 2023లో రీ సర్వే పేరుతో తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వెబ్‌ల్యాండ్‌లో తమ పేర్లు తొలగించడం అమానుష మంటూ సంఘం జాగర్లమూడి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తెనాలి మండలం సంగంజాగర్లమూడి గ్రామానికి చెందిన రైతులు గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట మీడియాకు తమగోడు విన్నవించారు. 2023 ఆగస్టులో గ్రామ రైతుల పేర్లను, పట్టాదారులుగా రెవెన్యూ రికార్డుల నుంచి అక్రమంగా తొలగించారంటూ, తమ పేర్లకు బదులుగా, గ్రామంలోని సంగమేశ్వర స్వామి వారి పేరును పట్టాదారుగా చేర్చాలని ఆరోపించారు. 1860లో జమీందారుల ద్వారా, వ్యక్తిగతత ఈనాం భూములు పొందిన వారికి 1967 ప్రాంతంలో వ్యక్తిగత పట్టాలు వచ్చాయని, అప్పటి నుంచి క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయన్నారు. 100ఎకరాల పొలం, చిన్న సన్నకారు రైతులు సొంత దారులుగా, మండల రెవెన్యూ కార్యాలయంలో వెబ్ ల్యాండ్‌లో నమోదై ఉన్న పేర్లను, జగన్ ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో అక్రమంగా తమ పేర్లు తొలగించారని, తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇళ్ళ స్థలాలకు ఇచ్చారని, అక్రమంగా రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదన్నారు. ఈ విషయమై హైకోర్టు కూడా తమకు అనుకూలంగా స్టే ఇచ్చినట్లు తెలిపారు. తమ భూములను తమ పేరు మీద వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించి భూములు తమవే అనేందుకు అనేక ఆదారాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల కుమారస్వామి, మాదాళ రామకోటి, పాలడుగు ప్రసాద్, పాలడుగు శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, జలగం ఏడుకొండలు, యన్నం శ్రీనివాసరావు, రాగ సుధా, మల్లేశ్వరి, శ్రీదేవి, కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

## కొల్లిపరలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**కొల్లిపర, జనవరి 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో గురువారం రాత్రి మంత్రి నారా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో నారా లోకేష్ మంచి పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని



వాగ్దానాలను అమలు చేసి మళ్ళీ, మళ్ళీ కూటమి ప్రభుత్వమే అధికారంలోకి ఉండేవిధంగా సుపరిపాలన అందించాలని, అందుకు భగవంతుడు ఆశీస్సులను అందించాలని వేడుకొన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నిర్మూలన కోసం విదేశాలకు వెళ్ళి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారన్నారు. విజన్-2047 అనుకున్నది సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రజానీకం కూడా నారా లోకేష్ నాయకత్వాన్ని స్వాగతిస్తుందన్నారు. తొలుత జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు, నాయకులు, అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి, ఆళ్ల సత్యనారాయణరెడ్డి, ఉప్పాల రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక పంపిణీలో ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే

### -ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ స్వప్నిల్‌పవర్

**కొల్లిపర, జనవరి 23, ప్రభాతవార్త:** ఇసుక పంపిణీ విధానంలో ప్రభుత్వం నిర్ధేశించిన



నిబంధనలను, మార్గదర్శకాలను తప్పని సరిగా పాటించాల్సిందేనని ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ స్వప్నిల్‌పవర్ ఇసుక రీచ్‌ల నిర్వాహకులను ఆదేశించారు. మండల పరిధిలోని పిడపర్తిపాలెంలోని ఇసుకరీచ్‌ను గురువారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఇసుక రీచ్‌ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలన్నారు. ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే వాహనాలకు ఇసుకను లోడ్ చేయాలన్నారు. కృష్ణానదిలో ఎక్స్‌వేటర్లతో లారీలకు ఇసుకను లోడ్ చేస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. కూలీలతో ఇసుకను ట్రాక్టర్లలో పోసి అక్కడ నుండి ఒడ్డుకు తరలించాలన్నారు. ఆరు దాటిన తర్వాత డంపింగ్ వద్ద కూడా లోడు చేయడం చట్టవిరుద్ధమన్నారు. సబ్‌కలెక్టర్ వెంట తహశీల్దార్ సిద్దార్థ, విజిలెన్స్ సిఐ చంద్రశేఖర్, ఎస్సై కోటేశ్వరరావు, మైనింగ్ ఆర్ఐ ఆంజనేయులు, ఆర్ఐ వంశీ తదితరులున్నారు.

## మాంసాహారం తినేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి : డాక్టర్ కవిత


**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 23, ప్రభాతవార్త:** మాంసాహార ప్రియులు మాంసాహారాన్ని తీసుకొనేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని జీర్ణకోశ వ్యాధుల విభాగాధిపతి డాక్టర్ కవిత సూచించారు. నగరానికి చెందిన 72సంవత్సరాలు గల షేక్ ఆదాం షఫీ వ్యక్తి ఓ వేడుకకు వెళ్ళాడు. అక్కడ భోజనం చేస్తున్న సమయంలో పొరపోయి గొంతులో ఎముక ఇరుక్కుపోయింది. దీంతో ఎలాంటి ఆహారం తీసుకోవాలన్నా చాలా ఇబ్బంది పడిపోయాడు. ఏ



ఆహారం తీసుకున్నా, తీసుకున్న ఆహారం ముక్కులో నుంచి బయటకు వస్తుంది. ఈ విధంగామూడు రోజుల చాలా బాధాపడ్డాడు. గుంటూరు ప్రభుత్వాసుపత్రికి షేక్ ఆదాం షఫీని తీసుకొచ్చారు. వైద్యశాలలో ఎక్స్‌రే తీశారు. అందులో ఎలాంటి ఫలితం కనిపించలేదు. జీర్ణకోశ వ్యాధుల విభాగాధిపతి డాక్టర్ కవిత శ్రమించి ఎండోస్కోపి పరికరంతో ఇరుక్కున్న ఎముక భాగాన్ని బయటకు తీశారు. సదరు బాధితుడు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా డాక్టర్ కవిత మాట్లాడుతూ మాంసాహారం తీసుకునేవారు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిదానంగా నమిలి తినాలన్నారు. ఆదుర్దాతో ఆహారాన్ని తీసుకున్నట్లయితే పొరపోయినప్పుడు ఎముకలు గొంతులో కానీ, మరేదైన ప్రదేశంలో ఇరుక్కున్నట్లయితే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని చెప్పారు.

## గ్రంథాలయంలో నేతాజి జయంతి


**నకరికల్లు, జనవరి 23 ప్రభాతవార్త :** స్థానిక శాఖ గ్రంధాలయంలో నేతాజీ 128వ జయంతిని గురువారం నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. కార్యక్రమానికి గ్రంథలయా అధికారి ఎడ్లపాటి రాధా అధ్యక్షత వహించారు. శ్రీనాథ



పరిషత్తు కార్యదర్శి స్వర్ణ చినరామిరెడ్డి మాట్లాడుతూ నేతాజీ 128వ జయంతిని పరాక్రమ దివాస్‌గా ప్రకటించటం విశేషమన్నారు. బ్రిటీష్ వారికి 1939 నుండి 1945 వరకు కంటి మీద కునుకు లేకుండా చేసారన్నారు. తన పోరాట పటిమతో హిందూ ఫౌజ్ సైన్యాన్ని నిర్మించుకుని బ్రిటిష్ వారిపై ఆయన చేసిన యుద్ధం గొప్పదన్నారు. టెక్నాలజీ అభివృద్ధి లేని రోజుల్లో రెండు జలాంతర్గముల నుండి ప్రయాణం చేసి దేశం కోసం తన ప్రాణాలు త్యాగం చేసారని స్వర్ణ చినరామిరెడ్డి తెలిపారు.

## తెదేపా కార్యాలయంలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

నరసరావుపేట క్రైం, జనవరి 23 ప్రభాతవార్త : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ యువ నాయకులు డాక్టర్ చదలవాడ ఆదిత్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. డాక్టర్



ఆదిత్య మాట్లాడుతూ మంత్రిగా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా లోకేష్ అందిస్తున్న సేవలను గుర్తు చేసారు. రాష్ట్ర అభివృద్ధి కోసం యువ నాయకుడు చేసే కృషిలో అందరూ భాగస్వాములుగా ఉండలన్నారు. యువగళంతో నాటి అరాచక ప్రభుత్వ విధానాలను ఎండగట్టి ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలన్న ముఖ్యమంత్రి కృషికి యువనేత లోకేష్ పట్టుదల తోడుగా ఉందని డాక్టర్ అదిత్య తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వాసిరెడ్డి రవి పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

**గుంటూరు విద్య, జనవరి 23, ప్రభాతవార్త :** స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కరూ ్రపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాలలో గురువారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం, సిల్వర్‌జూబ్లి వేడుకల పోస్టర్‌ను కళాశాల కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ 1999లో 9మంది విద్యార్థులతో కళాశాలను స్థాపించడం జరిగిందని దినదినాభివృద్ధి చెందుతూ కొన్ని వేలమంది విద్యార్థులు తమ విద్యనభ్యసించి ఉన్నతస్థానాల్లో ఉండడం అభినందనీయమన్నారు. ఫిబ్రవరి 9ఆదివారం ఉదయం 10గంటలకు 3000మంది పూర్వ విద్యార్థులతో సమ్మేళనం, సిల్వర్‌జూబ్లి వేడుకల కళాశాల మైదానంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్వవిద్యార్థలకు సత్కారం, సాంస్కృతిక కార్యక్రమాలు, మెరిట్ విద్యార్థులకు పతకాలు బహుకరణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, అధికార ప్రముఖులు పాల్గొని విద్యార్థుల ప్రగతికి తగు సూచనలు చేస్తారన్నారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ మెంబర్ కరూ ్రపు సూర్యనారాయణ, ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు, అధ్యాపకులు చంద్రశేఖర్, ఇందిరా భవాని, దుర్గ రాజరాజేశ్వరీ, మధుసూదన్, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా జీవనోపాధి కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి

**బాపట్ల, జనవరి23, ప్రభాతవార్త:** గ్రామాలలో నిరుపేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా జీవనోపాధి కల్పించే విధంగా అధికారులుచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపుకార్యాలయంలో గురువారం మండల అధికారులో వీక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని 25 మండలాలలో కేటాయించిన పనులలో 80 శాతం కంటే తక్కువ ఉన్న మండలాలలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలోపుఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయడానికి రోజువారి లక్ష్యాలను నిర్ధేశించడమైనదన్నారు. నిర్ధేశించిన లక్ష్యాలను



పూర్తి చేసివారిపని శాతాన్ని మెరుగు పర్చుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులలో ఎస్సీ, ఎస్టీకుటుంబాలకు ఎక్కువ పని దినాలు కల్పించాలన్నారు. ఇప్పటి వరకు ఎస్సీ కుటుంబాలకు 70,49 శాతం ఎస్టీ కుటుంబాలకు 59.68 శాతం ఇతర కుటుంబాలకు56,27 శాతం పని దినాలు కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో ఎస్సీ కుటుంబాలలో ఎంతమందికి జాబ్ కార్డులు ఉన్నాయో చూసుకోవాలన్నారు. ఎంతమందికి పని కల్పించామో లెక్కించుకుంటూ మండల యొక్క ప్రగతిని పెంచే విధంగా చూడాలన్నారు. జిల్లాకు వందరోజులు పనిదినాలు క్రింద 25వేల కుటుంబాలను లక్ష్యాలుగా ఇచ్చామన్నారు. ఇప్పటివరకు 2284 కుటుంబాలకు పని కల్పించామన్నారు పనిదినాలలో 61నుంచి 70,70 నుంచి80, 80నుంచి90 రోజుల పని దినాలను పెంచాలన్నారు. మెటీరియల్ కు సంబందించినపనులను మార్చి నెలాఖరుకు పూర్తి చేసి నిధులలను ఖర్చు చేయాలన్నారు. జిల్లాకు 681 గోకులాల నిర్మాణానికి లక్ష్యాలను ఇవ్వగా 336 గోకులాలను పూర్తి చేయగలిగామన్నారు. మిగిలిన లక్ష్యాలను పూర్తి చేయటానికి రోజువారి లక్ష్యాలను లక్ష్యాలను ఏర్పాటు చేసుకునిఈ నెలాఖరు లోపు పూర్తి చేయడానికి మండల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 3045 నీటి కుంటలు ఏర్పాటు చేయటానికి లక్ష్యాలు నిర్ధేశించబడ్డాయన్నారు. ఇప్పటికి 411 చోట్ల నీటి కుంట ఏర్పాటుకు స్థలం నిర్దేశించడం జరిగిందన్నారు. బల్లెకురవ, సంతమాగులూరు, మార్టూరు, యద్దనపూడి, పర్చూరు. ఇంకొల్లు, చినగంజాం, చీరాల, వేటపాలెం ప్రాంతాలలో నీటి కుంటల ఏర్పాటుకు చర్యలు తీసుకో వాలన్నారు. రైతులకు నీళ్ళు అందుబాటులో లేనప్పుడు ఈ కుంటల నుంచి నీరు ఉపయోగించుకుని పంటలను పండించుకునే అవకాశం ఉంటుందన్నారు. నీటి కుంటలను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మండల అధికారులను సూచించారు. ఎంఎస్ఎం ఈ సర్వేలో నిర్దేశించిన లక్ష్యాలలో ఉన్నటువంటి తేడాలను సరిచేసి ఖచ్చితమైన లక్ష్యాలను నిర్ధేశించాలని టి.ఎంజడిఐసి అధికారిని అదేశించారు. జిల్లాలో 100 శాతం గృహాల జియో టాకింగ్ పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రజలందరూ అధార్ కార్డులు కల్గి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఎ.వి.విజయలక్ష్మి, పిడి డిఅర్డిఏ పద్మ, డిఎల్‌డివో సిహెచ్ విజయలక్ష్మి, జి.ఎం.డిఐసి బి.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలి



**బాపట్ల, జనవరి23, ప్రభాతవార్త:** విద్యార్థులు రోడ్డు భద్రత నిబందనలను పాటిస్తూ మిగిన వారికి అదర్శప్రాయంగా ఉండాలని జిల్లా వాహన తనీఖీ అధికారి టి.కె పరందామరెడ్డి తెలిపారు. మండల పరిదిలోలోని కేర్ యోగ ,నేచురోపతి మెడికల్ కళాశాల విద్యార్థులకు రహదారి భద్రతపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. రోడ్ నిబందనలు పాటించకపోవడమే దీనికి కారణమని ఆయన తెలిపారు. చట్టాలు ఉన్నది ప్రజల రక్షణ కోసమేనని వాటిని గౌరవిచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ దరించాలన్నారు. నాల్గు చక్రాల వాహనాలు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ డి.వి.వి రంగారావు మాట్డాఉతూ డ్రైవింగ్ లెసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్ట విరుద్దమన్నారు. ప్రమాదాలు జరగడానికి పలు కారణాలను ఎంవిఐ విద్యార్థులకు వివరించారు. రోడ్డ సేఫ్టీ మెడికల్ అధికారి నరేంద్ర

## భరతమాత ముద్దు బిడ్డ నేతాజీ

**బాపట్ల, జనవరి23, ప్రభాతవార్త :** స్వాతంత్ర్యం రాకముందే స్వతంత్ర భారత సైన్యాన్ని, ప్రభుత్వాని ఏర్పర్చిన ధీశాలి సుబాష్ చంద్రభోస్ అని ఫోరంఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. సుబాష్ 128వ జయంతి సందర్భంగా గురువారం ఫోరంఫర్ బెటర్ అద్వర్యంలో మండల కార్యాలయం వద్దగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర కోసం అనేక దేశాలు తిరిగి వారి మద్దతు కూడగట్టారన్నారు. ఎన్నో మారు వేషాలు వేసుకుని 11సార్లు జైలుకు వెళ్ళి దేశం కోసం ఎన్నోత్యాగాలు చేశారన్నారు. సోషలిస్టు విధానాల సాధన కోసం ఆయన ఎన్నో కళలు కన్నారన్నారు. జైహింద్ నినాధాన్ని జాతిని అందించారన్నారు. సాయిధ పోరాటానికి ,వామపక్ష వర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహించారన్నారు. భారత్ కూడా ఆయుధాలతో పోరాడగలదని ప్రపంచానికి చాటిచెప్పారన్నారు. బ్రీటీషువారి గుండెల్లో నిదురించి భారతీయుల సత్తా చాటారన్నారు. ఆయన ఆశయాల కోసం పాటు పడటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జమ్రుద్ బాష, చిత్రకారుడు జీవి, అధ్యాపకులు సత్యానందం, డానియల్, నాగరాజు, సురేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో భూముల పరశీలన

**కారంపూడి, జనవరి 23 ప్రభాతవార్త:** మండలంలోని జగనన్న కాలనీలోని భూములను నీటిపారుదల శాఖ అధికారులు గురువవారం పరిశీలించారు. గత వైకాపా ప్రభుత్వం 2020లో ఎన్ఎస్పీ భూములను అధికారుల అనుమతి లేకుండా లేఅవుట్లు వేసి నివేశన స్థల పట్టాలు ఇచ్చారు. కారంపూడిలోని ఆదినారాయణకాలనీ సమీపంలో రెండున్నర ఎకరాల భూమిలో పట్టాలు ఇచ్చిన ప్రాంతాన్ని



ఎన్ఎస్పీ అధికారులు రికార్డులను పరిశీలించారు. నరమాలపాడు గ్రామంలో రెండు చోట్ల ఎన్ఎస్పీ భూముల్లో లేఅవుట్లు, పేటసన్నెగండ్ల గ్రామంలోని లేఅవుట్లను పరిశీలించాల్సి ఉంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఈ వెంకటసుబ్బయ్య, ఏపీఓ కోటిరెడ్డి భూములు పరిశీలించి నివేదికను అందించనున్నారు.

## వాహన తనిఖీల్లో 5కేసులు నమోదు

**కారంపూడి, జనవరి 23 ప్రభాతవార్త:** కారంపూడి పట్టణ పోలీసు స్టేషన్ వద్ద గురువారం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేషురెడ్డి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా శేషురెడ్డి మాట్లాడుతూ స్కూల్ బస్సుల యాజమాన్యం ఫిట్‌నెస్ నిబంధనలు పాటించాలన్నారు. డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపటం నేరమని, అలా పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. 30 వాహనాలను తనిఖీ చేయగా లైసెన్స్, సరైన పత్రాలు లేని అయిదు వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కారంపూడిలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**కారంపూడి, జనవరి 23 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు కారంపూడి, ఒప్పిచర్లలో గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలుగ్రామాల్లో తెదేపా నేతలు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా నేతలు మాట్లాడుతూ



ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి లోకేష్ నిరంతరాయంగా శ్రమిస్తున్నారన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజల అభివృద్ధి క్షేమానికై కృషి చేస్తున్నారన్నారు. భగవంతుడు లోకేష్‌కు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. రాష్ట్రంలో నారా లోకేష్ యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు పంగులూరి అంజయ్య, పంగులూరు పుల్లయ్య, చప్పిడి రాము, మునుగోటి సత్యం, బొల్లినేని శ్రీనివాసరావు, గోలన్ల సురేష్‌యాదవ్, ఉన్నం లక్ష్మీనారాయణ, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, ఎస్వీఆర్ కృష్ణ, నాగులునాయక్, బాలునాయక్, నాగారపు రాముడు, కాసుల శంకర్, శివరాం, పలిశెట్టి రాఘవ, పంగులూరి లక్ష్మయ్య, కిలారి పవన్, బొల్లి హరికృష్ణ, ఉన్నం హరిబాబు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీక్లబ్ డిస్ట్రిక్ట్ జోన్ ఛైర్మన్‌గా చెన్నకేశవరావు

**మాచర్ల, జనవరి 23 ప్రభాతవార్త:** వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 204ఎ జోన్ ఛైర్మన్‌గా మాచర్ల వాసవీక్లబ్ పూర్వాధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశరావు నియమితులయ్యారు. నరసరావుపేటలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వాసవీక్లబ్ గవర్నర్ మునగాల చిరంతజీవి నియామక పత్రాన్ని చెన్నకేశవరావుకు అందించారు. ఈ సందరన్బంగా చెన్నకేశరావు మాట్లాడుతూ మాచర్ల, గురజాల, పిడుగురాళ్ల, రెంటచింతల వాస్లవీకన్లబ్‌ల పరిధిలో సేవా కార్యక్రమాలు చేపట్టి క్లబ్ సేవలను విస్తృతం చేస్తానన్నారు. జోన్ ఛైర్మన్‌గా ఎన్నికైన చెన్నకేశవరావును ఆర్యవైశ్య ప్రముఖులు, పలు స్వచ్ఛందసంస్థ సభ్యులు, జర్నలిస్టులు అభినందించారు.



# కోర్బా గ్యాంగ్‌రేప్ కేసులో ఐదుగురికి మరణశిక్ష

## ఆరోగ్య కారణాలరీత్యా ఒకరికి జీవిత ఖైదు



**కోర్బా, జనవరి 23:** పదహారేళ్ల బాలికపై సామూహిక అత్యాచారంచేసిన కేసులో దోషులు ఐదుగురికి స్థానిక న్యాయస్థానం మరణశిక్ష విధించింది. ఆమెపై సామూహిక అత్యాచారం చేయడంతోపాటు ఆమె కుటుంబసభ్యులు ఇద్దరిని దారుణంగా హత్యచేసిన కేసులో స్థానిక కోర్టు ఈశిక్ష విధించింది. సంత్రామ్ మంజ్‌వార్, అబ్దుల్ జబ్బార్, అనిల్‌కుమార్ సారథి, పరదేశిరామ్, ఆనంద్‌రామ్ పాణికలు ఈకేసులో దోషులుగా నిర్ధారించారు. ఐపిసిలోని 302, 376(2)(జి)సామూహిక అత్యాచారం, ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం, మైనర్లపై లైంగిక దాడుల నిరోధక చట్టం పోక్సో వంటివి నమోదు చేసారు. కోర్బాజిల్లాలోని ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఈమేరకు గురువారం తీర్పును వెలువరించింది. నిందితులు ఆరుగురిలో ఉమాశంకర్ యాదవ్‌కు జీవిత ఖైదు విధించారు. ఆతనికి ఆరోగ్య కారణాలరీత్యా మరణశిక్ష కాకుండా జీవితఖైదు విదించినట్లు తెలిపారు.

ఈ మరణశిక్షలను ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ధృవీకరించాల్సి ఉంది. వచ్చే సోమవారం నాటికి అధికారిక కాపీ వెలువరిస్తామని కోర్టులోప్రకటించారు. తండ్రిఎదుటే ఆ 16ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారంచేసారు. హత్యకు ముందు ఈ దారుణానికి ఒడిగట్టారు. వారిని ఎట్టిపరిస్థితుల్లోను క్షమించకూడదని మరణశిక్ష ఒక్కటే మార్గమని, జీవితఖైదు వారికి తక్కువేనని జడ్జి వ్యాఖ్యానించారు. సంత్రామ్ అబ్దుల్ జబ్బార్ ఒకరితర్వాత ఒకరు ఆ బాలికపై అత్యాచారం చేసారని, మిగిలిన నిందితులుకూడా వారికి మద్దతిస్తూ ఈచర్యల్లో పాల్గొన్నట్లు తెలిపారు. అమానవీయమైన చర్యలకు పాల్పడ్డారని, అత్యంత హేయకరమైన జగుప్సాకరమైన పిరికిపందల చర్యలకు పాల్గొనడంతోపాటు ముగ్గురు అమాయకులను అందులోనూ బలహీనులను చంపివేసారని, వారి కుతితీర్చుకోడానికి అహంకారం ప్రదర్శించేందుకే ఇలాచేసారని చెపుతున్నారు. నిందితులు బాలికతండ్రితోపాటు మూడున్నరేళ్ల బాలికను కూడా హత్యచేసారు. అదనపు సెషన్స్‌జడ్జి డా.మమతా భోజవ్వాని నిందితులకు ఇదే సరైన శిక్ష అని అభిప్రాయపడ్డారు. 2021జనవరి 29వ తేదీ ఈ దారుణ సంఘటన జరిగింది.

నిందితులు పహాడి కోర్వా గిరిజన తెగకు చెందినవారు కాగా మంజ్‌వార్ వారికి లిఫ్ట్ ఇవ్వడంతో వారంతా ఇంటికి బయలు దేరారని, బాలిక తండ్రిని 2020నుంచి మంజ్‌వార్ పనిలో పెట్టుకున్నాడు.కోరై గ్రామం వద్ద ఆపి మంజ్‌వార్ మద్యంసేవించాడని, మరో ఇద్దరు ఆతనితో చేరారని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. గధుప్రోడా ప్రాంతంలోని దట్టమైన అటవీప్రాంతానికి తీసుకు వెళ్లి 16 ఏళ్ల బాలికపై అత్యాచారంచేసారని ఆరోపించింది.

టీనేజి బాలికపై రాళ్లతో దాడిచేసి చంపివేసారని, కోర్బాజిల్లాలోని లెమ్రూ పోలీస్ స్టేషన్‌పరిధిలో ఈ సంఘటన జరిగింది. మంజ్ వార్ తన రెండో భార్యగా ఉండాలని బాలికను వత్తిడిచేసాడని, బాలిక కుటుంబం అభ్యంతరం చెప్పిందని, దీనితో నిందితుడు ఐదుగురు సహచరులు కూడా ఆమెను బలాత్కరించి చంపారని, ఆమెతోపాటు ఆమె ఇద్దరికుటుంబసభ్యులను కూడా చంపేసారని ఆరోపించారు. నిందితులు ఇలాంటి ఘోర చర్యలకు పాల్పడ్డారని, వారిని సమాజంలోకి అనుమతిస్తేమళ్లీ ఇలాంటి చర్యలకే పాల్పడతారని ప్రాసిక్యూషన్ వాదిస్తూ వారికి మరణశిక్షే సరైన శిక్ష అని వాదించింది. జాతీయ స్థాయిలో నిరసన వెల్లువెత్తి ఈ సంఘటన ఆందోళనలకు దారితీసింది. కేసుపూర్వాపరాలను పరిశీలించిన తర్వాత నిందితులకు మరణశిక్ష ఒక్కటే సరైన శిక్షఅని ఉమాశంకర్ మినహాయించి మిగిలిన ఐదుగురికి కూడా మరణశిక్ష విధిస్తున్నట్లు న్యాయమూర్తిప్రకటించారు.



# అభివృద్ధిలో మాజీ సిఎం షీలాదీక్షిత్‌ను మించినవారులేరు!

## ప్రచారంలో ప్రధాని మోడీ, కేజ్రీవాల్‌పై రాహుల్ విసుర్లు

**న్యూఢిల్లీ, జనవరి 23:** దేశరాజధాని ఢిల్లీకి మాజీ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్ తరహా సుపరిపాలన అవసరమని అవాస్తవ ప్రచారాలతో పరిపాలన కాదని, ప్రధానిమోడీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ల కల్లబొల్లి హామీలతో కాదని ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, కాలుష్యం, అవినీతి అంశాలతోప్రధానంగా రాహుల్ తన ప్రచారానికి సంబంధించిన విడియోను ఫేస్‌బుక్‌లో పోస్టుచేసారు. నాసిరకం నిర్మాణాలు, మురికి, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, వాతావరణ కాలుష్యం, అవినీతితో ఢిల్లీప్రభుత్వం నిండిపోయిందని ఢిల్లీ ప్రజలకు సుపరిపాలన అందడంలేదని కాంగ్రెస్ మాజీ ఛీఫ్ అన్నారు. ఆనాటి సిఎం షీలాదీక్షిత్ చేసిన నిరంతర అభివృద్ధి తరహా మోడల్ ఇపుడు ఢిల్లీకి అవసరమని అంతేకానీ పబ్లిక్ రిలేషన్స్ మోడల్‌తో ఉన్న మోడీ, కేజ్రీవాల్ ప్రభుత్వాలు కాదని రాహుల్ స్పష్టంచేసారు. అస్వ స్థతకు గురికావడంతో సదర్‌బజార్‌లో బహిరంగసభలో పాల్గొనలేకపోయారు. అయితే పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అస్వతస్థత కారణంగానే జైబాపు, జైభీమ్, జైసంవిదాన్ ర్యాలీ నిర్వహిస్తున్న కర్ణాటకలోని బెలగావికి కూడా వెళ్లలేకపోయారు. అంతకుముందు ఇదేనెలలో ప్రధానిమోడీపైన, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌పైనా విమర్శనాస్త్రాలతో ప్రచారంలో చెలరేగిపోయారు. వారికి వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు అవసరం లేదని ఎద్దేవాచేసారు. తన మొదటి బహిరంగసభలోనే కేజ్రీవాల్‌పై రాహుల్ విమర్శల దాడి ప్రారంభించారు. ఆ తర్వాతప్రధానిమోడీపైనా విమర్శలు గుప్పిస్తూ వాతావరణకాలుష్యం, అవినీతి, ద్రవ్యోల్బణం ఢిల్లీలో స్థిరాస్తులుగా మారిపోయాయన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పాటుచేసిన వెంటనే ఢిల్లీలో కులగణన నిర్వహిసానతమని అన్నారు. షీలాదీక్షిత్ మూడుపర్యాయాలు సీఎంగా చేసిన సమయంలో ఉన్న అభివృద్ధి ఎనలేనిదని కేజ్రీవాల్‌కానీ, బిజెపి కానీ కాంగ్రెస్ రికార్డును సమంచేయలేవని ఎద్దేవాచేసారు.



# నా నాయకత్వంలో ఉక్రెయిన్ సంక్షోభం వచ్చేది కాదు..

## యుద్ధాలపై ట్రంప్ వ్యాఖ్య

**మాస్కో, జనవరి 23:** మూడేళ్ల కాలంగా ఉక్రెయిన్, రష్యా యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధాన్ని ముగించేలా ఒప్పందానికి రష్యా ముందుకు రాకపోతే ఆ దేశంపై ఆంక్షలు విధిస్తానని అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీనిపై తాజాగా పుతిన్ ప్రభుత్వం స్పందించింది. ఆ మాటల్లో కొత్తేం లేదని అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ అన్నారు. అలాగే పుతిన్‌తో తాను చర్చలకు సిద్ధంగా ఉన్నానని ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై పెస్కోవ్ స్పందిస్తూ పరస్పర గౌరవప్రదమైన చర్చలకు సిద్ధంగా ఉన్నాం. అందుకు సంకేతాల కోసం ఎదురుచూస్తున్నాం. ఆ దిశగా ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదు అని బదులిచ్చారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ముగిస్తానంటూ అమెరికా కొత్త అధ్యక్షుడు పలుమార్లు ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ట్రంప్, పుతిన్ ఫోన్‌కాల్‌లో మాట్లాడుకుంటారన్న వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే వైట్ హౌస్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ యుద్ధం అనేది అసలు మొదలు కాకూడదు. నేను అధ్యక్షుడిగా ఉంటే ఉక్రెయిన్‌లో సంక్షోభం వచ్చేది కాదు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలకు త్వరలోముగింపు పలుకుతా. పుతిన్‌తో నాకు చాలా బలమైన అవగాహన ఉంది. చాలా తెలివైన వ్యక్తి. ఆయనకు అమెరికా మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌పై గౌరవం లేదు. పుతిన్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నా. కీవ్‌తో శాంతి ఒప్పందంపై చర్చలకు రాకపోతే రష్యాపై ఆంక్షలు విధిస్తా అని ఇటీవల వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

# 10 కోట్లు దాటిన మహాకుంభ్ భక్తులు!



**మహాకుంభ్‌నగర్, జనవరి 23:** ప్రయాగరాజ్‌లో కొనసాగుతున్న మహాకుంభ్‌లో ఇప్పటివరకూ పదికోట్లమందికిపైగా యాత్రీకులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు అదికారిక గణాంకాలు విడుదలయ్యాయి. గంగా యమున, సరస్వతి నదుల సంగమం అయ్యేచోట యుపిలో ఈ మహాకుంభ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. గురువారం 12 గంటల సమయానికి పదికోట్లమంది భక్తులు స్నానమాచరించినట్లు యుపి ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 13వ తేదీనుంచి ప్రారంభించిన ఈ పవిత్రమహాకుంభ్ ఫిబ్రవరి 26వ తేదీవరకూ కొనసాగుతాయి. యాత్రీకులు రానురాను పెరుగుతున్నారని, పుణ్యస్నానాలుచేసేందుకే ఎక్కువ మంది వస్తున్నట్లు తెలిపారు. ఇక పండుగలు పవిత్ర దినాలు ఉన్నందున ఈ సంఖ్య మరింతపెరుగుతుందని అధికారులు చెపుతున్నారు. యోగి ప్రభుత్వం మహాకుంభ్‌కు ఈ సారి 45కోట్లమందికిపైగా యాత్రీకులు రావచ్చని అంచనావేసింది. దేశవ్యాప్తంగానే కాకుండా వివిధ దేశాలనుంచి కూడా వచ్చి భక్తులు త్రివేణిసంగమంలో స్నానమాచరిస్తున్నారు. ఒక్క గురువారమే 30 లక్షలమంది స్నానమాచరించారు. పదిలక్షలమంది కల్ప్‌వసిస్ ఇతర భక్తులు వీరిలో ఉన్నట్లు తేలింది. ఒక్క మకరసంక్రాంతి రోజుననే 3.5 కోట్లమంది స్నానమాచరించారు. పౌష్ పూర్ణిమ రోజున కూడా 1.7 కోట్లమంది స్నానం చేసారని అధికారులు తెలిపారు. నగరంలో జనవజీవనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లుచేసారు. జిల్లా యంత్రాంగం ఆంక్షలు కేవలం మహాకుంభ్‌ప్రాంతానికి మాత్రమే పరిమితంచేసారు.

# లాస్ ఎంజెలెస్‌లో మరోసారి కార్చిచ్చు

## గంటల వ్యవధిలోనే వేల ఎకరాలకు దవానలం

**కాలిఫోర్నియా, జనవరి 23:** అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో ఇటీవల చెలరేగిన కార్చిచ్చు ఇంకా ఆరిపోలేదు. దీనికితోడు తాజాగా మరో ప్రాంతంలో కొత్తగా మంటలుచెలరేగాయి. దీంతో మళ్లీ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. కాస్టాయిక్ లేక్ సమీపంలోని కొండల ప్రాంతం నుంచి అగ్నికీలలు విస్తరిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. ఇవి కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే 8 వేలకుపైగా ఎకరాలకు వ్యాప్తించినట్లు తెలిపారు. దీంతో ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే నివాసాలను ఖాళీ చేయాలని హెచ్చరించారు.

కాస్లాయిక్ లేక్ సమీపంలో బుధవారం ఉదయం (అమెరికా కాలమానంప్రకారం) పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. కొన్ని గంటల వ్యవధిలోనే ఈ అగ్నికీలలు 39 చదరపు కిలోమీటర్ల మేర ఉన్న చెట్లను, పొదలను బూడిద చేశాయని అధికారులు వెల్లడించారు. తాజా కార్చిచ్చు మొదలైన ప్రాంతం.. ఇటీవల అగ్నికి ఆహుతైన ఈటన్, పాలిసేడ్స్‌కు కేవలం 64 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఈ ప్రాంతాల్లో మంటలు ఇంకా ఆరలేదు. దీనికితోడు, దక్షిణ కాలిఫోర్నియా నుంచి వీస్తున్న బలమైన గాలులు



మరింత ప్రమాదకరంగా మారాయి. గాలి బలంగా వీస్తుండటంతో మంటలు ఒకచోటు నుంచి మరో చోటుకు వేగంగా వ్యాపిస్తున్నాయి. అగ్నికీలల తీవ్రత దృష్ట్యా మంటలను అదుపు చేయడం అతికష్టంగా మారిందని అధికారులు వెల్లడించారు. అయితే, అగ్నిమాపక సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. తాజా కార్చిచ్చుతో దాదాపు 50 వేల మందికిపైగా ప్రజలు నివాసాలు ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ గంటకు 67 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. గురువారం నాటికి ఇది గంటకు 96 కిలోమీటర్లకు పెరగొచ్చని అంచనావేస్తున్నారు. ఇప్పటికే విమానాలతో వాటర్‌బాంబులను జారవిడుతూ మంటలను అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజెలెస్‌లోని హాలీవుడ్ సహా పలుప్రాం తాల్లో భీకరకార్చిచ్చు చెలరేగిన సంగతి తెలి సిందే. ఆ మంటల ధాటికి 14 వేల నిర్మాణాలు బూడిదయ్యాయి. 28 మంది ప్రాణాలు కోల్పోయారు. పాలిసేడ్స్‌లో మంటలను 68 శాతం అదుపు చేయగా.. ఈటన్‌లో ఫైర్‌ను 91 శాతం అదుపులోకి తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. కానీ, గాలుల కారణంగా ఇవి మళ్లీతీవ్రమవుతున్నాయి.



# ఎవరీ ఉషావాన్స్?

## గూగుల్‌లో తెగ వెతికిన అమెరికన్లు

**వాషింగ్టన్, జనవరి 23:** అమెరికాలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ తన ఆహార్యంతో ఉషావాన్స్ అందరి దృష్టిని ఆకర్షించారు. అమెరికా నూతన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ సతీమణి, భారత సంతతి మహిళ అయిన ఆమె గురించి తెలుసుకొనేందుకు అమెరికన్లు ఆసక్తి చూపిస్తున్నారు. మతం, పౌరసత్వం వంటి వక్తిగత సమాచారం కోసం గూగుల్‌లో సెర్చ్ చేశారు. ఉషా చిలుకూరి అమెరికాలో కాలిఫోర్ని యాలోని శాండియాగో ప్రాంతంలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. యేల్ యూనివర్సిటీ నుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తిచేశారు. న్యాయవిభాగంలో సుదీర్ఘకాలం పనిచేశారు. యేల్ లా స్కూల్‌లోనే ఉషా, జెడి వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే పరస్పరంఇష్టపడ్డారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. హిందూ సంప్రదాయంలో వీరి వివాహం జర గడం విశేషం. ఈ దంపతులకు ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. తన కెరీర్ అడుగడుగునా ఆమె అండగా ఉంటుందని వాన్స్ గతంలో వెల్లడిం చారు.భర్త క్రిస్టియానిటీ, ఆమె హిందూ మతాన్ని అనుసరిస్తున్నారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. అమెరికా రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈహక్కు సంక్రమిస్తుంది. దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూ టివ్ ఆర్డర్ జారీ చేశారు. జన్మతః పౌరసత్వం పొందిన ఉషా వాన్స్‌పై ఈ ఆర్డర్ వల్ల ఎలాంటి ప్రభావం ఉండదు. అది అమలులోకి వచ్చిన తర్వాత పుట్టిన పిల్లలకు మాత్రమే ఆ నిబంధన వర్తిస్తుంది. ఇదిలా ఉంటే.. జెడి వాన్స్ ప్రమాణ స్వీకార సమయంలో ఆమె తన ముగ్గురు చిన్నారులను చూసుకుంటూ.. మరోవైపు భర్త పక్కనే ఉంటూ ప్రతి ఒక్కరిని ఆకర్షించారు.

# దేశాన్ని కుదిపేసిన రైలు ప్రమాదాలు!

**న్యూఢిల్లీ, జనవరి 23:** గత కొంతకాలంగా రైలు ప్రమాదాలు ప్రయాణికులను కలవరానికి గురిచేస్తున్నాయి. గత కొద్దిరోజులుగా రైళ్ల పట్టాలు తప్పడం, మంటలు చెలరేగడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నుంచి మహారాష్ట్రలోని ముంబయికి వెళ్తున్న పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు జల్గావ్ సమీపంలో ప్రమాదానికి గురైంది. రైలు పచోరాపర్ధాడే స్టేషన్ సమయంలో మంటలు చెలరేగాయని ప్రచారం జరిగింది. దాంతో పలువురు ప్రయాణికులు రైలు నుంచి దూకేశారు. ఓవైపు రైలు వెళుతున్న సమయంలోనే కొందరు ప్రయాణికులు దూకడంతో పక్క ట్రాక్‌పై నుంచి వెళుతున్న కర్నాటక ఎక్స్‌ప్రెస్‌వెళ్లడంతో ఢీకొనడంతో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో దాదాపు 13మంది వరకు దుర్మరణం పాలవగా పలువురు గాయపడ్డారు. గత కొన్ని సంవత్సరాల్లో జరిగిన రైలు ప్రమాదాలను పరిశీలిస్తే.. 6 జూన్ 1981 రోజున బీహార్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. రైలు వంతెన దాటుతుండగా భాగమతి నదిలో పడిపోయింది. ఈప్రమాదంలో 750మంది దుర్మరణం చెందారు. 20 ఆగస్టు 1995 రోజున ఫిరోజాబాద్ సమీపంలో కాళింది ఎక్స్‌ప్రెస్‌ను పురుషోత్తం ఎక్స్‌ప్రెస్ ఢీకొంది. ఈ ఘటనలో 305 మంది ప్రయాణికులు చనిపోయారు. 26 నవంబర్ 1998 రోజున జమ్మతావి ఎక్స్‌ప్రెస్ రైలు పంజాబ్‌లోని ఖన్నా వద్ద పట్టాలు తప్పి ఫ్రాంటియర్ గోల్డెన్‌టెంపుల్ మెయిల్ మూడు కోచ్‌లను ఢీకొట్టింది. ఈ ఘటనలో 212 మంది మృతి చెందారు. 2 ఆగస్టు 1999 రోజున కతిహార్ డివిజన్‌లోని గైసల్ రైల్వే స్టేషన్‌లో బ్రహ్మపుత్ర మెయిల్ స్టేషనరీ అవధ్ అస్సాం ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 285 మంది మృతి చెందగా, 300 మంది గాయపడ్డారు.

# జమ్మూకాశ్మీర్ మరణాలకు కారణం విషపూరిత పదార్థాలు

## వెల్లడించిన కేంద్ర మంత్రి జితేంద్రసింగ్

**న్యూఢిల్లీ, జనవరి 23:** జమ్మూకశ్మీర్‌లో చోటు చేసుకుంటున్న మిస్టరీ మరణాలపై కేంద్రమంత్రి జితేంద్రసింగ్ స్పందించారు. వీటికి అంటువ్యాధి కారణం కాదని వెల్లడించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. జమ్ము కాశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో నెలన్నర వ్యవధిలో 17 మంది అనూహ్యరీతిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ మరణాలకు బ్యాక్టీరియా, వైరస్ కారణం కాదని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడయింది. కొన్ని విషపూరిత పదార్థాలను గుర్తించాం. అవి ఏమిటో నిర్ధారించే దిశగా దర్యాప్తు జరుగుతోంది. ఇతర కోణాలను కూడా వదిలిపెట్టడంలేదు. ఏదైనా కుట్ర ఉందని తేలితే తగిన చర్యలు తీసుకుంటాం అని మంత్రి వెల్లడించారు.

ఇదిలా ఉంటే బుధాల్ గ్రామాన్ని ఇప్పటికే అధికారులు కంటైన్‌మెంట్ జోన్‌గా ప్రకటించారు. ఇకపై గ్రామంలో ఎటువంటి ప్రభుత్వ, ప్రైవేట్ సమావేశాలు జరపకూడదని నిషేధాజలు జారీ చేశారు. అయితే బాధిత కుటుంబాలు, వారి సన్నిహితులు ప్రభుత్వ అధికారులు అందించే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, వారి ఇళ్లలో ఉన్న ఇతర పదార్థాలను వినియోగించకూడదని హెచ్చరికలు జారీ చేశారు.

కేసు దర్యాప్తులో భాగంగా బాధిత కుటుంబాల ఇళ్లలోని ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుని పరీక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది. 11 మందితో కూడిన బృందం ఈ మిస్టరీ మరణాలపై దర్యాప్తు చేస్తోంది.

# నిజంగా పొడిచాడా లేక పొడిచినట్లు నటించాడా?

## సైఫ్ ఆలీఖాన్‌కు కత్తిపోట్లపై మంత్రి నితేష్ రాణే



**పూణె, జనవరి 23:** బాలివుడ్‌నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై దాడికి పాల్పడినట్లు చెపుతున్న బంగ్లాదేశ్ నిందితుడు నిజంగానే సైఫ్‌ను పొడిచాడా లేక పొడిచినట్లు నటించాడా అన్న అనుమానాలు పెరుగుతున్నాయని మహారాష్ట్ర మంత్రి నితేష్‌రాణే అనుమానం వ్యక్తంచేసారు. దాడికి సంబంధించిన వివరాలను పరిశీలిస్తే అసలు నిజంగా దాడిజరిగిందా లేక చిత్రంలో నటిస్తున్నట్లు జరిగిందా అని ఆయన వ్యాఖ్యానించారు. పూణెలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అసలు నిజంగా సైఫ్‌ను పొడిచాడా లేక నటించాడా అన్నది కూడా నిర్ధారణ కావాల్సి ఉందన్నారు. బంగ్లాదేశీయులు ముంబయిలో ఏంచేస్తున్నారో ఈసంఘటన రుజువుచేసిందని, రోడ్లక్రాసింగ్‌వద్ద ఉండేవారిని ఇపుడు వారు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నారని గుర్తుచే సారు. అవసరం అయితే సైఫ్‌నుతీసుకెళ్లినా తీసుకుపోతారని అన్నారు. వ్యర్థాలను తొలగించడం మంచిదేనని, ఆసుపత్రినుంచి బయటకు వచ్చేటపుడు సైఫ్‌ను చూసానని పరిస్థితులుచూస్తే ఆతడిని పొడిచారా లేక సైఫ్ యాక్టింగా అన్నది అర్థం కాలేదని రాణే అన్నారు. నడుసునడుస్తూ డ్యాన్సులు చేసిన సైఫ్ అంతత్వరగా కోలుకోగలరా అని సందేహాలు వ్యక్తంచేసారు. ఆయనకు తోడు కేంద్ర మంత్రి నారాయణ్‌రాణె ఎన్సీపీ నాయకులు సుప్రియా సూలే,జితేంద్ర అవధ్‌లను కూడా విమర్శించారు. సైఫ్ ఆలీఖాన్, షారూక్‌ఖాన్, నవాబ్ మాలిక్‌లపై ఆందోళన వ్యక్తం చేయడాన్ని కేంద్ర మంత్రి తప్పుపట్టారు.ఒక హిందూ నటుడు తనకు అవమానం జరిగిందని వాపోయినా పట్టించుకోని నాయకులు ఇపుడు విచారం వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సైఫ్ అలీ ఖాన్, షారూక్‌ఖాన్ ఇలా ఎవరైనా ఇబ్బందిపడితే ప్రతిఒక్కరూ వారిగురించే ప్రస్తావిస్తుంటారని, ఒక హిందూ నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ హింసకుగురయితే ఏఒక్కరు కూడా ముందుకురా లేదని ముంబయి జీతుద్దీన్, బారామతి తాయ్‌లు అప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

# గగన్‌యాన్ పరీక్షలో కీలక పరిణామం

**శ్రీహరికోట (తడ), జనవరి 23 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి త్వరలో ప్రయోగించనున్న గగన్‌యాన్-1 ప్రయోగానికి సంబంధించి కీలక పరిశోధన పూర్తి చేశారు. ఇప్పటికే వివిధ అంశాలుగా గగన్‌యాన్ ముందస్తు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ ఏడాది షార్ నుంచి మానవ రహిత గగన్‌యాన్-1 మిషన్‌ను ఇస్రో ప్రయోగించాలని వడివడిగా అడుగులు వేస్తోంది. కేవలం ప్రయోగం తర్వాత మాత్రమే కాకుండా అంతరిక్షం నుంచి క్రూమాడ్యూల్‌ను స్వేచ్ఛగా వదిలిన తర్వాత జరిగే పరిణామాలు అను కూలంగా ఉండాలని కొన్ని పరీక్షలు చేపట్టింది. ఇందులో భాగంగా క్లిష్టమైన లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టంను రోబోలతో వెళ్లే క్రూ మాడ్యూల్‌తో విజయవంతంగా అనుసంధానం చేసింది. ఇస్రో ఎల్‌పిఎస్‌సి వద్ద ఈ కీలక ఘట్టాన్ని పూర్తి చేసి అనంతరం విఎస్ ఎస్‌సికి పంపిం చారు. అక్కడ కొన్ని పరీక్షలు, ముఖ్యంగా విద్యుత్ వినియోగం వంటి కార్యక్ర మాల ను పరిశోధన చేసి అనంతరం బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ సెంట ర్‌కు తరలిస్తారు.

రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
భారత ప్రభుత్వము, ఆర్థిక మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (బ్యాంకింగ్ విభాగం)
31-31-21, గ్రౌండ్ & 1వ అంతస్తు, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020, ఎ.పి.
ఫోన్: 0891-2957045, ఇ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com
R.P. No.456 of 2018 in OA No. 531 of 2017
కెనరా బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచ్, గుంటూరు
వర్సెస్
M/s. టచ్ టెక్స్‌టైల్స్ మరియు ఇతరులు
విషయం: ఇ-వేలం అమ్మకం వాయిదా ప్రకటన
ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా 02.12.2024 తేదీతో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ప్రకారం https://www.bankeauctions.com వెబ్‌సైట్‌లో 24.01.2025వ తేదీన జరుపవలసిన షెడ్యూలు ఆస్తుల ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం బిడ్లు రానందున, సిహెచ్‌ఆర్ బ్యాంక్ యొక్క అభ్యర్థన మేరకు తేది 07-02-2025 నకు వాయిదా వేయడమైనది. ధరావత్తు మరియు బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది 05-02-2025 మరియు బిడ్స్ హార్డ్‌కాపీలను సమర్పించుటకు ఆఖరు తేది 06-02-2025. తేది 02.12.2024 తో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ఇతర నియమనిబంధనలలో ఏ మార్పు లేదు.
(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది. 22-01-2025 న జారీచేయడమైనది)
(బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె. బంగారాజు)
రికవరీ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా & పారిశుధ్య శాఖ
చిట్ టెండరు నోటీసు
నెం.02/ఉ.టి.ఓ/2024-25, తేది: 22.01.2025
ఉప కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య ఉప విభాగము-1, గుంటూరు పరిధిలో పెదనందిపాడు మండలం, గ్రామములో ZPHS స్కూల్ దగ్గర కల షాపింగ్ కాంప్లెక్స్ వద్ద CC పక్క సైడ్ కవర్ స్లాబ్‌తోసహా నిర్మాణం చేయుటకు అంచనా విలువ: రూ.3.60 లక్షలతో టెండరు పిలువబడుచున్నది. టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది: 03.02.2025, సా.5.00 గం. వరకు. ఇతర వివరాలను ఈ కార్యాలయము నందు పొందగలరు.
సం/- ఉప కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పా. ఉప విభాగము-1, గుంటూరు
DIPR.No.15203/CL/Advt/1/1/2022-23, తేది: 23.01.2025

24-1Pg6exHMNWJQE.qxd:24-1Pg6exHMNWJQE.qxd 01/01/01 9:59 AM Page 1



# కేబుల్ ఆపరేటర్ల రూ. 100 కోట్ల పెనాల్టీలు మాఫీ

## - ఎపిఎస్ ఎఫ్ఎల్ చైర్మన్ జీవీ రెడ్డి



**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఎఫ్ఎల్‌లో మరో 200 మందిని ఉద్యోగులను తాజాగా తొలగించామని ఏపీఎస్ ఎఫ్ఎల్ చైర్మన్ జీవీ రెడ్డిచెప్పారు విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు.ఇప్పటి వరకు తొలగించిన ఉద్యోగుల సంఖ్య 600 కు చేరిందని అన్నారు. పారదర్శక విధానంలో ఉద్యోగాల నియామకాలు చేస్తామని స్పష్టం చేశారు. జాబ్ నోటిఫికేషన్లు ఇచ్చి సమర్థత, అర్హత ఉన్నవారికే ఉద్యోగాలిస్తామని ప్రకటించారు. జగన్ ప్రభుత్వంలో కొందరు కేబుల్ ఆపరేటర్లపై రూ.100 కోట్లు పెనాల్టీలు వేశారని అన్నారు. నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రూ. 100 కోట్ల పెనాల్టీలను మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వంలో వినియోగదారులకు రెంటల్ పేరిట బాక్స్‌లు ఇచ్చారని అన్నారు. ప్రతి నెల ప్రతి కనెక్షన్‌కు రూ.59ల చొప్పున అక్రమంగా వసూలు చేశారని ఆరోపించారు. లోకేష్ జన్మదినం సందర్భంగా రెంటల్స్ వసూలు మొత్తాన్ని రద్దు చేస్తున్నామని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఫైబర్ నెట్‌లో ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా , అక్రమంగా నియమించారని ఆరోపించారు. ఏపీఎస్ ఎఫ్ఎల్‌లో మరో 200 మందిని ఉద్యోగులను తొలగించామని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. మేము రాజకీయం కోసం అడ్డగోలు ఆరోపణలు చేయం. ఆధారాలతోనే అక్రమార్కులపై చర్యలు తీసుకుంటాం. వైసీపీ ప్రభుత్వం ఫైబర్ నెట్‌ను రూ. 900 కోట్ల నష్టాలు మిగిల్చి రూ.1260 కోట్లు అప్పుల పాల్జేసిందని ఆరోపించారు. ఏపీఎస్ ఎఫ్ఎల్‌ను అభివృద్ధి చేసేందుకు రూ.2500కోట్లు పెట్టుబడులు కావాలి .. నిధుల సమీకరణ చేస్తున్నాం. ఏపీఎస్ ఎఫ్ఎల్‌కు సెట్ టాప్ బాక్సులు సరఫరా చేసేందుకు ఆసక్తి ఉన్నవారు ముందుకు రావాలి. పూర్తిగా పారదర్శకంగా విచారణ జరుపుతున్నాం. ఏపీఎస్ ఎఫ్ఎల్ ప్లాన్లను రివైజ్ చేస్తాం. వీలైనంత తక్కువ ధరకు ఫైబర్ నెట్‌ను ప్రజలకు అందిస్తాం . పేదల కోసం బేసిక్ ప్యాకేజీని తక్కువ ధరకు అందిస్తాం. ప్రైవేటు వారితో పోల్చితే సగం ధరలకే నాణ్యమైన సేవలను అందించేందుకు మేం సిద్ధం. ప్రైవేటు ఆపరేటర్ల కంటే తక్కువ ధరకే ఇంటర్నెట్‌తో కూడిన కేబుల్ సేవలు అందిస్తాం. తిరుమల కొండపై ఉన్న అన్ని కార్యాలయాలు, దుకాణాలు, ఇళ్లకు ఉచితంగా ఏపీ ఎస్ఎఫ్ ఎల్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తున్నాయని ఉద్ఘాటించారు. తండ్రి సీఎం అయినప్పటికీ మంత్రి నారా లోకేష్ సొంత కాళ్లపై నిలబడి ఎదిగారని తెలిపారు. విద్యా మంత్రిగా ఆ శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని చెప్పారు. ఏపీఎస్ ఎఫ్ఎల్‌కు పెట్టుబడులు వస్తున్నాయన్నారు.

## నేతాజీ జయంతి సందర్భంగా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఘన నివాళులు

**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన నివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని చంద్రబాబు అన్నారు. స్వతంత్ర భారతావని కోసం ఆయన చేసిన పోరాటం అనన్య సామాన్యమని కీర్తించారు. దేశం కన్నా ఏదీ మిన్న కాదు అని చెప్పిన ఆ యోధుని స్ఫూర్తి ఎప్పటికీ అనుసరణీయమేనని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. నేతాజీ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

## మంత్రి లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి శుభాకాంక్షలు!

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఖఎక్స్ఖ (ట్విట్టర్) వేదికగా పోస్టులు పెట్టారు.

"పుట్టినరోజు శుభాకాంక్షలు నారా లోకేశ్. మన రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు పెట్టుబడుల కోసం దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొంటున్న నీకు నా ఆశీస్సులు ఉంటాయి. ఈ ఏడాది కూడా నీకు విజయం, అంతులేని ఆనందంతో నిండి ఉండాలని కోరుకుంటున్నాను. ఆల్ ది బెస్ట్ నానా!" అని భువనేశ్వరి ట్వీట్ చేశారు.

"నాపై మీ ప్రేమ, అంకితభావానికి కృతజ్ఞురాలిని. మీరు చేసే ప్రతి పనికి నేను చాలా గర్వపడుతున్నాను. ముఖ్యంగా ఈ రోజు మీరు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో మన రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు. ఈ సంవత్సరం కూడా మీకు అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నాను. హ్యాపీ బర్త్‌డే లవ్ ఆఫ్ మై లైఫ్" అని బ్రాహ్మణి పోస్ట్ చేశారు. ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా మంత్రికి శుభాకాంక్షలు వెల్లువెత్తున్నాయి. లోకేష్‌కు రాజకీయ, సినీ ప్రముఖులు బర్త్‌డే విషెస్ చెబుతున్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కూడా లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు టీడీపీ నేతలు. ఆయా నియోజకవర్గాల్లో కేక్ కటింగ్ చేసి, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. టీడీపీ కేంద్ర కార్యాలయంలో లోకేష్ బర్త్‌డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. అలాగే రక్తదాన శిబిరం నిర్వహించారు.

**లోకేష్‌కు బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపిన మెగాస్టార్**

మెగాస్టార్ చిరంజీవి కూడా ఏపీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ..'ప్రియమైన నారా లోకేష్ . ఏపీ మరింత అభివృద్ధి సాధించడం కోసం , తెలుగు ప్రజలకు సేవ చేయాలనే మీ అభిరుచి, నిర్విరామ కృషి హర్షణీయం. మీ అన్ని ప్రయత్నాలలో విజయం సాధించాల్లి అంటూ చిరంజీవి ఎక్స్‌లో పోస్టు చేశారు.

# సమగ్ర సంస్కరణలతో అటవీ శాఖ కళకళలాడాలి

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అటవీశాఖకు ఎదురవుతున్న సవాళ్లను, శాఖాపరంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ ప్రాధాన్య క్రమంలో మార్పులు తీసుకురానున్నట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. గత ఆరు నెలలుగా పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలపై పూర్తి స్థాయిలో దృష్టి నిలిపి, గ్రామీణ పాలన, క్షేత్రస్థాయి పర్యటనలు, అభివృద్ధి, సంస్కరణలతో తనదైన ముద్ర వేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తాజాగా అటవీశాఖలో సమగ్ర మార్పుల మీద దృష్టి సారించారు. దశాబ్దాలుగా అటవీ శాఖలో ఉన్న సమస్యలు, పరిష్కారం మార్గాలపై సత్వరమే నివేదిక సిద్ధం చేయాలని శాఖ పి.సి.సి.ఎఫ్. మరియు హెచ్.ఓ.ఎఫ్.ఎఫ్.ను ఆదేశించారు. గత కొన్నేళ్లుగా అటవీ శాఖ సరైన ప్రగతిని సాధించలేకపోయిందని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కల్యాణ్ గుర్తించారు. సమర్థత కలిగిన నాయకత్వం అటవీ శాఖకు ఉన్నప్పటికీ సరైన ఫలితాలు సాధించలేకపోయిందని, దీన్ని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. శాఖలో పూర్తిస్థాయి మార్పుచేర్పులతో మళ్లీ అటవీశాఖ రాష్ట్ర అవసరాల్లో, అభివృద్ధిలో ప్రాధాన్య స్థానంలో నిలిపేందుకు ప్రవన్ కల్యాణ్ ప్రయత్నం మొదలుపెట్టారు. నూతనోత్తేజంతో, అద్భుత ప్రగతిలో అటవీ శాఖ పచ్చగా కళకళలాడాలని పవన్ కళ్యాణ కోరుకుంటున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అటవీ శాఖ భూముల పరిరక్షణను తొలి ప్రాధాన్యంగా తీసుకున్నారు. ముఖ్యంగా కడప అటవీ డివిజన్ పరిధిలో అటవీ భూముల ఆక్రమణలపై ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఆ డివిజన్ పరిధిలో విలువైన భూములు, భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే భూములను రక్షించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నారు. భూములకు కంచెలు వేయడం, పరిరక్షణకు నిఘా చర్యలు ఉంటాయి. ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట శేషాచలంలో లభ్యమయ్యే ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయడంపైనా ఉప ముఖ్యమంత్రివర్యులు పకడ్బందీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రం నుంచి వేర్వేరు మార్గాల్లో ఇతర రాష్ట్రాల సరిహద్దుల ద్వారా అక్రమ రవాణా అవుతున్న ఎర్రచందనాన్ని అరికట్టాలని భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లోని పోలీసులకు దొరుకుతున్న ఎర్రచందనాన్ని వారు అక్కడే వేలం వేస్తున్నారు. ఇటీవల కర్ణాటక పోలీసులు రూ.100 కోట్ల ఎర్రచందనం పట్టుకొని అక్కడే వేలం వేశారు. దీనివల్ల రాష్ట్ర ఆదాయం తగ్గుతోంది. రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన నిఘా ఎర్రచందనం అక్రమ రవాణా విషయంలో ఉంచాలని భావిస్తున్నారు.అటవీ శాఖలో నెలకొన్న సిబ్బంది కొరత సమస్యపై పవన్ కల్యాణ్ దృష్టి సారించారు. సిబ్బంది తక్కువగా ఉండటం కూడా నిర్ణయాల అమలుకు ప్రధాన అడ్డంకిగా మారిందనే అంశంపై చర్చించారు.

సిబ్బంది నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్తానని ఉప ముఖ్యమంత్రివర్యులు తెలిపారు. ఇక నగర వనాలు, ఏకో టూరిజం అభివృద్ధి పైనా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లనున్నారు.

# రాష్ట్రంలో టైర్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన సహాకారం: మంత్రి లోకేష్

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో



కాంటన్ ఆఫ్ వాడ్ స్టేట్ కౌన్సిలర్ క్రిస్టెల్లాతో లోకేష్ బేటీ

టైర్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన సహకారాన్ని ఏపీ ప్రభుత్వం అందజేస్తుందని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.. టైర్ టెక్నాలజీ ఆవిష్కరణలు, రాష్ట్ర నాలెడ్జ్ ఎకానమీకి దోహదపడేలా ఏపీలో ఆర్అండ్‌డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ను ఏర్పాటు చేయాలని అపోలో టైర్స్ వైస్ ఛైర్మన్ నీరజ్ కన్వర్ ప మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆటోమేటివ్ పరిశ్రమలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ లో కొత్త టైర్ తయారీ యూనిట్ ను ఏర్పాటు చేయాలని కోరారు. టైర్ టెక్నాలజీ ఆవిష్కరణలు, రాష్ట్ర నాలెడ్జ్ ఎకానమీకి దోహదపడేలా రాష్ట్రంలో ఆర్ అండ్ డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో టైర్ల తయారీ యూనిట్ ఏర్పాటు, గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పెట్టుబడులు, స్విస్ సాంకేతిక సాయం తదితర అంశాలపై మంత్రి నారా లోకేశ్ దావోస్ పర్యటనలో భాగంగా పెట్టుబడుల కోసం ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు.పెట్టుబడిదారి సంస్థలతో సంప్రదింపులు కొనసాగిస్తున్నారు.. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను వారికి వివరించారు. భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి దాటే వరకు వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో లోకేశ్ భేటీలు కొనసాగాయి.

టైర్ల తయారీ, నిర్వహణలో శ్రామికశక్తిని తయారుచేసేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల కోసం స్థానిక విద్యాసంస్థలతో కలసి పనిచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.స్థానిక వ్యవసాయ రంగానికి మద్ధతు ఇవ్వడానికి రబ్బరు తోటలు, ప్రాసెసింగ్ కోసం మోలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టాలని లోకేశ్ కోరారు. ఏపీలో పర్యావరణ సుస్థిరత, సమాజాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. అందుకే కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తులపై సహచర ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అపోలో టైర్స్ వైస్ ఛైర్మన్ నీరజ్ కన్వర్ తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ 2030నాటికి రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ఏడున్నర లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని లోకేశ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 రెన్యువబుల్ ఎనర్జీ పరిశ్రమ విడిభాగాల తయారీని కూడా ప్రోత్సహిస్తుందన్నారు. ఎన్విజన్ సీఈఓ లీ జంగ్ తో మంత్రి భేటీ అయ్యారు. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఏపీలో పూర్తి అనుకూల వాతావరణం నెలకొని ఉందని లోకేశ్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో రెన్యువబుల్ ఎనర్జీ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటుచేసి, ప్రోత్సాక ప్రయోజనాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. గ్రీన్ ఎనర్జీ ట్రాన్సిషన్స్ కు సంబంధించిన ప్రాజెక్టులు, సంబంధిత స్టార్టప్ లకు ప్రతిభావంతులైన వర్క్ ఫోర్స్ ను అభివృద్ధి చేసేందుకు శిక్షణా కార్యక్రమాలు, వర్క్ షాపులు నిర్వహించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తిపై డైరక్టర్ల బోర్డులో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎన్విజన్ సీఈఓ లీ జంగ్ తెలిపారు.

## మారుమూల 90 గిరిజన గ్రామాలకు

# రహదారుల నిర్మాణం



### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం కీలక నిర్ణయం

### - 76 రహదారి పనులకు రూ.275 కోట్లు ఖర్చుకు ఆమోదం

**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమం కింద 90 మారుమూల గిరిజన గ్రామాలకు రహదారుల నిర్మాణం కోసం ప్రభుత్వం పాలనా అనుమతులు జారీ చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ 76 రహదారి పనులకు రూ.275 కోట్లు ఖర్చు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ విజ్ఞప్తికి స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేసిందని జెఎస్పీ రాష్ట్రం కార్యాలయం విడుదల చేసిన సమాచార ప్రకటనలో వివరించింది.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల గిరిజన ప్రాంతాల్లో పర్యటించి త్వరితగతిన మారుమూల ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.275 కోట్లతో పనులు చేపట్టేందుకు పాలనానుమతి జారీ చేసింది. ఈ మేరకు పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు స్వస్తి పలికేందుకే రహదారుల నిర్మాణం చేపట్టామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అల్లూరి జిల్లాలో పర్యటించిన పవన్ కల్యాణ్ పలు రోడ్ల నిర్మాణానికి, పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గిరిజనులకు కష్టాల్లో తోడుగా ఉన్నామని చెప్పటానికే మన్యం జిల్లాలో పర్యటిస్తున్నానని పవన్ చెప్పారు. మెత్తం 100 కి.మీ మేర 120 రోడ్లకు పవన్ శంకుస్థాపన చేశారు. డోలీ మోతలు లేని రాష్ట్రం దిశగా ముందుకెళ్తున్నామని పవన్ కల్యాణ్ అన్నారు. అంతే కాకుండా 5 ఏళ్ల పాటు రహదారి నిర్వహణ కోసం రూ.18.76 కోట్లు వ్యయం చేసేందుకు అనుమతి మంజూరు చేసింది. పీఎం జన్ మన్ కార్యక్రమంలో భాగంగా కేంద్రం నుంచి రూ.163 కోట్లు, రాష్ట్ర వాటాగా రూ.111 కోట్లలను రహదారుల నిర్మాణానికి ఖర్చు చేయనున్నారు. 90 పీవీటీజీ గ్రామాల్లో పీఎం జన్ మన్ కింద 76 రహదారి పనులు చేపట్టాలని నిర్ణయించారు.

# డిసెంబర్ 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాం

## - జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ, జనవరి23 ,ప్రభాతవార్తప్రతినిధి:** డిసెంబర్ 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామని నిర్వాసితులకు కూడా పూర్తి న్యాయం చేస్తామని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం ఆయన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో జరుగుతున్న నూతన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు.ఈ అంశాలను మంత్రి నిమ్మల రామానాయుడు తన "ఎక్స్" ఖాతా ద్వారా వెలువరించారు. జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో విధ్వంసం జరిగిందని ఆయన ఆరోపించారు. సీఎం చంద్రబాబు షెడ్యూల్ ప్రకటించినట్లుగానే జనవరిలోనే డయా ఫ్రం వాల్ పనులు మొదలుపెట్టాం.. డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు సగం పూర్తవ్వగానే, ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు కూడా మొదలుపెడతాం అని ఆయన అన్నారు. గతంలో 18 నెలలు కష్టపడి చంద్రబాబు డయా ఫ్రం వాల్ నిర్మిస్తే, జగన్ విధ్వంసం చేశాడు. జగన్ తుగ్లక్ పాలన ఫలితంగా పోలవరం ప్రాజెక్ట్ మరో 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందని ఆయన విమర్శించారు. పాత డయా ఫ్రంవాల్ బదులు కొత్త డయా ఫ్రం వాల్ నిర్మాణం వల్ల మరో వెయ్యి కోట్లు అదనపు భారం పడింది. ఏడేళ్ళ క్రితం పోలవరం నిర్వాసితులకు రూ. 800 కోట్లు పరిహారం అందించిన చంద్రబాబే మరలా ఇప్పుడు మరో రూ. 1000 కోట్లు పరిహారం అందించారని వెల్లడించారు. 2019 ఎన్నికల ముందు పోలవరం నిర్వాసితులకు అదనంగా రూ. 10 లక్షల రూపాయల పరిహారం అందిస్తానని చెప్పి.. గెలిచాక జగన్ నిర్వాసితులను మోసం చేశాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్రాన్ని ఒప్పించి రూ. 12159 కోట్లు తీసుకొచ్చాం అని మంత్రి అన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగేలా, ప్రాజెక్టు నిర్మాణంతో పాటే, సమాంతరంగా పునరావాస కాలనీలు సైతం నిర్మిస్తాం. పోలవరం ప్రాజెక్టు పనులను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి, గోదావరి జలాలను ఇటు ఉత్తరాంధ్ర, అంటు రాయలసీమకు తీసుకెళ్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేయడంతో పాటు నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తాం అని స్పష్టం చేశారు

## నేడు సచివాలయం మొదటి భవనం వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ

**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** :ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రతి ఏటా జనవరి 25వ తేదీన దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా వెల్లడించారు.రాష్ట్ర సచివాలయానికి ఈనెల 25వతేదీ సెలవు దినమైనందున 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఈనెల 24వ తేది శుక్రవారం ఉ.11 గం.లకు సచివాలయం మొదటి భవనం ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున సచివాలయం లో గల అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఈజాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ముకేశ్ కుమార్ మీనా తెలియజేశారు.

## కార్యదక్షతగల నాయకులు లోకేష్ : యంపి కేశినేని



లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

**విజయవాడ, జనవరి 23, ప్రభాతవార్త** రాజకీయాల్లో కార్యదక్షత కలిగిన నాయకుడు రాష్ట్ర ఐటిశాఖా మంత్రి నారా లోకేష్ అని విజయవాడ యంపి కేశినేని శివనాథ్(చిన్ని)కొనియాడారు. లోకేష్ జన్మదినోత్సం సందర్భంగా విజయవాడ తూర్పు నియోజకవర్గం 4వ డివిజన్ శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీలో గురువారం ఉదయం తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, టిడిపి రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులతో కలిసి లోకేష్ జన్మదినోత్స వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా కేకుకోసి మిఠాయిలు పంచారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఈసందర్భంగా రూ.19.92లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న సిసిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా చిన్ని మాట్లాడుతూ యువగళం పాదయాత్ర చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన లోకేష్ ప్రజల సమస్యల్ని అర్థం చేసుకున్నారని, వాటి పరిష్కారానికి కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. పట్టుదల క్రమశిక్షణ గలిగిన నాయకుడు లోకేష్ అని రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రశంసల వర్షం కురిపించారు. టిడిపి రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో టిడిపి అధికారంలో ఉన్నపుడు ఐటి,పంచాయతీరాజ్‌శాఖా మంత్రిగా పనిచేసిన రెండేళ్ళ కాలంలోనే లోకేష్ గ్రామాల అభివృద్ధికి ఎనలేని కృషిచేసారని తెలిపారు.

# అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## .- టిడిపి రాష్ట్ర విభాగం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ వర్గాలకు చెందిన అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఏపీ ప్రభుత్వం,తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉన్నాయని టీడీపీ ఏపీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేసారు.ఆర్టీసీలో బీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఆర్టీసీ కార్మిక సంక్షేమ అంశాలను,సంస్థలోని బీసీ ఉద్యోగులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.ఏపీ పి.టి.డి బిసి(ఆర్టీసీ)ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పీ శేషగిరిరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆయన కార్యాలయంలో కలసి వివిధ సమస్యలపై వినతి పత్రం అందజేసారు.కీలకంగా ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత ఆర్టీసి బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఆర్టీసీలోని బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి విశేషంగా ఉపయోగపడుతున్న జాయింట్ మీటింగ్ లను నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేసారు.ఆర్టీసీలో సుమారు 47 శాతానికి పైగా ఉన్న బిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి విశేషంగా ఉపయోగపడుతున్న ఈ గ్రీవెన్స్ జాయింట్ మీటింగ్లను పునరుద్ధరించాలని కోరుతూ వారికి అసోసియేషన్ తరపున వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గారు స్పందిస్తూ బీసీ ఉద్యోగులకు మేలు చేసే గ్రీవెన్స్ జాయింట్ మీటింగ్ పునరుద్ధరించుటకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారు మమ్ముల. తిరుపతి రావు, సభ్యులు వి.జానకిరామ్, కె. చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ఉద్యోగుల సమస్యలపై టిడిపి విభాగం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎంప్లాయిస్

## చెస్‌విజేతలకు బహుమతులు అందచేసిన యంపి కేశినేని చిన్ని

**గన్నవరం, జనవరి 23, ప్రభాతవార్త :** చెస్‌పోటీల విజేతలకు విజయవాడ యంపి కేశినేని శివనాథ్(చిన్ని) రూ.1.12లక్షల నగదు బహుమతులు అందచేసారు. గన్నవరం మండలం ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర వ్వహించిన బొబ్బా రత్నారావు మెమోరియల్ చెస్‌టోర్నమెంటు విజేతలు గురువారం విజయవాడలోని గురునానక్ కాలనీలోని ఎన్‌టిఆర్ భవన్‌లో యంపి చిన్నిని కలిసారు. ఈసందర్భంగా విజేతలకు



అభినందించిన ఆయన నగదు బహుమతులు అందించారు. ఈటోర్న మెంట్‌లో చిరాగ్ కొమ్మినేని విజేతగా నిలువగా, శౌర్య కోడూరు ద్వితీయస్థానంలోనూ, హర్షితసాయి మూడవస్థానంలో నిలిచారు. మొదటి తరగతి చదువుతున్న విద్యార్థుల్లో యెర్నేని రాఫ్విక్, కెవల్ జైన్, కొల్లి సహస్రలు మొదటి మూడుస్థానాల్లో నిలిచారు. మొదటి తరగతి నుండి ఎడవ తరగతి వరకు తరగతుల వారీగా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేసారు. ఈకార్యక్రమంలో కోచ్ విఆర్, అకాడమీ అధ్యక్షులు బొబ్బా శ్రీనివాస్‌కుమార్, కార్యదర్శి ఎన్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్యదర్శులు

**విజయవాడ జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని గురువారం రాష్ట్రసచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సీఎం ముఖ్యకార్యదర్శి యం. రవిచంద్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, సియం కార్యదర్శులు ఎవి.రాజమౌళి ప్రద్యుమ్న సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. మాతృభూమి దాస్య శృంఖలాల నుండి విముక్తి చేయడానికి ఆనాటి అత్యున్నత సర్వీసైన ఐపిఎస్‌ను తృణప్రాయంగా త్యజించిన ఘనుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని వారు ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.

ఆనడు భారతీయులను బానిసలుగా చూస్తున్న ఆంగ్లేయులను మన దేశం నుండి తరిమివేయాలనే లక్ష్యంతో సాయుధ పోరాటమే శరణ్యమని భావించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ అని వారు పేర్కొన్నారు.

24-1P□g7exHMNWJQE.qxd:24-1P□g7exHMNWJQE.qxd 01/01/01 9:58 AM Page 1



# పని ఒత్తిడిలో ఉన్నా ఫిట్‌నెస్‌కు సమయాన్ని కేటాయించాలి

## పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** హైదరాబాదు సిటీ పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025 విజయోత్సవ ముగింపు వేడుకలు గోషామహల్ పోలీసు స్టేడియంలో అద్భుతంగా జరగాయి. ఈ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పురుషులు, మహిళలు 100 మీటర్ల పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్, గుర్రాల జంపింగ్, పెగ్గింగ్, అబ్బుర పరిచే నృత్య ప్రదర్శనలు, దేశభక్తి గీతాలతో అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో విజేతలకు ట్రోఫీలు, పతకాలు ప్రదానం చేశారు. నాలుగు రోజులుగా జరిగిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ హెడ్ క్వార్టర్స్ అన్నింటిలోను మొదటి విజేతగా, టాస్క్‌ఫోర్స్ జట్టులకు రెండో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శాంతికుమారి మాట్లాడుతూ హైదరాబాద్ సిటీ పోలీసుల వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహణ, చేస్తున్న కృషి చాలా బాగుంది అని కొనియాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడా సమయము ఉండాలి అన్నారు. పోలీసులు ఎంత పని వత్తిడిలో ఉన్నా ఫిట్ నెస్ కోసం సమయాన్ని కేటాయించాలని అన్నారు. క్రీడలు ఆడడము వలన శారీరకంగా కాకుండా మానిసికంగా దృఢంగా ఉంటారని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరికొన్ని నిర్వహించాలి సూచించారు.

సివి ఆనంద్ మాట్లాడుతూ ఉద్యోగుల పోటీ తత్వాన్ని, క్రీడా స్ఫూర్తిని చూసి వారిని కొనియాడారు. క్రీడల వలన సంకల్ప శక్తి, ఒడిదుడుకులను అధిక మించే సామర్థ్యాన్ని పెంచి ,ఆత్మ విశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు. వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ సక్సెస్ చేసినందుకు అధికారులను ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో హైదరాబాదు సిటీ పోలీసుకు చెందిన దాదాపు 2000 మంది పురుషులు మహిళలు వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొన్నారని అన్నారు. మరి కొన్నిరోజుల్లో స్టేట్ లెవల్‌లో ఛాంపియన్ షిప్‌లు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి లాఅండ్ ఆర్డర్ అడిషనల్ సిపి విక్రమ్‌సింగ్ మాన్, ఐపిఎస్ అధికారులు నందితా మాన్, ట్రాఫిక్ అడిషనల్ సిపి పి.విశ్వప్రసాద్, అడ్మిన్ జాయింట్ సిపి పరిమళ హానా నూతన్, డిసిపి రక్షిత కృష్ణ మూర్తి ఇతర విభాగాల అధికారులు, క్రీడల్లో పాల్గొన్న ఉద్యోగులు పాల్గొన్నారు.



పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు వేడుకల కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి


వార్డు సభలో అధికారులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

# రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

## రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్‌రూరల్/హుస్నాబాద్‌టౌన్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేషన్‌కార్డుల జారీ, కార్డుల్లో మార్పులు చేర్పుల ప్రక్రియ నిరంతరం జరిగేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో పలు వార్డులో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు హాజరైన ఆయన 15వ వార్డులోని ప్రజాపాలన వార్డు సభలో పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేసే సం క్షేమ పథకాల విషయంలో రాజకీయ నాయకులు, మంత్రి, ఎమ్మెల్యేల ప్రమేయం ఉండదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీఒక్కరికి నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను న్యాయపరంగా, పారదర్శకంగా మంజూరు చేస్తామన్నారు. 2 లక్షల వరకు రుణం తీసుకుని మాఫీ కాని రైతుల రుణ మాఫీ మార్చిలో షెడ్యూల్‌పెట్టి మాఫీ చేస్తామన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ సమస్యను పరిష్కరించే బాధ్యత తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. బ స్టాండ్ ఆవరణలో గురువారం మంత్రి పొన్నం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో సంచారచేపల విక్రయాల వాహనాన్ని అంతకపేటకుచెందిన శ్రీలక్ష్మి, కాశబోయిన సంగీతబృందం సభ్యులకు అందజేశారు.

# నేడు టెట్ 'కీ' విడుదల.. నెలాఖరుకు ఫలితాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 23:** తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టిజి టెట్) ఫలితాలు ఈ నెలాఖరుకు విడుదల కానున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించిన ప్రిలిమినరీ 'కీ' శుక్రవారం విడుదల కానుంది. ఈ నెల 27 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. అనంతరం పాఠశాల విద్యాశాఖ తుది కీ ఖరారు చేసి ఫలితాలను ప్రకటించనున్నారు. ఈనెల 2న ప్రారంభమైన టెట్ పరీక్షలు పది రోజుల పాటు 20 సెషన్లలో నిర్వహించారు. టెట్ పరీక్షలకు మొత్తం 2,75,753 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 2,05,278 మంది(74.44 శాతం) హాజరయ్యారు. టెట్ పేపర్ 1కు 94,327 మంది దరఖాస్తు చేసుకోగా, 69,476 మంది(73.65 శాతం) హాజరు కాగా, పేపర్ 2 మ్యాథ్స్ అండ్ సైన్స్‌కు 93,263 మంది దరఖాస్తు చేసుకోగా, 69,390 మంది(74.40 శాతం), పేపర్ 2 సోషల్ స్టడీస్‌కు 88,163 మంది దరఖాస్తు చేసుకోగా, 66,412 మంది(75.33 శాతం) హాజరయ్యారు.

# బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలి: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రతి బిసి కుటుంబానికి 10 లక్షల సబ్సిడీ రుణాలు కేటాయించాలని, అందుకు బడ్జెట్‌లో బిసి కార్పొరేషన్లకు ఇచ్చే రుణాల కోసం 4వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గురువారం బిసి భవన్‌లో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెరుకు మణికంఠ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి కులాల అభివృద్ధికి ప్రతి బిసి కుటుంబానికి రూ. 10 లక్షలు మంజురు చేస్తూ బిసి 'బందు పథకం' ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న 12 కుల ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలని, అలాగే 30 కులాలకు కార్పొరేషన్లు లేవు. వీటికి కూడా చైర్మన్లు, ఇతర పాలక మండళ్లతో పూర్తిస్థాయిలో కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఓవర్‌సిస్ స్కాలర్ షిప్‌కు దరఖాస్తు చేసుకున్నవారిందరికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు.



డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్న ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి నేతలు

# మెడికల్ మాఫియా దందాను అరికట్టాలి

## ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రైవేట్, కార్పొరేట్ మెడికల్ మాఫియా దందాను అరికట్టాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి కార్యదర్శి కె.ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్‌లు డిమాండ్ చేశారు. గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కోఠిలోని డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా నిర్వహించి, కార్యాలయంలోకి చొచ్చుకెళ్లున్న నేపథ్యంలో పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్న ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య ధోరణి వీడాలని, రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని, ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న భర్తీ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి, మందుల కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నడుస్తున్న ఆసుపత్రులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం స్పందించి, వైద్య ఆరోగ్యశాఖను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని, లేనిపక్షం పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు టి.సత్యప్రసాద్, శ్రీమాన్, షేక్ మహ్మద్, పి.శివకుమార్, మజీద్ అలీఖాన్, మధు, కళ్యాణ్, అనిల్‌కుమార్, శేఖర్, వీరేశ్, భాను, సంజయ్, నగేష్, శివకుమార్, జెట్టి శ్రీనివాస్, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు రూ.20 కోట్లు మంజూరు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద 20 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. రాష్ట్రంలో నిలిపివేసిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం పునరుద్ధరించనున్నట్లు ఇటీవలే ప్రకటించింది. ఇందులో భాగంగా తొలి విడతలో భాగంగా 20 కోట్ల రూపాయల మేర నిధులు మంజూరు చేస్తూ వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పంట దిగుబడి పెంచేలా ప్రభుత్వం రైతాంగానికి అధునాతమైన యంత్ర పరికరాలు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధమవుతున్నారు. యాసంగి పంట కాలం నుంచే రైతులకు 50 శాతం రాయితీపై పంపిణీ చేయాలనే దిశగా చర్యలు చేపట్టారు. కొన్నేళ్లుగా ఈపథకం నిలిచిపోవడంతో రైతులు పంటదిగుబడికి ఇబ్బందులు ఎదుర్కొన్నారని వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారు. కాంగ్రెస్ హయాంతో ఇలాంటి సమస్యలు ఉండకూడదని నిర్ణయించారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న పోలీసులు

## డిజిపి డాక్టర్ జితేందర్


మాట్లాడుతున్న డిజిపి డాక్టర్ జితేందర్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 23, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోలీసులు పనిచేస్తున్నారని డిజిపి డాక్టర్ జితేందర్ తెలిపారు. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్‌ను ఆవిష్కరించడానికి మెదక్ జిల్లాకు వచ్చిన డిజిపి జితేందర్ సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని శిలాఫలకంతో ప్రారంభించారు. తదుపరి పోలీస్ కవాతులో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాకు మంచి పరేడ్ గ్రౌండ్ రావడం శుభ సూచకమన్నారు. పోలీసులకు సంబం ధించిన ప్రతి విషయన్ని ప్రభుత్వం దగ్గర తీసుకు వెళ్తానన్నారు. ఆరోగ్య భద్రత కోసం కూడా 75 కోట్లు విడుదలైనట్లు తెలిపారు. మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి నిబద్ధత, క్రమశిక్షణ గల అధికారిగా ప్రథమ స్థానంలో నిలుస్తారన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ పోలీసులు క్రమశిక్షణ గల పోలీసులుగా పేరు సంపాదించుకున్నారని అన్నారు. ప్రజల శాంతిభద్రత పరిరక్షణ విషయంలో పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారని వివరించారు. తెలంగాణ పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉందని, టెక్నాలజీని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసులను త్వరితగతిన ఛేదించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ శాఖకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని చెప్పారు. సైబర్ క్రైమ్‌తో 180 కోట్ల రూపాయలు రికవరీ చేశామని, 300 కోట్లను వేరే అకౌంట్‌లలోకి వెళ్లకుండా అడ్డుకున్నామని తెలిపారు. మెదక్ ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ పోలీసులంటే 24 గంటలు డ్యూటీలో ఉండే వ్యక్తులని, పోలీస్ మిత్రులకు మెడికల్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో సీసీ టీవీలు పని చేయడం లేదని, మండల కేంద్రంలో సిసి టీవీ నిర్వాహణకు సహకరించాలని డీజీపీని ఎంపీ కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాటకరంగ ప్రోత్సాహానికి రసరంజని ఆడియన్స్ క్లబ్

## ప్రభుత్వ పూర్వ సలహాదారు కె.వి.రమణాచారి


మంజుభార్గవిని స్మారక పురస్కారంతో సత్కరిస్తున్న రమణాచారి, రామకోటేశ్వరరావు, విజయభాస్కర్, విజయలక్ష్మి, కామేశ్వరరావు తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 23, ప్రభాతవార్త :** రసరంజని ఆధ్వర్యంలో ప్రతీనెలాఖరులో టిక్కెట్‌కొని నాటకం చూడండి అనే నినాదంతో ప్రదర్శిస్తున్న నాటకాలను చూడడానికొచ్చిన ప్రేక్షకుల అనుభూతిని అక్షరరూపంతో స్ఫూర్తి కలిగించడంతోపాటు నాటకరంగం, కళాకారుల్ని మరింతగా ప్రోత్సహించడానికి ఏప్రిల్ మాసం నుండి ఆడియన్స్ క్లబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి ప్రకటించారు. మహిళలు నాటకాలు వ్రాయాలనే ఆలోచనను రేకెత్తించి నాటకం రాయడం ఎలా కథా రచయిత్రులకు రసరంజని, సరసిజ సంయుక్త ఆధ్వర్యంలో మూడురోజుల ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటుకు ప్రోత్సాహం అందించిన ప్రముఖ రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మికి అభినందనలు తెలిపారు. ఈ శిబిరానికి ఔత్సాహిక రచయిత్రులు 30మంది రావడం, అందులో కనీసం 10మందైనా నాటకాలు వ్రాస్తే బాగుంటుందని, శిక్షణా శిబిరం ఉపయోగపడిందని ఆనందిస్తామన్నారు. మీరు రాయడమ్మా నాటకాలు.... ఈ సమకాలీన సమాజంలోని స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని రాయండి, నాటకాయిత అంతటికి ఆడవాళ్లే మూలమని చెప్పిన సాయిమాధవ్ నినాదం శిలాక్షరంగా భావించాలని సూచించారు. అనుకోవడం, ఆచరించరింపజేసే ఆలోచన, ఆలోచనని కార్యాచరణగా రూపొందించడం, రూపొందించినదాన్ని సాధించడం వేరని, అలా సాధించి సఫలీకృతమవ్వడం రసరంజని విజయమని భావిస్తూ ఔత్సాహికులు ముందుకొస్తే మరిన్ని ఉచిత శిక్షణా శిబిరాలు నిర్వహించడానికి రసరంజని ఎల్లకాలం సమాయుక్తమై ఉంటుందని సంస్థ అధ్యక్షుడుగా డా. కె.వి.రమణాచారి హామీనిచ్చారు. రసరంజని, సరసిజ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో గురువారం అత్తలూరి విజయలక్ష్మి నిర్వహణలో ప్రముఖ రంగస్థల నటుడు డి.రామకోటేశ్వరరావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, గౌరవ అతిథులుగా ఆచార్య డి.ఎస్.ఎన్.మూర్తి, సాయిమాధవ్, పి.నాగలక్ష్మి, ఎం.కామేశ్వరరావు, డా. డి.విజయభాస్కర్, డా. మధు తదితరులు పాల్గొని అత్తలూరి విజయలక్ష్మి మాతృమూర్తి అత్తలూరి అనసూయ స్మారక పురస్కారం ప్రముఖ రంగస్థల నటి మంజుభార్గవిని ఘనంగా సత్కరించి ప్రదానం కావించారు. ప్రస్తుత సమస్త ప్రపంచాన్ని సాంకేతికత శాసిస్తోందని, ముమ్ముందు మనిషి మేధస్సుతో పనిలేకుండా కృత్రిమ పరిజ్ఞానం ఆర్టిఫిషియల్ ఇంటలెజెన్స్, రోబోలు మనిషినే నడిపించే స్థితి వస్తుందన్న కథాంశంతో హాస్యరసం మేళవించి అత్తలూరి విజయలక్ష్మి రాసిన నాటిక నిన్నే పెళ్ళాడతా అద్భుతంగా ప్రదర్శింపబడింది.

# ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులకు ప్రాధాన్యత కల్పించాలి

## కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి యాదవులు కీలకంగా వ్యవహరించారు

## అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు రవీంద్రనాథ్‌యాదవ్

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చిలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ రాజకీయ పార్టీలు యాదవులకి ప్రాధాన్యత కల్పించాలని అఖిల భారత యాదవ మహాసభ డిమాండ్ చేసింది. మూడు రోజుల క్రితం జైపూర్‌లో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో నూతన అధ్యక్షుడితోపాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా రవీంద్రనాథ్ యాదవ్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నేపథ్యంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడిన యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. అలాగే మార్చిలో జరిగే టీచర్, గ్రాడ్యుయెట్ ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సీట్ల కేటాయింపుల్లో యాదవులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడి అభివృద్ధిలో దూసుకుపోతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని నలుమూలల్లో ఉన్న యాదవుల అభివృద్ధి, సంక్షేమం కోసం తగిన కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు అఖిల భారత యాదవ మహాసభ జాతీయ అధ్యక్షులు స్వపన్ కుమార్ ఘోష్, కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ ఎంపీ శ్యామ్ సింగ్ యాదవ్, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్ సోం ప్రకాష్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి, దక్షిణ భారత ఇంచార్జ్ ఆర్. లక్ష్మణ్ యాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి యాదవులందరిని సంఘటిత పరిచి.. వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సదర్ పండగను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రవీంధ్రనాథ్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసు అధికారిపై అవాకులు, చవాకులు!

## ఓ సామాజిక కార్యకర్తపై ప్రజల ఆగ్రహం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సి పాలిటీలో కొత్తపల్లికి చెందిన సామాజిక కార్యకర్తగా చెప్పుకుంటున్న షేక్ సాబిర్ అలీ ఒక పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో సెల్ ఫోన్‌లో రెండు రోజుల క్రితం మాట్లాడిన తీరు.. అధికారిని పేరు పెట్టి, గెజిటెడ్ ఆఫీసర్‌ను ఏకవచనంతో మాట్లాడిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుండడంతో దానిని విన్న ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద స ంస్థలు సాబిర్ అలీ మాట తీరును తీవ్రంగా ఖండిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ కేసు మాఫీ కోసం 3 లక్షల రూపాయల అక్కడ పెట్టానని..? ఇక్కడ పెట్టానని..? విడియో కెమెరాలో ఆధారాలు ఉన్నాయంటూ ఒకటికి 10మార్లు ఆ పోలీస్ అధికారిని పేరు పెట్టి సంబోదిస్తూ.. ఏయ్.. ఏయ్.. పిట్టకథలు చెప్పకు.. అంటూ ఆ అధికారిని దబాయించే సంభాషణను ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. పోలీస్ అధికారులు తప్పు చేసిన, ఇంక ఆ పై అధికారులు తప్పు చేసిన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ డిఐజి, ఐజిలాంటి ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేయాలే తప్ప.. ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను పదే పదే బ్లాక్ మెయిల్ చేసినట్టుగా సంభాషిచడం, వీడియోలు రిలీజ్ చేస్తానని నొక్కి వక్కానించడం బ్లాక్ చేయడమే కదా అంటున్నారు ప్రజలు. ఈ సంభాషణను హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పదేపదే ఫోన్‌లో తన దగ్గర వీడియో ఉందని, ప్రెస్‌కు రిలీజ్ చేస్తానని పలుమార్లు సంభాషణలో బెదిరింపులకు పాల్పడ్డ సాబిర్ అలీ ఈ క్షణం వరకు ఎందుకు ఆ వీడియోను జిల్లా పోలీస్ అధికారులకు అప్పగించడం లేదని నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. ? ఇప్పటికే సాబిర్ అలీ మీద పలు సంఘటనలో 3-4 కేసులు నమోదై ఉన్నట్లు వాటిపై చర్యలు తీసుకోవాలంటూ పట్టణ ప్రజలు సామాజిక మాధ్యమాలలో ఆయన మీద నమోదైన కేసుల వివరాలను సెక్షన్‌లను వాట్సాప్ ద్వారా మేసేజ్‌లు పెడుతున్నారు. ఇది ఇలా ఉండగా, సాబిర్ అలీ స్వయంగా తన సంభాషణలో తన వద్ద వీడియోలు ఉన్నాయని వెల్లడించడంతో, గురువారం జిల్లాకు చెందిన ఎస్‌బి.. ఇంటలిజెన్స్ అధికారులు ఆయన నుండి స్పై కెమెరా స్వాధీనం చేసుకున్నట్లు...? జమ్మికుంట పట్టణంలో ప్రజలు ఆనోట, ఈనోట ప్రచారం దావనంగా వ్యాపించింది. స్పై కెమెరా వీడియో క్లిప్పింగ్ బయటకు వస్తే గానీ.. నిజానిజాలు బయట పడుతాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.


సిఐ రవి, సామాజిక కార్యకర్త షేక్ సాబిర్‌అలీ ఆడియో


సిఎం రేవంత్‌రెడ్డి ఫొటోతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వైపు వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

# సిఎం ఫొటో కోసం ఆందోళన

## ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి క్యాంపు ఆఫీసులో కెసిఆర్ ఫొటో తొలగించి సిఎం రేవంత్ ఫొటో పెట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు

## పటాన్‌చెరులో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

**పటాన్‌చెరు, జనవరి 22, ప్రభాతవార్త:** పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన ఘటనను నిరసిస్తూ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల విషయంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిరసనకు దిగారు. ఎమ్మెల్యేను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ గురువారం పటాన్‌చెరులో జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. అనంతరం వారు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫొటో పెట్టాలని డిమాండ్ చేస్తూ.. పెద్దఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలో దూసుకెళ్తున్న కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. అయినప్పటికీ పలువురు కార్యకర్తలు లోపలికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులపై అనుచితవ్యాఖ్యలు చేశారని విమర్శించారు. నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

## అంతవరకు ఎలాంటి నోటిఫికేషన్లు విడుదల చేయరాదు

## మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర సదస్సు డిమాండ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 23, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ ఎబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని సమావేశం స్పష్టం చేసింది. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో 'ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి' అని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఫోరం గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ సి.కాశీం, సలహాబోర్డు సభ్యులు పల్లెల వీరస్వామి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఆరేపల్లి రాజేందర్, ప్రొఫెసర్ నతానియేలు, కోశాధికారి బెజ్జంకి రాంబాబు, బోర్డు సభ్యులు డాక్టర్ చీమా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎ.సాయిబాబా, జె.నర్సింగరావు, ఎం.నర్సయ్య, డాక్టర్ ఆర్.ఎస్.ప్రసన్న, బి.ఆనంద్, కార్యదర్శులు ఎం.నర్సింగరావు, జాన్ దర్శనం, గుమ్మడి సతీష్‌తోపాటు 33 జిల్లాల నుంచి రాష్ట్ర కోఆర్డినేటర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమా వేశంలో పలు తీర్మా నాలను ఆమోదించారు.

ఎస్సీ రిజర్వేషన్ అమలు అయ్యేంత వరకు ప్రభుత్వపరంగా ఎలాంటి నోటిఫికేషన్లు విడుదల చేయరాదని సమావేశం విజ్ఞప్తి చేసింది. మాదిగ, మాదిగ ఉపకులాలు, మోచి, చమారుల కుల వృత్తి అయిన లీడ్‌క్యాప్ ప్రస్తుత తెలంగాణ లెదర్ ఇండస్ట్రీ రాష్ట్రంలో ప్రకటించిన రెండు మెగా పార్కులను వెంటనే ప్రారంభించి పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, లీడ్‌క్యాప్‌ను పునరుద్దరించి చైర్మన్, డైరెక్టర్లను నియమించి 12 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని సమావేశం తీర్మానించింది.

రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ సంస్థలల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఫోరం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. తొలిదశ తెలంగాణ ఉద్యమ నాయకురాలు దళిత మహిళా డిప్యూటీ స్పీకర్ దివంగత టి.ఎన్ సదాలక్ష్మి ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై లేదా ప్రధాన కూడలిలో వెంటనే ఏర్పాటు చేసి ఆమె జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు.


మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర సదస్సు నిర్వహించిన దృశ్యం

అండర్ -19 వరల్డ్ కప్

# అజేయంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా




**ఢిల్లీ:** మహిళల అండర్-19, టి20 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు అజేయంగా లీగ్ దశను ముగించాయి. గ్రూప్ డిలో భాగంగా కౌలాలంపూర్‌లో జరిగిన తమ చివరి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 83 పరుగుల తేడాతో నేపాల్ జట్టుపై గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది. బ్రయ్ (34 బంతుల్లో 45 పరుగులు, 3 ఫోర్లు, 3 సిక్సులు), లారోసా (31), హస్రత్ గిల్ (30) రాణించారు. అనంతరం ఛేదనలో నేపాల్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 56 పరుగులకే పరిమితమైంది. ఆడిన 3 మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన ఆస్ట్రేలియా 6 పాయింట్లతో గ్రూప్ డిలో టాపర్‌గా నిలిచింది. గ్రూప్ సిలో భాగంగా నైజీరియాతో జరిగిన మరో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 41 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆడిన అన్నీ మ్యాచ్‌లోనూ గెలిచిన దక్షిణాఫ్రికా జట్టు 6 పాయింట్లతో గ్రూప్ సిలో టాపర్‌గా నిలిచింది. అదే రోజు జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో బంగ్లాదేశ్ జట్టు 17 పరుగుల తేడాతో స్కాట్లాండ్‌పైన, ఇంగ్లండ్ 8 వికెట్ల తేడా తో అమెరికా జట్టుపైన, న్యూజిలాండ్ జట్టు 67 పరుగుల తేడాతో సమోవాపై, ఐర్లాండ్ డక్వర్త్ లూయిస్ పద్ధతిలో 13 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై గెలిచాయి.

# సూపర్ సిక్స్‌లోకి భారత్

## 60 పరుగుల తేడాతో శ్రీలంక చిత్తు

**ఢిల్లీ:** అండర్19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో భారత్ వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్ ఏలో భాగంగా శ్రీలంకతో గురువారం జరిగిన చివరి గ్రూప్ స్టేజీ మ్యాచ్‌లో భారత్ 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో భారత్ గ్రూప్ ఏ టాపర్‌గా నిలిచి సూపర్ సిక్సుకు అర్హత సాధించింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 118పరుగులు చేసింది. ఓపెనర్ గొంగడి త్రిష (44 బంతుల్లో 49; 5 ఫోర్లు, సిక్స్) మెరుపు ఇన్నింగ్స్ ఆడి టీమిండియా గౌరవప్రదప్రమైన స్కోర్ సాధించేలా చేసింది. త్రిషతో పాటు భారత్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ నికీ ప్రసాద్(11), మిథిలా వినోద్(16), వీజేజోషిత(14) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. జి కమలిని5, సినికఛల్కే 0, భవిక అహిరే 7, ఆయుషి శుక్లా 5, పరునిక సిసోడియా ఒక్క పరుగు చేసి ఔటయ్యారు. షబ్నమ్ షకీల్ (2), వైష్ణవి శర్మ (1) అజేయంగా నిలిచారు. లంక బౌలర్లలో ప్రముది మెత్సర, లిమాంస తిలకరత్న, అసెని తలగుణే తలో 2 వికెట్లు పడగొట్టగా, రష్మిక సేవండి, చమోది ప్రభో ప్రద, కెప్టెన్ మనుడి ననయక్కార తలో వికెట్ దక్కించుకున్నారు. 119 పరుగుల సాధారణ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంకను భారత బౌలర్లు ముప్పుతిప్పలు పెట్టారు. వైష్ణవి శర్మ (4-1-3-1), షబ్నమ్ షకీల్ (4-1-9-2), పరునిక సిసోడియ (4-0-7-2), విజే జోషిత (3-0-17-2),




అయుషి శుక్లా (4-0-13-1) ధాటికి శ్రీలంక నిర్ణీత ఓవర్లు బ్యాటింగ్ చేసి కేవలం 58 పరుగులు మాత్రమే చేయగలిగింది. వైష్టవి శర్మ సంధించిన బంతులను ఎదుర్కోలేక లంక బ్యాటర్లు నానా అవస్థలు పడ్డారు. లంక ఇన్నింగ్స్‌లో ఒకే ఒక్కరు (రష్మిక (15)) రెండంకెల స్కోర్ చేశారు. మిగతా 10 మంది ఆటగాళ్లు సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. కాగా, ఈ టోర్నీలో భారత్, వెస్టిండీస్, మలేసియా, శ్రీలంక జట్లపై ఘన విజయాలు సాధించి సూపర్-6లోకి ప్రవేశించింది. గ్రూప్ ఏలో భారత్, శ్రీలంక, వెస్టిండీస్ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మిగతా గ్రూప్‌ల విషయానికొస్తే, గ్రూప్ బిలో ఇంగ్లండ్, యూఎస్ఏ, ఐర్లాండ్. గ్రూప్ సిలో సౌతాఫ్రికా, నైజీరియా, న్యూజిలాండ్.. గ్రూప్ డిలో ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, స్కాట్లాండ్ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.

# డోపింగ్ టెస్ట్‌లో భారత్ స్టార్లు

## బుమ్రా, సూర్య, సంజు మరో 8 మంది

## మహిళల్లో షఫాలీ, దీప్తి, రేణుక

**ఢిల్లీ:** జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా)లో కొత్తగా 14 మంది క్రికెటర్ల పేర్లు చేర్చారు. భారత్ పురుషుల క్రికెట్ టీమ్ నుండి 11 మంది మహిళల జట్టు నుండి ప్లేయర్లు ఉన్నారు. డోపింగ్ పరీక్షలు (మత్తు పదార్థాలు తీసుకోసం) నిర్వహించేందుకు వీలుగా తయారు చేసిన రిజిస్టర్ టెస్టింగ్ పూల్ (ఆర్‌టీపీ)-2025 జాబితాలో వీరిని కొత్తగా చేర్చారు. భారత్ టీ20 కెప్టెన్




సూర్యకుమార్‌యాదవ్, టాప్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు, మరో 9 మందిలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కాంట్రాక్టు క్రికెటర్లు శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, అర్ష్‌దీప్ సింగ్, సంజు శాంసన్, తిలక్ వర్మ పేరు కూడా డోపింగ్ జాబితాలో చేరాయి. అలాగే భారత్ మహిళా క్రికెట్ జట్టుకు సంబంధించి ముగ్గురు క్రికెటర్లలో షఫాలీవర్మ, దీప్తిశర్మ, రేణుకాసింగ్ పేర్లను కూడా డోపింగ్ టెస్టు జాబితాలో చేర్చారు. డోపింగ్ నిరోధక పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా వీరిని అందుబాటులో ఉండాలని ఆదేశించింది. అంతర్జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ నిబంధనల ప్రకారం ఈ ఏడాదిలో ఏ సమయంలో నైనా వీరి శాంపిల్సును అధికారులు సేకరిస్తారు. ఇందుకు అనుగుణంగా డోపింగ్ పరీక్షలకు అందుబాటులో వీరు ఉండాల్సి ఉంటుంది. కాగా డోపింగ్ పరీక్షలకు హాజరు కాకపోతే దానికి సదరు ఆటగాడే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఏడాది కాలంలో ఏదైనా కారణంతో మూడు సార్లు డోపింగ్ పరీక్షలకు హాజు కాకుండా ఉన్నట్లయితే డోపింగ్ నిబంధనల ఉల్లంఘన కింద జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ వారిపై చర్యలు తీసుకుంటుంది. కాగా 2019 నుంచే నాడా పరిధిలోకిక్రికెటర్లు రాగా.. ఓవరాల్గా అన్ని క్రీడాంశాల్లో కలిపిప్రస్తు ప్రస్తుతం 227 మందిభారత ప్లేయర్లు ఈ జాబితాలో ఉన్నారు. తాము ఎప్పుడు, ఎక్కడ ఉంటామో చెబుతూ అధికారుల కోసం ఆటగాళ్లు అందుబాటులో ఉండాలి. తమ చిరునామా, ప్రాక్టీస్, ప్రయా ప్రణాలు, మ్యాచ్‌ల షెడ్యూల్ వంటి వివరాలు కూడా వారు అందజేయాల్సి ఉంటుంది.



# వారి పైనే ఆశలు

## ఐపిఎల్ తొలి ట్రోఫీ గెలవడమే లక్ష్యం

## వ్యూహాత్మకంగా రాయల్ ఛాలెంజర్ బెంగళూరు

**ఢిల్లీ:** క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్ త్వరలో ప్రారంభం కాబోతోంది. ఈ ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ తొలి ట్రోఫీ గెలిచే అవకాశం పై ఆశలు పెట్టుకుంది. విజయ్ హజారే ట్రోఫీ 2024-25లో రాణించిన రాయల్ ఛాలెంజర్స్ ఆటగాళ్లు ఈ సీజన్‌లో తమ ఫామ్‌తో ప్రత్యేకంగా నిలిచారు. మిగతా జట్లపై పైచేయి సాధించడంలో కీలక పాత్ర పోషించగల ముగ్గురు ఆటగాళ్లపై బెంగుళూరు ఫ్రాంచైజీ దృష్టి సారించింది. విజయ్ హజారే ట్రోఫీ 2024-25లో రజత్ పాటిదార్, కృనాల్ పాండ్యా, దేవదత్ పడిక్కల్ అద్భుత ప్రదర్శన చేశారు. పాటిదార్ తన స్థిరత్వంతో, కృనాల్ తన ఆల్‌రౌండ్ ప్రతిభతో, పడిక్కల్ తన స్ట్రాంగ్ ఆరంభాలతో ఆకట్టుకున్నారు. దీంతో ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ ఐపీఎల్ 2025లో ఈ ముగ్గురు ఆటగాళ్ల ప్రదర్శనతో తమ జట్టు విజయాలపై ఆశలు పెట్టుకుంది. గత ఐపీఎల్ సీజన్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున నిలకడగా రాణించిన రజత్ పాటిదార్, ఈ సారి విజయ్ హజారే ట్రోఫీలో మరో అద్భుత ప్రదర్శన చేశాడు. మధ్యప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ, 6 ఇన్నింగ్స్‌లలో 56.50 సగటుతో 226 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. ఇందులో 132 పరుగుల అద్భుత ఇన్నింగ్స్, అతని స్థిరత్వం, దూకుడును రుజువు చేసింది. ఇక బరోడాకు ప్రాతినిధ్యం వహించిన కృనాల్ పాండ్యా, బ్యాట్‌తో పాటు, బాల్‌తో కూడా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. 7 ఇన్నింగ్స్‌లలో 256 పరుగులు సాధించి, రెండు అర్థశతకాలు నమోదు చేశాడు. బౌలింగ్‌లో 11 వికెట్లు తీసి తన ఆల్‌రౌండ్ ప్రతిభను చూపించాడు. రాయల్ ఛాలెంజర్స్‌లో కృనాల్ పాత్ర కీలకంగా ఉంటుంది. ఇక ఎడమచేతి ఓపెనర్ దేవదత్ పడిక్కల్ విజయ్ హజారే ట్రోఫీలో మంచి ప్రదర్శన చేశాడు. 3 ఇన్నింగ్స్‌లలో 196 పరుగులు సాధించి, ఒక శతకం, ఒక అర్ధశతకం నమోదు చేసుకున్నాడు. 84.55 స్ట్రైక్ రేట్, 65.33 సగటు అతని స్థిరత్వాన్ని చూపించాయి. ఆరంభంలో పటిష్ట భాగస్వామ్యాలు అందించడంలో పడిక్కల్ కీలకంగా ఉంటాడు. పాటిదార్ స్థిరత్వం, కృనాల్ ఆల్‌రౌండ్ ప్రతిభ, పడిక్కల్ స్థిరమైన ఆరంభాలు జట్టుకు విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషించనుండటంతో ఈ సీజన్‌లో వీరి ప్రదర్శన ఐపీఎల్ ట్రోఫీగెలవడానికి ముఖ్యమైన పాత్రగా నిలుస్తుందని రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ భావిస్తోంది.

## ఆరంభంలోనే ఓటమిపాలైన

# సింధు, ఆకర్షి, అనుపమ


**ఢిల్లీ:** ఇండోనేసియా మాస్టర్స్-500 టోర్నీలో భారత్ మహిళా స్టార్‌లు తీవ్ర నిరాశ పరిచారు. పివి సింధు, ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యాయ్, రక్షిత శ్రీ, తాన్యా హేమంత్‌లు ఆరంభంలోనే ఓటమి పాలయ్యారు. ఈ ఏడాది బరిలోకి దిగిన రెండో టోర్నమెంట్‌లోనూ భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు నిరాశ ఎదురైంది. క్వార్టర్ ఫైనల్లో నిష్క్రమించిన సింధు ఇండోనేసియా మాస్టర్స్-500 టోర్నమెంట్‌లో తొలి రౌండ్లోనే ఇంటిదారి పట్టింది. జకార్తాలో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 32వ ర్యాంకర్ వియత్నాంకు చెందిన థుయి లిన్ నుయెన్ 22-20, 21-12తో సింధుపై సంచలన విజయం సాధించింది. చేజేతులా తొలి గేమ్‌ను చేజార్చుకున్న సింధు రెండో గేమ్‌లోనూ తడబడింది. ఆరంభంలోనే 1-6తో వెనుకబడిన సింధు, ఆ తర్వాత కోలుకో లేకపోయింది. ఇక మహిళల సింగిల్స్‌లో పోటీపడ్డ ఇతర భారత క్రీడాకారిణులు ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యాయ్, రక్షిత శ్రీ, తాన్యా హేమంత్ కూడా తొలి రౌండ్‌లోనే ఓడిపోయారు. ఆకర్షి 10-21, 13-21తో ప్రపంచ మాజీ ఛాంపియన్ జపాన్‌కు చెందిన నోజోమి ఒకుహారా చేతిలోను, అనుపమ 12-21, 5-21తో పారిస్



ఒలింపిక్స్ కాంస్య పతక విజేత ఇండోనేసియాకు చెందిన గ్రెగోరియా మరిస్కా టున్ జుంగ్ చేతిలో, తాన్యా 14-21, 11-21తో ప్రపంచ మాజీ చాంపియన్, థాయ్‌లాండ్‌కు చెందిన రచనోక్ చేతిలో, రక్షిత శ్రీ 17-21, 19-21తో జపాన్‌కు చెందిన టొమోక మియకాజి చేతిలో పరాజయం పాలయ్యారు. కాగా మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప (భారత్) ద్వయం 21-6, 21- 14తో థాయ్‌లాండ్‌కు చెందిన ఒర్నిచా-సుకిత్త జోడీపై గెలిచి ప్రీక్వార్టర్ ఫైనల్‌కు చేరింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన గద్దె రుత్విక శివాని-రోహన్ కపూర్ జోడీ 9-21, 13-21తో ఇంగ్లండ్‌కు చెందిన గ్రెగొరీ మేర్స్-జెన్నీ మేర్స్ జంట చేతిలో ఓడిపోగా, భారత్‌కు చెందిన ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో ద్వయం 21-18, 21-14తో ఇండోనేసియాకు చెందిన అద్నాన్ మోలానా-ఇందా చాయసారి జోడీపై గెలిచింది.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 25:** దేశీయస్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు, ఆటో, ఐటి కంపెనీల షేర్ల మద్దతుతో రాణించాయి. అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా వంటి షేర్లు సూచీలకు అండగా నిలిచాయి. దీంతో సూచీలు స్వల్ప లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 76,414.52 వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ప్రారంభంలోనే కాస్త ఒత్తిడికి లోనైన సూచి ఇంట్రాడేలో 76,202.12 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. ఐటి, ఆటో రంగ షేర్లలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగగా, ఇంట్రాడేలో 76,743.54 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 115 పాయింట్లు లాభపడి 76,520.38 పాయింట్ల వద్ద ముగిసిందఇ. నిఫ్టీ 50 పాయింట్ల లాభంతో 23,205.35 పాయింట్ల వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్




మహీంద్రా, సన్‌ఫార్మా, జొమాటో, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, టాటా మోటార్స్, టైటాన్, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటక్ మహీంద్రాబ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ, హిందు స్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# ట్రంప్ వార్నింగ్‌కు బడ్జెట్‌తో నిర్మలమ్మ రియాక్షన్!

**వాషింగ్టన్, జనవరి 23:** అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సంగతి మీ అందరికి తెలిసిందే. అయితే అమెరికా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తొలిరోజే తన ప్రసంగంతో ప్రపంచం దృష్టిని తన వైపు తిప్పుకున్నారు. దిగుమతులపై అదనపు సుంకాలు, పనామా కెనాల్ పునరుద్ధరణ, అక్రమ వలస దారుల బహిష్కరణపై ఆయన తన ప్రసంగంతో ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిం చారు. ముఖ్యంగా విదేశాలు పన్నులు వేస్తే వాటిపై కూడా పన్ను వేస్తామంటూ, డాలర్ వినియోగాన్ని తగ్గించే బాటలో పయనించే ఏ దేశంతోనైనా అమెరికా వాణిజ్య యుద్ధానికి సిద్ధమనే ధీమాను వ్యక్తం చేశారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ట్రాంప్ చేసిన వ్యాఖ్యలు పెను సంచలనం సృష్టించింది. అమెరికాకు భరత్ మంచి మిత్రదేశమే అయినప్పటికీ ట్రంప్ తొలి టర్మ్ నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకుంది. ఇప్పుడు పన్నులు విధిస్తే మేం కూడా పన్నులు వేస్తా మంటూ భారత్‌ను ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ టారిఫ్ బెదిరింపులను పక్కన పెడితే, భవిష్యత్తులో ఎదురయ్యే వాణిజ్య సవాళ్లను పరిష్కరించడంలో రాబోయే



కేంద్ర బడ్జెట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఫెడరల్ ప్రభుత్వం యునై టెడ్ స్టేట్స్‌తో సహా అంతర్జాతీయ భాగస్వాములతో వాణిజ్య ఒప్పందాలను భారత్ తిరిగి చర్చించవచ్చు. రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆకర్షణీయమైన ప్రోత్సాహ కాలు ఆత్మనిర్భార్ భారత్‌లో మరిన్ని విదేశీ పెట్టుబ డులను ఆకర్షించడంలో సహాయపడతాయి. అయితే అమెరికా సహా చైనాకాకుండా ఇతర మిత్రదేశాలతో భారతదేశ ద్వైపాక్షి క వాణిజ్య ఒప్పందాలను బలోపేతం చేయడం మన వాణిజ్య పరిధులను విస్తరించడంలో సహాయపడుతుంది. ఇండియాకి చెందిన సబ్రా మాట్లాడుతూ, దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించే లక్ష్యాలకు అనుగుణంగా వాణిజ్య విధానాలను నిర్ధారించడానికి ఇప్పటికే ఉన్న ఫ్రీ ట్రేడ్ ఒప్పందాలను కేంద్ర ప్రభుత్వం సమీక్షి ంచవచ్చు. ఈ ఫ్రీ ట్రేడ్ ఒప్పం దాల కింద ప్రిఫరెన్షియల్ దిగుమతి సుంకాల హేతుబద్ధీ కరణ చౌక దిగుమతుల ప్రవాహాన్ని తగ్గించడానికి ఇంకా దేశీయ పరిశ్రమలకు మద్దతునిస్తుందని ఆయన అన్నారు. విభజన దిశగా సాగుతున్న ప్రపంచంలో అనుకూల మైన బడ్జెట్ విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా ఒకే అభిప్రాయాలు కలిగిన విదేశీ భాగస్వాము లతో కలిసి పనిచేయడం భారతదేశానికి సహాయం చేస్తుం ది. దేశీయ ఉత్పత్తిని పెంచడానికి, కస్టమ్స్ సుంకాలను సింప్లిఫై చేయడానికి ఇంకా ఉత్పత్తి ఆధారిత ప్రోత్సా హకాలను విస్తరించడానికి చర్యలు తీసుకోవాలి.

# ఉబెర్, ఓలాకు కేంద్రం నోటీసులు

**న్యూఢిల్లీ, జనవరి 23:** యాప్ ఆధారంగా క్యాబ్ సర్వీసులు అందిస్తున్న ఉబెర్ సంస్థలపై ఇటీవల ఫిర్యాదులు ఎక్కువ కావడంతో కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ స్పందించింది. ఆ రెండు సంస్థలకు నోటీసులు జారీచేసింది. ఈ తరహా యాప్‌లు ఫోన్ ధరను బట్టి ఛార్జీలు వసూలు చేస్తున్నాయంటూ ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. ఆండ్రాయిడ్, ఐఒఎస్ అనే తేడా మాత్రమే కాకుండా ఫోన్ రేటును బట్టి కూడా ధరల్లో తేడా ఉంటోందని పలువురు వినియోగదారులు సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఆరోపణలపై పూర్తి వివరణ ఇవ్వాలని ఉబెర్, ఓలా సంస్థలను వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. మరోవైపు ఒకే సర్వీసుకు ఈరెండు సంస్థలు వేర్వేరుఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీనిపైనా కేంద్ర వినియోగ దారుల రక్షణ సంస్థ చర్యలకు ఉపక్రమించింది. ఒకేసర్వీసుకు రెండు వేర్వేరు ధరలు ఎలా నిర్ణయిస్తున్నారో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ధరల్లో వ్యత్యాసం ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని సిసిపిఎ పేర్కొంది. ఛార్జీల విషయంలో నిజాయితీ, పారదర్శకత తీసుకొచ్చేందుకు సరైన వివరణతో రావాలని పేర్కొంది.



# ఆపిల్‌కు కేంద్రం హెచ్చరిక

**వాషింగ్టన్, జనవరి 23:** ప్రముఖ టెక్ సంస్థ ఆపిల్‌కు చుక్కెదురైంది. ఐఫోన్‌లలో ఐఒఎస్ 18ప్లస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లోని లోపాలకు సంబంధించిన ఫిర్యాదులపై కేంద్ర వినియోగదారుల రక్షణ సంస్థ (సిసిపిఎ) తాజాగా నోటీసులు జారీచేసింది. ఈ విషయాన్ని వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి గురువారం సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఇటీవల తమ ఐఫోన్‌లలో ఐఒఎస్ 18 ప్లస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసిన తర్వాత సమస్యలు వస్తున్నట్లు యూజర్లు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సిసిపిఎ రంగంలోకి దిగింది. వారి ఫిర్యాదుల మేరకు కేంద్ర వినియోగ దారుల రక్షణ సంస్థ ద్వారా నోటీసు లు పం పించామని మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. వచ్చిన వినతులు పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ తర్వాత తలెత్తిన సాంకేతిక సమస్యలపై ఆపిల్ వివరణ ఇవ్వనుంది.



# విప్రోలో 5వేల కొత్త ఉద్యోగాలు

**ముంబై, జనవరి 23:** ప్రపంచవ్యాప్తంగా టెక్, బ్యాంకింగ్, ఎస్బీఎఫ్సీ కంపెనీలకు ప్రస్తుతం బెస్ట్ డెస్టినేషన్ కింద భారతదేశంలోని హైదరాబాద్ కొనసాగుతోంది. అనేక జీసీసీలు కూడా తమ కెపాసిటీ సెంటర్లను ఏర్పాటు చేసుకునేందుకు తెలంగాణను ఉత్తమ ఎంపికల్లో ఒకటిగా ఇప్పటికే కొనసాగిస్తున్నాయి. ఈ సమయంలో భారతీయ టాప్ టెక్ కంపెనీలు కూడా దీనిని లెవరేజ్ చేసుకునేందుకు విస్తరణ బాట పడుతున్నాయి. అవును రెండు రోజుల కింద టాప్ టెక్ కంపెనీల్లో ఒకటిగా ఉన్న హెచ్సీఎల్ టెక్నాలజీస్ ప్రతినిధులు దావోస్ వేదికగా హైదరాబాదులో తమ కార్యకలాపాలను రానున్న నెలలో విస్తరించటం ద్వారా కొత్తగా 5000 ఉద్యోగాల కల్పన జరగనుందని ప్రకటించారు. దీనిని మరచిపోకమునుపే తాజాగా విప్రో కూడా శుభవార్త చెప్పింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని టెక్కీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే టాప్5 భారతీయ ఐటీ సేవల కంపెనీల్లో ఒకటిగా ఉన్న విప్రో తన హైదరాబాదు క్యాంపస్ విస్తరించాలనున్నట్లు ప్రకటించింది. దీనిలో భాగంగానే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గోపనపల్లిలో కొత్తగా మరో ఐటీ సెంటర్ నెలకొల్పనున్నట్లు వెల్లడించింది. కొత్తగా ఏర్పాటు చేసే ఈ సెంటర్ ద్వారా దాదాపు 5000 మంది ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలుస్తోంది. వాస్తవానికి దావోస్ వేదికగా జరుగుతున్న వ్యాపార చర్చల్లో పాల్గొన్న విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులతో చర్చల తర్వాత దీనిని ప్రకటించారు. దేశీయ ఐటీ కంపెనీలు విస్తరణకు హైదరాబాదును అనుకూలమైన నగరంగా ఎంపిక చేయటంతో సాంకేతిక రంగంలో తెలంగాణ వేగంగా వృద్ధిని సాధించటంతో పాటు స్థానిక యువతకు మెరుగైవ ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతు న్నారు.




విప్రో ప్రకటించిన కొత్త సెంటర్ నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావటానికి కనీసం 23 ఏళ్ల సమయం పడుతుందని తెలుస్తోంది. ప్రేమ్‌జీ ప్రకటనపై సీఎం రేవంత్ రెడ్డీ హర్షం వ్యక్తం చేశారు. వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఇదే క్రమంలో విస్తరణపై స్పందిస్తూ కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, అవకాశాలు సృష్టించడానికి ప్రభుత్వంతో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందని విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ పేర్కొన్నారు.

# వాణిజ్యం

## ట్రంప్ మద్దతుతో 'స్టార్‌గేట్' ఎఐ ప్రాజెక్ట్..

**వాషింగ్టన్, జనవరి 23:** రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో గ్లోబల్ ఆధిపత్యం కోసం ముగ్గురు టెక్ దిగ్గజాలను ఏకం చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేశారు. ఓపెన్‌ఎఐ, ఒరాకిల్, సాఫ్ట్‌బ్యాంక్‌లతో కూడిన జాయింట్ వెంచర్ ప్రాజెక్ట్అయిన దీనికి స్టార్‌గేట్ అని పేరు పెట్టారు. వైట్‌హౌస్‌లో జరిగిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో డొనాల్డ్ ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. అయితే ఈ మెగా ప్రాజెక్టుపై టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్ఏఐ సీఈఓ ఎలాన్ మస్క్ సందేహం వ్యక్తం చేశారు. ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు నాయకత్వం వహించే బృందంలో చాట్‌జీపీటీ మేకర్, ఓపెన్‌ఏఐ వ్యవస్థాపకుడు సామ్ ఆల్ట్‌మాన్, ఒరాకిల్ ఛైర్మన్ లారీ ఎల్లిసన్, సాఫ్ట్‌బ్యాంక్ సీఈఓ మసయోషి సన్ ఉన్నారు. స్టార్‌గేట్



ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించేందుకు వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కలిసి మూడు సంస్థల సీఈఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, ఇది చరిత్రలో అతిపెద్ద ఏఐ మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో మొత్తం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడిని కలిగి ఉంటుందని తెలిపారు. దీనిలో భాగంగా మొదటి విడతలో 100 బిలియన్ డాలర్లు తక్షణమే కేటాయించబడతాయన్నారు. ఇక ఈ ప్రాజెక్ట్ అమెరికాలో 1,00,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తుందని చెప్పారు. స్టార్‌గేట్‌పై మస్క్ విమర్శ డొనాల్డ్‌ట్రంప్ అతిపెద్దమద్దతుదారులలో ఒకరైన ఎలాన్ మస్క్ ఈ భాగస్వామ్యానికి దూరంగా ఉన్నారు. ఇటీవల ఓపెన్‌ఎఐ, దాని నాయకత్వంపై విమర్శలు చేసిన మస్క్, స్టార్‌గేట్ సాధ్యాసాధ్యాలపై సందేహాన్ని వ్యక్తం చేశారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో మస్క్ ఓపెన్‌ఏఐ ప్రకటనపై స్పందించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14